RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ తల్లి

18వ వసంతంలోకి తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
నిజం మా విజన్

ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :267 గురువారం , జనవరి 22, 2025, పేజీలు -20 వెల :5/-

# దావోస్ సదస్సుకు ఫాలో అప్ హైదరాబాద్ సదస్సు

-వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్‌లో సిఎం రేవంత్ ప్రతిపాదన
-వివిధ సంస్థలతో చర్చలు..ఎంవోయూలు
-వేయికోట్ల పెట్టుబడులకు సర్గడ్ సంస్థతో ఎంవోయు
-హైదరాబాద్‌లో రీసెర్చ్ సంస్థ ఏర్పాటుకు బ్లైజ్ అంగీకారం
-రష్మీ గ్రూప్ 12500 కోట్లతో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు




తెలంగాణ పత్రిక ప్రతినిధి: వరల్డ్ ఎననామిక్ ఫోరం ఫాలోఅప్ సదస్సును ఏటా నిర్వహించాలని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిపాదించారు. దావోస్‌లో జరుగుతున్న సదస్సులో ఆయన ఈ అంశాన్ని ప్రస్తావించారు. ప్రతి సంవత్సరం జులైలో హైదరాబాద్‌లో దీన్ని నిర్వహించాలని కోరారు. సీఎం ప్రతిపాదనకు -మిగతా2లో

# ఉమ్మడి జిల్లాలో మున్సిపల్ జోరు

మూడు పార్టీల్లోనూ పెరిగిన ఆశావహులు
సమాచర సేకరణతో వడపోతలో పార్టీలు




తెలంగాణ పత్రిక ప్రతినిధి: ఉమ్మడిజిల్లాలో మున్సిపల్ ఎన్నికల రాజకీయాలు వేడెక్కాయి. గెలుపే లక్ష్యంగా ప్రధాన పార్టీలు వ్యూహాలు రచిస్తున్నాయి. నిజామాబాద్ కార్పోరేషన్‌తో పాటు బోధన్, ఆర్మూర్, భీంగల్ మున్సిపాలిటీల్లో పట్టుకు ప్రయత్నాలు మొదలయ్యాయి. మూడు ప్రధాన పార్టీలు ఎవరికి వారు కసరత్తు మొదలు పెట్టారు. అయితే అన్ని పార్టీల్లోనూ ఆశావహులు ఎక్కువగానే ఉన్నారు. ఎవరికి వారు తమ ప్రయత్నాల్లో ఉన్నారు. అధజకార కాంగ్రెస్ పార్టీలో పోటీ పెరగింది. మున్సిపల్ ఎన్నికలకు ఇన్‌ఛార్జ్‌గా మంత్రి ఉత్తమ్ నియామకం కావడంతోఇప్పుడు నేతలంతా ఆయనను ప్రసన్నం చేసుకునే పనిలో ఉన్నారు. ఈ మేరకు కొందరు నేతలు హైదరాబాద్‌కు కూడా క్యూ కట్టారని సమాచారం. అభ్యర్థుల ఎంపికలో జాగ్రత్తలు తీసుకుంటే విజయం -మిగతా2లో

## దావోస్ వేదికపై చిరు ప్రత్యక్షం



2

## బేగంపేట ఫ్లై ఓవర్‌పై కారు బోల్తా



2

నలుగురికి గాయాలు.. డ్రైవర్ పరార్

తెలంగాణ పత్రిక ప్రతినిధి: హైదరాబాద్‌లోని బేగంపేట ఫ్లైఓవర్ పై కారు బోల్తా పడింది. మితిమీరిన వేగంతో వచ్చిన ఓ కారు అదుపుతప్పి రోడ్డు డివైడర్‌ను ఢీకొట్టి బోల్తాపడింది.

## బీఆర్ఎస్ హయాంలో అవినీతి జరిగిందని కవితనే చెప్పారు

●కవిత ఆరోపణలకు బీఆర్ఎస్ నాయకులు సమాధానం చెప్పాలన్నమంత్రి
●సింగరేణిపై బీఆర్ఎస్ నాయకులు దుష్ప్రచారం చేస్తున్నారని మండిపాటు
●హిల్ట్ పాలసీపై అసెంబ్లీలో చర్చ పెడితే బహిష్కరించి వెళ్లిపోయారన్న మంత్రి



తెలంగాణ పత్రిక ప్రతినిధి: బీఆర్ఎస్ పదేళ్ల కాలంలో ఎంతో అవినీతి జరిగిందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆరోపణలు చేశారని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కవిత లేవనెత్తిన ప్రశ్నలకు, ఆమె చేసిన ఆరోపణలకు బీఆర్ఎస్ నాయకులు సమాధానం ఇవ్వడం లేదని ఆయన పేర్కొన్నారు. హైదరాబాద్‌లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సింగరేణిపై బీఆర్ఎస్ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నాం ~ని ఆగ్రహం -మిగతా2లో



## తెలంగాణలో వైద్యవిద్యకు పెద్దపీట

-అన్ని వర్గాల సంక్షేమమే మా లక్ష్యం
-డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క

తెలంగాణ పత్రిక ప్రతినిధి: తెలంగాణలో విద్య, వైద్యం, అన్ని వర్గాల సంక్షేమంతో పాటు అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. జగిత్యాల జిల్లా ధర్మపురిలో బుధవారం రూ. 200-2లో

## రాజకీయ ప్రయోగశాలగా సింగరేణి

బిఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్ పయనం
అన్ని రకాలుగా సింగరేణి విధ్వంసం
ప్రభుత్వం కోరితే సిబిఐ విచారణకు సిద్ధం
కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి

తెలంగాణ పత్రిక ప్రతినిధి: సింగరేణిని రాజకీయ ప్రయోగశాలగా మార్చారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆరోపించారు. గతంలో బీఆర్ఎస్, ఇప్పుడు కాంగ్రెస్ విధ్వంసం చేస్తున్నాయని ్÷ర్ అయ్యారు. నైనీ కోలి విషయంలో కేంద్రం సహకారం అందిస్తోందన్నారు.ఢిల్లీలో కిషన్ రెడ్డి మాట్లాడుతూ 'సింగరేణిని అన్ని రకాలుగా విధ్వంసం చేశారు. బీఆర్ఎస్ ఎలా పనిచేసిందో -2లో



## రాముడి పేరు చెప్పకుండా ఎన్నికల్లో నిలబడగలరా

నిజామాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరేస్తాం
టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్

తెలంగాణ పత్రిక ప్రతినిధి: శ్రీరాముడి పేరు చెప్పకుండా ఎన్నికల్లో నిలబడే దమ్ము బీజేపీకి ఉందా అని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ప్రశ్నించారు. నిజామాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని.. కాంగ్రెస్ -మిగతా2లో



## మున్సిపల్ ఎన్నికలకు జాగృతి దూరం

ఎవరు కోరినా మద్దతు ఇస్తాం
ఫోన్ ట్యాపింగ్ తుదిదశకు చేరుతుందన్న నమ్మకం లేదు
మీడియాతో జాగృతి అధ్యక్షురాలు కవిత

తెలంగాణ పత్రిక ప్రతినిధి: జాగృతి ఇంకా పూర్తిస్థాయి రాజకీయ పార్టీగా మారలేదని.. అందుకే ఈ ఎన్నికల్లో పోటీ చేయడం లేదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత స్పష్టం చేశారు. త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికలపై కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ ఉద్యమకారుడు ముచ్చర్ల సత్యనారాయణ జయంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో కవిత మాట్లాడారు. -మిగతా2లో



## నాకేదైనా జరిగితే .. ఇరాన్ ఔట్

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సంచలన వ్యాఖ్యలు



తెలంగాణ పత్రిక ప్రతినిధి: ఇరాన్‌ను ఉద్దేశించి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తనపై ఇరాన్ హత్యకు పాల్పడితే.. ఆ దేశాన్ని 2

## ఒకేరోజు ముగ్గురు రైతుల ఆత్మహత్య

తెలంగాణ పత్రిక ప్రతినిధి: తెలంగాణలో ఒకే రోజు ముగ్గురు అన్నదాతలు ఆత్మహత్య చేసుకోవడం అత్యంత ఆందోళనకరమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. సమైక్యరాష్ట్రంనాటి సంక్షోభ 2



-తెలంగాణ దుర్భర పరిస్థితులకు నిదర్శనం
-ప్రభుత్వ తీరుపై మండిపడ్డ బిఆర్ఎస్ నేత కెటిఆర్
-రైతులకు 25 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా డిమాండ్

## సిరిసిల్లలో అత్యంత వైభవంగా శ్రీ మార్కండేయ జయంతి ఉత్సవాలు

తెలంగాణ పత్రిక ప్రతినిధి: భక్తజనం వెల్లువ జై మార్కండేయ నినాదాలతో మార్మోగిన పట్టణం సిరిసిల్ల పట్టణంలో శ్రీ మార్కండేయ జయంతి ఉత్సవాలు అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. -మిగతా2లో



# దావోస్ వేదికపై చిరు ప్రత్యక్షం

**-మొదటిపేజీ తరువాయి:** స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సులో మెగాస్టార్ చిరంజీవి తళుక్కుమన్నారు. తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డితో కలిసి ప్రముఖ సినీనటుడు చిరంజీవి పాల్గొన్నారు. చిరంజీవి తన కుటుంబంతో కలిసి విహారయాత్ర కోసం స్విట్జర్లాండ్‌కు వెళ్లారు. ఈ సమయంలోనే దావోస్ లో ప్రపంచ ఆర్థిక సదస్సు జరుగుతుండటంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. చిరంజీవిని అక్కడికి ఆహ్వానించారు. చిరంజీవి ఆ దేశంలోని జ్యూరిక్‌లో ఉన్నారని తెలుసుకున్న ముఖ్యమంత్రి.. సదస్సుకు రావాలని ఆహ్వానించడంతో ఆయన కూడా హాజరయ్యారు. సదస్సు వేదికపై ఆవిష్కరించిన తెలంగాణ రైజింగ్-2047 విజన్ డాక్యుమెంట్ ను చిరంజీవి చూశారు. అంతర్జాతీయ వేదికపై తెలంగాణ అభివృద్ధి దృక్పథాన్ని ఈ డాక్యుమెంట్ ప్రతిబింబించింది. అనంతరం చిరంజీవితో రేవంత్ మాట్లాడుతూ ..కుటుంబసభ్యులతో కలిసి 'మన శంకరవరప్రసాద్ గారు' సినిమా చూశానని.. ఎంతో ఆస్వాదించానని తెలిపారు. ఈ సందర్భంగా చిరంజీవికి సిఎం అభినందనలు తెలిపారు.

# బేగంపేట ఫ్లై ఓవర్‌పై కారు బోల్తా

**-మొదటిపేజీ తరువాయి:** ఈ ఘటనలో నలుగురికి గాయాలయ్యాయి. కారును నడిపిన డ్రైవర్ అక్కడి నుంచి పరారయ్యాడు. ప్రమాదం గురించి సమాచారం అందుకున్న ట్రాఫిక్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. రోడ్డుకు అడ్డంగా కారు బోల్తా పడటంతో భారీగా ట్రాఫిక్ సమస్య ఏర్పడింది. కారును పక్కకు తీసి, ట్రాఫిక్‌ను పోలీసులు క్లియర్ చేశారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు.

## బీఆర్ఎస్ హయాంలో అవినీతి జరిగిందని కవితనే చెప్పారు

**-మొదటిపేజీ తరువాయి:**గత ప్రభుత్వం 30 శాతం అధిక కేటాయింపులతో టెండర్లను అప్పగించిందని ఆయన ఆరోపించారు. బీఆర్ఎస్ హయాంలో కాంట్రాక్టులు పొందిన వ్యక్తులు ఇప్పుడు వారికి చెడ్డవారయ్యారా అని ఆయన ప్రశ్నించారు. హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్స్ ట్రాన్స్‌ఫర్మేషన్ (హిల్ట్) పాలసీపై కూడా బీఆర్ఎస్ నాయకులు ఇలాగే ఆరోపణలు చేశారని, అసెంబ్లీలో చర్చకు అవకాశం ఇస్తే బహిష్కరించి వెళ్లిపోయారని ఆయన విమర్శించారు.

# రాజకీయ ప్రయోగశాలగా సింగరేణి

**-మొదటిపేజీ తరువాయి:** బీఆర్ఎస్ ఎలా పనిచేసిందో కాంగ్రెస్ అలానే పనిచేస్తుందన్నారు. దేశ బొగ్గు ఉత్పత్తిలో సింగరేణి కీలకపాత్ర పోషిస్తోందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. అయితే, తెలంగాణ వచ్చాక సింగరేణికి ఇబ్బందులు ఎదురవుతున్నాయని చెప్పారు. సింగరేణి విషయంలో వివాదం నెలకొన్న నేపథ్యంలో ఆయన మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు సింగరేణిని అన్ని రకాలుగా విధ్వంసం చేశాయని ఆరోపించారు. నైనీ కోల్ బ్లాక్ విషయంలో బీఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్ వెళ్తోందని విమర్శించారు. సింగరేణి రాజకీయ ప్రయోగశాలగా మారిందన్నారు. బీఆర్ఎస్ హయాంలో అనేక రకాల అక్రమాలు జరిగాయి. రాష్ట్ర విద్యుత్ సంస్థలకు విద్యుత్ కోసం తెలంగాణకు నైనీ కోల్ బ్లాక్ కేటాయించారు. దానికి కేంద్రం నుంచి అన్ని రకాల సహాయ సహకారాలున్నాయి. గతంలో నైనీ కోల్ బ్లాక్ టెండర్ల ప్రక్రియలో సీఎం జోక్యం చేసుకొని రద్దు చేశారు. సింగరేణి మైనింగ్‌కు ముందుకొస్తే బీఆర్ఎస్ ప్రైవేటు సంస్థకు కట్టబెట్టిందన్నారు. బొగ్గు గనుల కొరత ఉందని తెలిసి ప్రైవేటు వ్యక్తులకు ఎలా ఇస్తారని కిషన్ రెడ్డి ప్రశ్నించారు. సింగరేణి, నైనీ కోల్ బ్లాక్ అక్రమాలపై చర్చ జరగాలని, సీబీఐ దర్యాప్తునకు రాష్ట్రం ముందుకొస్తే కేంద్రం పరిశీలిస్తుందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. ఒడిశాలో బీజేపీ వచ్చాక అక్కడి ప్రభుత్వంతో అనుమతులపై చర్చించాను. నైనీ బొగ్గు గనులకు చివరి పర్మిషన్ వచ్చాక పనులు ఎందుకు ఆలస్యం చేశారు? బీఆర్ఎస్ హయాంలోనూ అనేక అక్రమాలు జరిగాయి. ఆరోజు కొందరు వ్యక్తులకు లాభంగా చేకూరేలా వ్యవహరించారు. సింగరేణి అక్రమాలపై సీబీఐదర్యాప్తు జరగాలి. రాష్ట్రం ముందుకొస్తే కేంద్రం పరిశీలిస్తుంది. సింగరేణి మైనింగ్కు ముందుకు వస్తే, చెయ్యలేమని ప్రైవేట్ కు కట్టబెట్టారు. సంస్థని బెదిరించి లేఖ రాయించారు. ఈ వివాదంలోకి నన్ను కూడా లాగుతున్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఏం చేసింది.. సింగరేణి భవిష్యత్తు ప్రమాదకరంగా మార్చారు. సంస్థను పూర్తిగా ప్రక్షాళన చేయాలని అన్నారు. కలో ఇండియాలో విలీనంపై మాట్లాడుతూ పరిశీలిస్తున్నామని అన్నారు. మెట్రో రెండో దశ తదితర అంవాలపైనా ఆయన తన అభిప్రాయాలు వెల్లడించారు. అందుకే సిఎంకు లేఖరాశానని అన్నారు.

# నాకేదైనా జరిగితే ..ఇరాన్ ఔట్

**-మొదటిపేజీ తరువాయి:**తనపై ఏదైనా హత్యాయత్నం జరిగి, దాని వెనక ఇరాన్ హస్తం ఉందని తేలితే.. ఆ దేశాన్ని తుడిచిపెట్టేయాలని తన సలహాదారులను ఆదేశించినట్లు ట్రంప్ ఇప్పటికే ఓసారి వ్యాఖ్యలు చేశారు. తాజాగా మరోసారి అదేతరహా హెచ్చరికలు చేశారు. కాగా.. డిసెంబర్ నుంచి పాలకులకు వ్యతిరేకంగా ఇరాన్ ప్రజలు నిరసనలు చేపడుతున్నారు. దీంతో తమ దేశంలో నెలకొన్న ఆందోళనలకు అమెరికా అధ్యక్షుడే కారణమని ఆయతుల్లా అలీ ఖమేనీ ఆరోపించగా.. ఇరాన్‌లో కొత్త నాయకత్వం రావాల్సిన అవసరం ఉందని ఆ నిరసనకారులకు ట్రంప్ మద్దతు పలుకుతున్న సంగతి తెలిసిందే. సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న ఖమేనీ పాలన అంతం కావాలని పిలుపునిచ్చారు. ఈ వ్యాఖ్యలపై ఇరాన్ (ఎసజీని) తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. తమ నాయకుడే లక్ష్యంగా ఏదైనా దురాక్రమణ జరిగితే.. దానిని తాము దీటుగా ఎదుర్కొంటామని హెచ్చరించింది. ఇక ఈ నిరసనల్లో 5వేల మంది మృతి చెందినట్లు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. 26వేల మంది వరకు అరెస్టయినట్లు ఆ కథనాలు పేర్కొన్నాయి. ఈ మరణాలకు అమెరికానే కారణమని ఖమేనీ నిందించారు.

# ఒకేరోజు ముగ్గురు రైతుల ఆత్మహత్య

**-మొదటిపేజీ తరువాయి:** ఆదిలాబాద్, మెదక్, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో ముగ్గురు రైతుల నిండు ప్రాణాలను పొట్టన పెట్టుకున్న పాపం ముమ్మాటికీ ఈ చేతకాని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిదే అని మండిపడ్డారు. భూపాలపల్లిలో కోడెల సదానందం, మెదక్ లో దేవ్ సోత్ సర్వేశ్, ఆదిలాబాద్ లో జాదవ్ అంకుష్ కుటుంబాలకు ప్రభుత్వం వెంటనే 25 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించి ఆదుకోవాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఈ ముగ్గురు రైతుల ఆత్మహత్యలకు అప్పులే ప్రధాన కారణం కావడం, రేవంత్ సర్కారు మోసాలను, అబద్ధపు హామీల పేరిట చేసిన తీరని ద్రోహాన్ని అడుగడుగునా ఎత్తిచూపుతోందని అన్నారు. రుణమాఫీ పేరిట చేసిన నయవంచనకు తోడు, పెట్టుబడి సాయానికి పాతరేయడం, చివరికి యూరియాను కూడా ఎగ్గొట్టి దిగుబడిని దెబ్బతీయడంతో కాంగ్రెస్ పాలనలో తెలంగాణ అన్నదాత పరిస్థితి అనాథలా మారిందని అన్నారు. కేవలం రెండేళ్ల కాలంలోనే దాదాపు 900 మంది రైతులు గుండెపగిలి బలవన్మరణాలకు పాల్పడినా ఈ సన్నాసి సర్కారుకు ఇప్పటికీ సోయి రాలేదని కేటీఆర్ మండిపడ్డారు. పదేళ్లు ధైర్యంగా బతికిన రైతు కుటుంబాల్లో ఇవాళ మోగుతున్న ఈ మరణమృదంగానికి రేవంత్ సర్కారు భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. అన్నదాతలారా.. దయచేసి ధైర్యం కోల్పోకండి. మరో మూడేళ్లు ఓపిక పట్టండని సూచించారు. ఈ వ్యవసాయ వ్యతిరేక కాంగ్రెస్ పార్టీని, రైతు ద్రోహి రేవంత్ ను గద్దెదించుదామని.. మన తెలంగాణలో వ్యవసాయరంగానికి మళ్లీ మంచిరోజులు తెచ్చుకుందామని అన్నారు. వివరాల్లోకి వెళితే.. అప్పుల బాధతో ముగ్గురు రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. ఈ విషాద ఘటనలు జయశంకర్ భూపాలపల్లి, మెదక్, ఆదిలాబాద్ జిల్లాల్లో చోటుచేసుకున్నాయి. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. భూపాలపల్లి జిల్లా కాటారం గ్రామానికి చెందిన కోడెల సదానందం (42) పోతులవాయి శివారులో తనకున్న 4 ఎకరాల్లో పత్తి పంట సాగుచేశాడు. పెట్టుబడుల కోసం తెచ్చిన రూ.2 లక్షలకుపైగా అప్పు అలాగే ఉండిపోయింది. అప్పులు తీర్చేమార్గం లేక తీవ్ర మనోవేదనకు గురవుతున్నాడు. ఈ నేపథ్యంలో సోమవారం రాత్రి ఇం ట్లో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మంగళవారం స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. మృతుడికి భార్య రమ, ఇద్దరు పిల్లలు ఉన్నారు. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్టు కాటారం ఎస్సై శ్రీనివాస్ తెలిపారు.

# దావోస్ సదస్సుకు ఫాలో అప్ హైదరాబాద్ సదస్సు

**-మొదటిపేజీ తరువాయి:** సీఎం ప్రతిపాదనకు గ్లోబల్ బిజినెస్ లీడర్లు, పాలసీ నిర్ణేతలు మద్దతు తెలిపారు. ఇదిలావుంటే వివిధ కంపెనీల ప్రతినిధులతో భేటీ అయిన సిఎం రేవంత్ పలు రంగాల్లో పెట్టుబడులకు సంబంధించి ఒప్పందాలు కుదుర్చుకున్నారు. స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరుగుతున్న వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ 2026 సదస్సు సందర్భంగా అమెరికాకు చెందిన సర్గడ్ సంస్థతో తెలంగాణ ప్రభుత్వం కీలక అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ప్రపంచ ఆర్థిక సదస్సులో సీఎం రేవంత్ రెడ్డితో ఆ సంస్థ సీఈఓ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణలో మెయింటెనెన్స్, రిపేర్ అండ్ ఓవర్‌హాల్ యూనిట్‌ను ఏర్పాటు చేసేందుకు ఆ సంస్థ ముందుకు వచ్చింది. రాబోయే 3 నుంచి 5 సంవత్సరాల్లో రూ.1,000 కోట్ల పెట్టుబడులకు రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఎమ్ఆర్ఓ కేంద్రాన్ని వరంగల్ లేదా ఆదిలాబాద్‌లో ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు సిద్ధమవుతున్నాయి. దీంతో రాష్ట్రం.. విమానయాన, ఏరోస్పేస్ రంగాల్లో మరింత బలోపేతమయ్యే అవకాశం ఉంది. అలాగే.. కాలిఫోర్నియా కేంద్రంగా ఉన్న బ్లైజ్ కంపెనీతో మరో ఎంవోయూ కుదిరింది. వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ వేదికపై సీఎం రేవంత్ రెడ్డితో సీఈఓ దినాకర్ మునగాలా సమావేశమయ్యారు. హెల్త్‌కేర్, మాన్యుఫ్యాక్చరింగ్, ఏఐ ఎనర్జీ రంగాల్లో పైలట్ ప్రాజెక్టులపై చర్చలు జరిగాయి. తక్కువ విద్యుత్ వినియోగంతో ఏఐహార్డ్‌వేర్, ఫుల్-స్టాక్ సాఫ్ట్‌వేర్ అభివృద్ధిలో బ్లైజ్ సంస్థ అగ్రగామి. ఈ ఒప్పందం ద్వారా హైదరాబాద్‌లో రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ సెంటర్ విస్తరణకు బ్లైజ్ నిర్ణయం తీసుకుంది. ఈ ఒప్పందంతో తెలంగాణలో ఎలక్ట్రానిక్స్, సెమి కండక్టర్, ఏఐ రంగాలకు ఊపిరి లభించనుంది. తెలంగాణను ఏఐ డేటా సెంటర్ హబ్‌గా మార్చడమే లక్ష్యమని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ ఏఐ ఇన్నోవేషన్ హబ్ ప్రారంభంకానుందని మంత్రి శ్రీధర్ బాబు ప్రకటించారు. అంతేకాకుండా.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని 'తెలంగాణ రైజింగ్' బృందం రష్మి గ్రూప్‌తో స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు సంబంధించిన భారీ ఎంవోయూ కుదుర్చుకుంది. తెలంగాణలో రష్మి గ్రూప్ ఆధునిక స్టీల్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చింది. దీనికి సుమారు 12,500 కోట్ల రూపాయల పెట్టుబడి పెట్టనుంది. ఈ ప్రాజెక్ట్ ద్వారా రాష్ట్రంలో 12 వేల మందికి ప్రత్యక్షంగా, పరోక్ష ఉద్యోగాలు కల్పించే అవకాశం ఉంది. డక్టైల్ ఐరన్ పైపుల తయారీలో అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన రష్మి గ్రూప్... ఆసియా, యూరప్, ఆఫ్రికా, అమెరికా దేశాల్లో విస్తృత కార్యకలాపాలు నిర్వహిస్తోంది. తెలంగాణ ప్రభుత్వం ఈ ప్రాజెక్టుకు అవసరమైన అన్ని అనుమతులు, బొగ్గు లింకేజీలు అందిస్తామని హామీ ఇచ్చింది. గ్రీన్ మాన్యుఫ్యాక్చరింగ్, సర్క్యులర్ ఎకానమీ విధానాలపై కూడా భాగస్వామ్య చర్చలు జరిగాయి. కాగా.. సీఎం రేవంత్.. జనవరి 20 నుంచి 23 వరకు దావోస్‌లోని డబ్ల్యూఈఎఫ్ 2026 సదస్సులో పాల్గొననున్నారు. పర్యటనలో సీఎంతో పాటు ఐటీ, పరిశ్రమల మంత్రులు డి.శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, స్పెషల్ చీఫ్ సెక్రెటరీలు జయేశ్ రంజన్, సంజయ్ కుమార్, సీఎం స్పెషల్ సెక్రెటరీ అజిత్ రెడ్డి తదితరులు ఉన్నారు. 'తెలంగాణ రైజింగ్ 2047' విజన్‌ను ప్రపంచ నాయకులు, సీఈఓల ముందు ప్రదర్శించడమే ప్రధాన లక్ష్యంగా రేవంత్ దావోస్ పర్యటన కొనసాగుతోంది.

# ఉమ్మడి జిల్లాలో మున్సిపల్ జోరు

**-మొదటిపేజీ తరువాయి:**

ఈ మేరకు కొందరు నేతలు హైదరాబాద్‌కు కూడా క్యూ కట్టారని సమాచారం. అభ్యర్థుల ఎంపికలో జాగ్రత్తలు తీసుకుంటే విజయం సాధించవచ్చన్న అంచనాతో ముఖ్య నేతలు కసరత్తు చేస్తున్నారు. టికెట్ల కోసం ఆశావహులు పెద్ద సంఖ్యలో దరఖాస్తులు చేసుకోవడంతో రాజకీయ వాతావరణం మరింత వేడెక్కింది. నగర పాలక సంస్థ పరిధిలో 600లకు పైగా దరఖాస్తులు రాగా, బోధన్, ఆర్మూర్, భీంగల్ మున్సిపాలిటీల నుంచి 400లకు పైగా అందాయి. ప్రతి డివిజన్, వార్డు నుంచి ముగ్గురు పేర్లను బీజేపీ హైకమాండ్‌కు పంపడానికి సర్వే చేపట్టారు. గెలిచే సీట్లను అంచనా వేస్తూ మజ్లిస్ అభ్యర్థులను రెడీ చేస్తున్నది. బీఆర్ఎస్ పట్టణ మీటింగ్‌లతో కేడర్‌లో కదలిక తేవడానికి ప్రయత్నిస్తున్నది. మాజీ మంత్రి వేముల ప్రశాంత రెడ్డి ప్రధానంగా పార్టీ కేడర్‌ను ఉత్సాహ పరుస్తున్నారు. మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ ఒకటి రెండు రోజుల్లో విడుదలయ్యే సూచనల నేపథ్యంలో, జిల్లా కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు ఆశావహులు భారీగా దరఖాస్తులు సమర్పించారు. నగరంలోని 60 డివిజన్లు, బోధన్, ఆర్మూర్, భీంగల్ మున్సిపాలిటీల్లోని 86 వార్డుల్లో ప్రతి వార్డుకు పదికి మించి దరఖాస్తులు వచ్చాయి. ప్రతి డివిజన్, వార్డు నుంచి ముగ్గురు అభ్యర్థుల పేర్లను హైకమాండ్‌కు పంపనున్నారు. పార్లమెంట్ సెగ్మెంట్ ఇన్‌చార్జి మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తో చర్చించేందుకు జిల్లా కాంగ్రెస్ నేతలు హైదరాబాద్‌కు వెళ్లనున్నారు. నగర పాలక సంస్థపై దృష్టి సారించిన బీజేపీ ఆశావహుల నుంచి 500లకు పైగా అప్లికేషన్లు స్వీకరించింది. ఇన్‌చార్జిలుగా వచ్చిన ప్రభాకర్, కాంతారావు ప్రక్రియను పర్యవేక్షించారు. ప్రతి డివిజన్‌కు ముగ్గురు అభ్యర్థులను సర్వే ద్వారా ఎంపిక చేసి స్టేట్ కమిటీకి పంపాలని నిర్ణయించారు. ఈ క్రమంలో ఏర్పాటు చేసిన కోర్ కమిటీలో ఎంపీ అర్వింద్, అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ, పార్టీ జిల్లా అధ్యక్షుడు దినేశ్?ఉన్నారు. బోధన్, ఆర్మూర్, భీంగల్ మున్సిపాలిటీల్లోనూ ఇదే విధానాన్ని అమలు చేయనున్నారు. గత ఎన్నికల్లో నగర పాలక సంస్థలోని 60 డివిజన్లలో 16 డివిజన్లు గెలిచిన మజ్లిస్ ఈసారి 20 డివిజన్లలో విజయం సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంది. అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ పూర్తి చేసి అధిష్టాన ఆమోదానికి పంపింది. బోధన్ మున్సిపాలిటీలోని 38 వార్డుల్లో 16 స్థానాలను టార్గెట్‌గా పెట్టుకున్న మజ్లిస్, ఆర్మూర్, భీంగల్‌లో అభ్యర్థుల ఎంపికపై కసరత్తు చేస్తోంది. పోటీ చేయని చోట్ల కాంగ్రెస్‌కు మద్దతు ఇవ్వాలనే ఆలోచనలో ఉంది. మున్సిపల్ ఎన్నికలపై ఆసక్తి తగ్గిన కేడర్‌ను చైతన్యపర్చేందుకు బీఆర్ఎస్ నేతలు సమావేశాలు నిర్వహిస్తున్నారు. సోమవారం బోధన్‌లో, మంగళవారం నగరంలో పార్టీ సమావేశాలు నిర్వహించి కేడర్‌లో కదలిక తీసుకురావడానికి ప్రయత్నించారు. బిజెపి ఎంపి ధర్మపురి అర్వింద్, ఇతర బిజెపి ఎమ్మెల్యేలు కూడా క్షేత్రస్థాయిలో సమాచార సేకరణ చేపట్టారు. గెలుపు గుర్రాలను అన్వేషిస్తున్నారు. మొత్తంగా మూడు పార్టీలు పోటాపోటీగా కసరత్తు చేస్తున్నాయి.

# తెలంగాణలో వైద్యవిద్యకు పెద్దపీట

**-మొదటిపేజీ తరువాయి:** జగిత్యాల జిల్లా ధర్మపురిలో బుధవారం రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల భవనం, రూ.10 కోట్లతో ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనం, రూ.17 కోట్లతో వాటర్ ప్లాంటు నిర్మాణం, రూ.2 కోట్ల అంచనా వ్యయంతో ఎస్సీ బాలుర వసతిగృహ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం స్థానికంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. 'జిల్లాలో ఇంటిగ్రేటెడ్ మోడల్ పాఠశాల నిర్మాణానికి రూ.200 కోట్లు కేటాయించాం. ఒకే ప్రాంగణంలో విద్య, ఆటలు, హాస్టల్, ల్యాబ్స్, డైనింగ్, క్రీడలు అన్నీ ఉండేలా ప్రణాళిక రూపొందించాం. పేద కుటుంబాల పిల్లలకు మంచి అవకాశాలు ఇస్తే వారు సమాజంలో ఉన్నత స్థాయికి ఎదుగుతారని మేం నమ్ముతున్నాం. వెనుకబడిన వర్గాలు చదువులు, ఉద్యోగాల్లో, సమాజ నిర్మాణంలో ముందుకు రావాలంటే ప్రభుత్వం తరఫున చేయాల్సిన కృషి చేస్తున్నాం. అభివృద్ధి అంటే కేవలం భవనాల నిర్మాణం కాదు, ప్రజల జీవితాల్లో మార్పు రావడం. ఎన్నికల సమయంలో చేసిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నాం. పారదర్శకత, నిబద్ధత, సంకల్పంతో ముందుకు సాగుతున్నాం' అని భట్టి అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, అడ్లూరి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# రాముడి పేరు చెప్పకుండా ఎన్నికల్లో నిలబడగలరా

**-మొదటిపేజీ తరువాయి:** బుధవారం నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో నిర్వహించిన ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ బీజేపీపై ఘాటైన వ్యాఖ్యలు చేశారు. పదేళ్ల కాలంలో బీఆర్ఎస్ నాయకుల తప్పిదాలు ఒక్కొక్కటిగా బయట పడుతున్నాయని.. వాటిపై నోటీసులు ఇస్తే బాధ ఎందుకని అన్నారు.సింగరేణి విషయంలో పస లేని ఆరోపణలు చేస్తున్నారని.. సింగరేణి కాంట్రాక్టులు బీఆర్ఎస్ హయాంలో జరిగినవి అని అన్నారు. ఆరోపణలపై ఆధారాలు ఉంటే చర్చకు సిద్ధంగా ఉన్నామని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. బీఆర్ఎస్ హయాంలో 20 శాతం ఎక్సెస్ టెండర్లు జరిగాయని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినాక అన్ని శాఖలను ప్రక్షాళన చేశామని.. పదేళ్ల బీఆర్ఎస్ హయాంలో జరిగిన లోపాలను సరిదిద్దుతున్నామని అన్నారు. కేటీఆర్, హరీష్ రావులు బట్ట గాల్చి మీద వేసే ప్రయత్నం చేస్తున్నారని.. ఎన్నికల లబ్దికోసం నోటీసులు ఇస్తున్నారనేది సమంజసం కాదని అన్నారు.ఫోన్ ట్యాపింగ్ అనేది అత్యంత నేరం..అలాంటి నేరం బీఆర్ఎస్ నాయకులు చేసారని.. సినీ నిర్మాత తారలు,స్వంత పార్టీ ఎమ్మెల్యేల ఫోన్ లు కూడా ట్యాప్ చేసారని అన్నారు మహేష్ కుమార్ గౌడ్. సిట్ విచారణలో రాజకీయ కక్ష కోణం ఎక్కడా లేదని.. నిజంగా తప్పు చేయకుంటే వివరణ ఇచ్చే ప్రయత్నం చేయాలని అన్నారు. రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో కాంగ్రెస్ ఇచ్చిన సింగరేణి కాంట్రాక్టులు, పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో జరిగిన టెండర్లపై చర్చకు రావాలని అన్నారు మహేష్ కుమార్ గౌడ్. సిఎం బంధువు సృజన్ రెడ్డిపై ఆరోపణలు చేసి దెబ్బ తీయాలనే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు.

# మున్సిపల్ ఎన్నికలకు జాగృతి దూరం

**-మొదటిపేజీ తరువాయి:** మున్సిపల్ ఎన్నికల్లో ఎవరు మద్దతు కోరినా ఇస్తామని కవిత తెలిపారు. అవసరమైన చోట తనతో పాటు జాగృతి నేతలు ప్రచారం చేస్తారని చెప్పారు. ఫోన్ ట్యాపింగ్ కేసు తుదిదశకు చేరుతుందనే నమ్మకం తనకు లేదన్నారు. తనలాంటి బాధితులకు న్యాయం జరిగే అవకాశం లేదని చెప్పారు. కావాలనే హరీశ్‌రావుకు సిట్ నోటీసులు ఇచ్చి డైవర్షన్ చేస్తున్నారన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించి కీలక వ్యాఖ్యలు చేశారు. గుంపు మేస్త్రీ, గుంట నక్క కలిసే ఉన్నారంటూ విమర్శించారు. ఫోన్ ట్యాపింగ్ పేరుతో డ్రామా మొదలుపెట్టారని ఆరోపించారు. మున్సిపల్ ఎన్నికల సమయంలోనే ఎందుకు విచారణ చేపట్టారని ఆమె ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్ ఇప్పట్లో తుది దశకు చేరుతుందని తాను అనుకోవడంలేదని ఆమె చెప్పారు. విచారణ వల్ల తనలాంటి బాధితులకు న్యాయం జరుగుతుందని భావించటంలేదని కవిత అన్నారు. పొలిటికల్ పవర్ బలహీన వర్గాలకు వచ్చినప్పుడే ఆ సమాజం బాగుపడుతుందన్నారు. చాలామంది ఎన్నికల్లో పోటీచేస్తామని అడుగుతున్నారని.. కానీ జాగృతి పూర్తిస్థాయి రాజకీయ పార్టీ కాలేదని వెల్లడించారు. యువత, మహిళలు ఎక్కడ పోటీచేసినా జాగృతి మద్దతిస్తుందని ఆమె స్పష్టం చేశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలు బీసీలను మభ్యపెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో బీసీలకు 42 శాతం వాటా ఇవ్వకుండానే ప్రభుత్వం ఎన్నికలకు వెళు తోందని విమర్శించారు. జిల్లాల పునర్విభజన ఎప్పుడు జరిగినా సికింద్రాబాద్‌ను జిల్లా చేయాల్సిందేనని కవిత డిమాండ్ చేశారు. పీవీ.నరసింహారావు పేరు ఏదో ఒక జిల్లాకు పెట్టాలని కూడా కవిత కోరారు.కొత్త జిల్లాల ఏర్పాటుతో ఉద్యోగులు, యువతకు నష్టం జరిగిందని కవిత విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఐదు శాతం ఓపెన్ కోటాను నాన్ లోకల్‌గా మార్చడంతో రాష్ట్ర యువతకు నష్టం జరుగుతోందని తెలిపారు. జాగృతి తరఫున అధ్యయనం చేస్తున్నామని.. జిల్లాల పునర్విభజన కమిషన్ ఏర్పాటు చేస్తే నివేదిక ఇస్తామని తెలిపారు. కొత్త పార్టీ ఏర్పాటు కసరత్తు వేగంగా జరుగుతోందని.. జీహెచ్ఎంసీ ఎన్నికల నాటికి పక్రియ పూర్తవుతుందో లేదో చూడాలని కవిత అన్నారు. ఎన్నికల కమిషన్ వద్ద కూడా అడ్డంకులు సృష్టించే అవకాశం లేకపోలేదని తెలిపారు. పార్టీకి ఇంకా ఏ పేరు అనుకోలేదని.. తెలంగాణ రాష్ట్ర జాగృతి సమితి అని కొందరు సూచించారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏ అంశానికి కూడా న్యాయం చేస్తారన్న నమ్మకం తనకు లేదని అన్నారు. నైని బొగ్గు గని అంశం కంటే సింగరేణికి కొత్త బొగ్గు గనులు వచ్చేలా చూడాలని డిమాండ్ చేశారు. సింగరేణిలో సైట్ విజిటింగ్ సర్టిఫికెట్ విధానం ఎప్పటి నుంచో ఉందని.. కాంగ్రెస్ వచ్చిన తర్వాత దాన్ని ప్రధాన నిబంధనగా పెట్టారని.. కొంత మందికి మాత్రమే సెలెక్టివ్‌గా ఇస్తున్నారని తెలిపారు. విచారణ చేయించాల్సిన కాంగ్రెస్ నేతలు లేఖ రాయాలని కోరడం విడ్డూరంగా ఉందని అన్నారు. జాగృతి అధికారంలోకి వచ్చిన తర్వాత.. 2014 నుంచి సమగ్ర విచారణ చేస్తామని తెలిపారు.గతంలో సర్పంచ్‌లను కలవని వారు ఇప్పుడు వారితో కలిసి ఫోటోలు దిగుతున్నారని.. ఇది సంతోషించదగ్గ విషయమన్నారు . దాంతో సామాజిక తెలంగాణ వైపు కొంత మేర అడుగులు పడుతున్నాయని చెప్పుకొచ్చారు. కేసీఆర్‌కు నోటీసులు ఇస్తారన్న అంశం గురించి తనకు తెలీదని, తాను ఇప్పుడు బీఆర్ఎస్‌లో లేనని స్పష్టం చేశారు. జీహెచ్ఎంసీ 300 డివిజన్ల ప్రతిపాదన బీఆర్ఎస్ హయాంలోనిదే అని, కాంగ్రెస్ ప్రభుత్వం ఆ ప్రతిపాదనను కొనసాగిస్తోందన్నారు. జాగృతి జనంబాట ముగింపు మార్చి పదో తేదీన అనుకుంటున్నామని.. ఆ తర్వాత బీఆర్ఎస్, కాంగ్రెస్ మంత్రుల అవినీతిపై ర్యాంకులు ప్రకటిస్తామని కవిత పేర్కొన్నారు.'నా టా÷-గగ్గ÷ట్ హరీశ్ రావు, ఇంకా పెద్ద టా÷-గగ్గ÷ట్ కూడా ఉంది. కేటీఆర్‌ను కూడా విమర్శించాను. బలమైన రాజకీయ భవిష్యత్ కోసం పటిష్ట ఎజెండా సిద్ధం చేసుకుంటున్నాను, ఈ దశలో నాకు నేనుగా ఎవరితోనూ మాట్లాడను. రాజకీయ కన్సల్టెన్సీలు ఎవరినీ నేను సంప్రదించలేదు, నన్ను సంప్రదించిన కొంత మందితో మాట్లాడాను' అని కల్వకుంట్ల కవిత వెల్లడించారు. తెలంగాణ ఉద్యమకారులు ముచ్చర్ల సత్యనారాయణ జయంతి సందర్భంగా తెలంగాణ జాగృతి కార్యాలయంలో బుధవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత.. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా ఉద్యమకారులను పట్టించుకోలేదని విమర్శించారు. ట్యాంక్‌బండ్ మీద ఆంధ్రావారి విగ్రహాలు తప్ప తెలంగాణ మహనీయులవి లేవని.. వాళ్ల విగ్రహాలు తొలగించాలని తాము అనటం లేదని.. అవసరం వస్తే తప్పదంటూ వ్యాఖ్యానించారామె. అమరజ్యోతిపై అవినీతి మరకలు పడ్డాయని, అందుకే దాన్ని ఓపెన్ చేయడంలేదని కవిత అన్నారు.ట్యాంక్‌బండ్‌పై తెలంగాణ ఉద్యమకారుల విగ్రహాలు ఉండాలన్నారు. ముచ్చర్ల సత్యనారాయణ విగ్రహం అక్కడ పెట్టాలని కవిత డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఐదు శాతం ఓపెన్ కోటాను నాన్ లోకల్ గా మార్చడంతో రాష్ట్ర యువతకు నష్టం జరుగుతోందన్నారు. జాగృతి తరఫున అధ్యయనం చేస్తున్నాం, జిల్లాల పునర్విభజన కమిషన్ ఏర్పాటు చేస్తే నివేదిక ఇస్తామన్నారు. కొత్త పార్టీ ఏర్పాటు కసరత్తు వేగంగా జరుగుతోందని.. జీహెచ్ఎంసీ ఎన్నికల నాటికి పక్రియ పూర్తవుతుందో లేదో చూడాలన్నారు. ఎన్నికల కమిషన్ వద్ద కూడా అడ్డంకులు సృష్టించే అవకాశం లేకపోలేదని అభిప్రాయపడ్డారు. పార్టీకి ఇంకా ఏ పేరు అనుకోలేదు, తెలంగాణ రాష్ట్ర జాగృతి సమితి అని కొందరు సూచించారని స్పష్టం చేశారు.ాంగ్రెస్ ప్రభుత్వంలో ఏ అంశానికి కూడా న్యాయం చేస్తారన్న నమ్మకం తనకు లేదని.. నైనీ బొగ్గు గని అంశం కంటే సింగరేణికి కొత్త బొగ్గు గనులు వచ్చేలా చూడాలన్నారు. బీఆర్ఎస్ ఆ అంశం గురించి మాట్లాడకుండా నైనీ అంశాన్ని పట్టుకొంది.. సింగరేణిలో సైట్ విజిటింగ్ సర్టిఫికెట్ విధానం ఎప్పట్నుంచో ఉంది, కాంగ్రెస్ వచ్చిన తర్వాత దాన్ని ప్రధాన నిబంధనగా పెట్టారు, కొంత మందికి మాత్రమే సెలెక్టివ్ గా ఇస్తున్నారని కవిత అన్నారు.

# ఇంటర్ పరీక్షల నిర్వహణ పై సంబంధిత అధికారులతో సమీక్షించిన అదనపు కలెక్టర్.డి.వేణు





-పకడ్బందీగా ఇంటర్ పరీక్షలను నిర్వహించాలి
-ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకు ఇంటర్ థియరీ పరీక్షల నిర్వహణ
-ఇంటర్ పరీక్షల కోసం 22 పరీక్షా కేంద్రాల ఏర్పాటు
-ప్రతి పరీక్షా కేంద్రం వద్ద పారా మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండాలి
-పరీక్షా సమయానుకూలంగా ఆర్టీసీ బస్సులు నడపాలి

పెద్దపల్లి ,ప్రతినిధి జనవరి- 21 ( తెలంగాణ పత్రిక )

జిల్లాలో ఇంటర్ పబ్లిక్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు.బుధవారం అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఇంటర్ పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ,ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకు జరిగే ఇంటర్ పరీక్షల నిర్వహణకు జిల్లాలో కట్టు దిట్టమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు . జిల్లాలో జనరల్, వోకేషనల్ కలిపి మొత్తం 7 వేల 965 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు అవుతున్నారని అదనపు కలెక్టర్ తెలిపారు.జిల్లాలో ఏర్పాటు చేసిన 22 పరీక్ష కేంద్రాలలో ఇంటర్ థియరీ పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు జరుగుతాయని పేర్కొన్నారు.పరీక్షల నిర్వహణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని,పరీక్ష కేంద్రాల వద్ద నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు పరీక్ష హాల్స్ లో త్రాగు నీరు అందించాలని, అవసరమైన మౌళిక సదుపాయాలు కల్పించాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు.పరీక్షల నేపథ్యంలో విద్యార్థుల సౌకర్యార్థం రవాణా కోసం పరీక్షకు సకాలంలో హాజరయ్యే విధంగా అనుకూలంగా ఆర్టీసీ బస్సులు పరీక్షా కేంద్రాల రూట్ లలో స్పెషల్ బస్సులు నడపాలన్నారు.రెసిడెన్షియల్ విద్యా సంస్థలలో చదివే ఇంటర్ విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకునేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. పరీక్షా కేంద్రాలలో పనిచేసే ఇన్విజిలేటర్ లకు అవసరమైన శిక్షణ అందించాలని.పరీక్ష కేంద్రంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని, పరీక్షా ప్రశ్న పత్రాల లీకేజీ ఎట్టి పరిస్థితుల్లోనూ జరగకుండా చీఫ్ సూపరింటెండెంట్ ఆధ్వర్యంలో సీసీ కెమెరాల సమక్షంలో ప్రశ్న పత్రాల కవర్ సీళ్లు ఓపెన్ చేయాలని, ఆ సమయంలో అధికారులు సెల్ ఫోన్ తీసుకు రాకుండా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు, కనీస మందులతో పారా మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో పారిశుద్ధ్య నిర్వహణ స్థానిక సంస్థలు పర్యవేక్షించాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ బోర్డు అధికారి కల్పన, పెద్దపల్లి ఆర్డిఓ గంగయ్య, ఏసీపీ జి. కృష్ణ, కలెక్టరేట్ పరిపాలన అధికారి బి. ప్రకాష్, మున్సిపల్ కమిషనర్లు వెంకటేష్ ,రమేష్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు







-అదనపు కలెక్టర్ డి.వేణు

పెద్దపల్లి, ప్రతినిధి జనవరి -21 ( తెలంగాణ పత్రిక )

జిల్లాలో నిర్వహించనున్న గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత కలెక్టరేట్ లోని గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్ల పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూగణతంత్ర దినోత్సవ వేడుకలు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జరుగుతాయని, జిల్లాలోని ప్రతి శాఖకు చెందిన అధికారులు ,సిబ్బంది వేడుకలకు తప్పనిసరిగా హాజరు కావాలని అదనపు కలెక్టర్ తెలిపారు. గణతంత్ర దినోత్సవ వేడుకలకు సంబంధించి జాతీయ పతాక ఆవిష్కరణ ఏర్పాట్లు, గ్రౌండ్ సిద్ధం చేయడం మొదలగు ఏర్పాట్లు పోలీస్ శాఖ, రెవెన్యూ శాఖ అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలని అన్నారు. గణతంత్ర వేడుకల డయాస్ , సీటింగ్ ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రోటోకాల్ ప్రకారం సీటింగ్ ఏర్పాట్లు చేయాలని, దీనిని అప్రమత్తంగా నిర్వహించాలని,ఏఎన?ం ఆధ్వర్యంలో వైద్య బృందాలచే శిభిరాలు ఏర్పాటు చేయాలని అన్నారు. ముఖ్య అతిథి గా జిల్లా కలెక్టర్ అందించే సందేశం రూపొందించేందుకు ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాల వివరాలను క్లుప్తంగా అందజేయాలన్నారు.గణతంత్ర వేడుకల అవసరమైన మేర త్రాగు నీటి క్యాన్లు ఆర్.డబ్ల్యూ.ఎస్ అధికారులు మున్సిపల్ కమిషనర్ సమన్వయంతో ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు.గణతంత్ర దినోత్సవ వేడుకలలో సాంస్కృతిక కార్యక్రమాల కోసం పాఠశాల విద్యార్థులను తరలించే సమయంలో అప్రమత్తంగా ఉండాలని వారికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ విద్యాశాఖ అధికారికి సూచించారు. అనంతరం కలెక్టరేట్ ప్రాంగణంలో గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణకు చేస్తున్న ఏర్పాట్లను అదనపు కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.ఈ సమావేశంలో పెద్దపల్లి రెవిన్యూ డివిజనల్ అధికారి గంగయ్య, ఏసీపీ జి. కృష్ణ, కలెక్టరేట్ పరిపాలన అధికారి బి. ప్రకాష్, మున్సిపల్ కమిషనర్లు వెంకటేష్ ,రమేష్ సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# రంజాన్ పండుగను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలి -- అదనపు కలెక్టర్ పాండు

సంగారెడ్డి జనవరి 21తెలంగాణ పత్రిక న్యూస్.,.....





రంజాన్ పండుగను జిల్లా వ్యాప్తంగా శాంతియుతంగా, భక్తిశ్రద్ధలతో జరుపుకునేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పాండు అన్నారు. మైనారిటీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో 2026 రంజాన్ పండుగ ఏర్పాట్లపై ముస్లిం మైనారిటీ పెద్దలు, పోలీస్, రెవెన్యూ, మున్సిపల్, పంచాయతీరాజ్, సివిల్ సప్లై, వైద్య, విద్యుత్ శాఖల అధికారులతో అదనపు కలెక్టర్లు పాండు, ఆర్.డి. మాధురి లు సమీక్షాసమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా రంజాన్ పండుగను మంచి వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రంజాన్ మాసం మరియు ఈద్-ఉల్-ఫితర్ సందర్భంగా పట్టణాలు, మండలాల్లోని మసీదులు, ఈద్గాలకు వెళ్లే దెబ్బతిన్న అప్రోచ్ రోడ్లను మరమ్మతు చేయాలని, మసీదుల పరిసరాల్లో వీధి దీపాలు, హైమాస్ట్ లైట్లు సక్రమంగా పనిచేసేలా చూడాలని సూచించారు. ఈద్గాల వద్ద ప్రత్యేక పారిశుధ్య చర్యలు చేపట్టి, అదనపు చెత్త బిన్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మసీదుల చుట్టుపక్కల చెత్త సమస్య, వీధి కుక్కల బెడద నివారించేందుకు చర్యలు తీసుకోవాలని, రోడ్డు పక్కన వ్యాపారులకు ప్రత్యేక ప్లాస్టిక్ చెత్త సంచులు అందించాలని తెలిపారు. ట్రాఫిక్ నియంత్రణ, పోలీసు నిఘా పెంచి శాంతిభద్రతలు కట్టుదిట్టంగా నిర్వహించాలని పోలీస్ శాఖను ఆదేశించారు. పండుగ మాసంలో నిరంతర విద్యుత్ సరఫరా కల్పించాలని, లో ఓల్టేజ్ సమస్యలు తలెత్తకుండా అవసరమైన చోట మొబైల్ ట్రాన్స్?ఫార్మర్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. దీన్?దార్?ఖాన్ మసీదు సంగారెడ్డి, జామియా మసీదు జహీరాబాద్, మసీదు-ఇ-అజీజియా నారాయణఖేడ్ ప్రాంతాల్లో ప్రత్యేక చర్యలు చేపట్టాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. డిమాండ్?కు అనుగుణంగా గ్యాస్ రీఫిల్స్ సరఫరా చేయాలని, అవసరాన్ని బట్టి అదనపు పాల సరఫరా కల్పించాలని సివిల్ సప్లై శాఖను సూచించారు. అలాగే రంజాన్ సందర్భంగా వైద్య సిబ్బంది, అంబులెన్స్?లు అందుబాటులో ఉంచి 24/7 అత్యవసర వైద్య సేవలు అందించాలని వైద్యాధికారులను ఆదేశించారు. పండుగ రోజున పెద్ద సంఖ్యలో భక్తులు ప్రార్థనలకు హాజరవుతారని పేర్కొన్న అదనపు కలెక్టర్, ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, అన్ని శాఖల మధ్య సమన్వయం ఉండేలా చర్యలు చేపట్టాలని అన్నారు. సంగారెడ్డి జిల్లాలో ప్రతి ఏటా రంజాన్ పండుగ సందర్భంగా అధికారులు చేపడుతున్న ఏర్పాట్లపై ముస్లిం మైనారిటీ కమిటీ పెద్దలు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొని తాము చేపట్టనున్న ఏర్పాట్ల వివరాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి విశాలాక్షి, జిల్లా పరిషత్ సీఈవో మరియు జిల్లా పంచాయతీ అధికారి జానకి రెడ్డి, జిల్లా పౌరసరఫరాల అధికారిని బాల సరోజ, ఎడి ఎలక్ట్రిసిటీ లక్ష్మణ్, జహీరాబాద్ ఆర్డీవో దేవుజా, మున్సిపల్ కమిషనర్లు, వైద్యశాఖ అధికారులు, ముస్లిం సమాజ పెద్దలు మొహమ్మద్ తాహిర్,అలీషా, మొహమ్మద్ షఫీ, మొహమ్మద్ మహబూబ్, సయ్యద్ కమురుద్దీన్, మొహమ్మద్ జావిద్, వివిధ పొలిటికల్ పార్టీల ప్రతినిధులు మొహమ్మద్ యాకూబ్, షేక్ షఫీ, మొహమ్మద్ తాహిర్ ఫషా, మొహమ్మద్ నవాజ్, మొహమ్మద్ అమీర్, తదితరులు పాల్గొన్నారు.

# వాగేశ్వరి, జ్యోతిష్మతి విద్యాసంస్థలపై ప్రత్యేక అధికారితో విచారణ జరిపించాలి

- ఉన్నంత విద్యమండలి రాష్ట్ర చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టా రెడ్డి కి ఫిర్యాదు



కరీంనగర్ టౌన్,జనవరి21(తెలంగాణ పత్రిక)

జ్యోతిష్మతి ,వాగేశ్వరి విద్యా సంస్థలపై ప్రత్యేక అధికారిని నియమించి విచారణ చేపట్టాలని. విద్యాసంస్థలలో అవినీతి గురించి విచారణ చేపట్టాలని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్, తెలంగాణ ఎరుకల సంఘ్ రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణలు కలిసి ఫిర్యాదు చేశారు. కాలేజీల్లో ఫీజు రీయింబర్స్, స్కాలర్షిప్ ఉన్న కూడా విద్యార్థులను మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారు. బలవంతంగా విచ్చలవిడిగా విద్యార్థుల నుండి లక్షల డబ్బులు వసూలు చేస్తున్న కాలేజీలపై ప్రత్యేక అధికారితో విచారణ చేపట్టి తర్వాతనే వాగేశ్వరి, జ్యోతిష్మతి కాలేజీలకు ఫీజు రియామెంట్స్, స్కాలర్షిప్ విడుదల చేయాలి. కాలేజీలపై ప్రత్యేక అధికారితో విచారణ చేపట్టి కాలేజీలో చదువుకుంటున్న విద్యార్థులకు సరైన న్యాయం చేయాలని వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర ఉన్నంత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్ణా రెడ్డి సానుకూలంగా స్పందించి వెంటనే విచారణ అధికారి నియమించి విచారణ మొదలు పెడతామని హామీ ఇచ్చారు. వాగేశ్వరి, జ్యోతిష్మతి కాలేజీల్లో ఏలాంటి మౌలిక సదుపాయాలు లేవని పిర్యాదులో తెలిపారు. ఇట్టి విద్యా సంస్థల యాజమాన్యం అవినీతికి పాల్పడుతున్నాయి. ప్రభుత్వానికి వ్యతిరేకంగా, ప్రభుత్వం నిబంధనలకు వ్యతిరేకంగా కాలేజీలు నడిపిస్తున్నారని పైన తెలిపిన కాలేజీలపై విచారణ చేపట్టి వెంటనే కాలేజీ యాజమాన్యాలుపై క్రిమినల్ కేసు పెట్టి జైలు పంపాలని వినతిపత్రంలో ఫిర్యాదు చేశారు. ఒకవేళ చర్యలు తీసుకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్ హెచ్చరించారు.

# ఘనంగా భక్త మార్కండేయ జయంతి వేడుకలు

-పాల్గొన్న జగిత్యాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు గాజంగి నందయ్య, తాజా మాజీ మున్సిపల్ ఛైర్పెర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్.





జగిత్యాల రూరల్ (తెలంగాణ పత్రిక) జనవరి 21

జగిత్యాల రూరల్ పొలాస గ్రామంలో,బుగ్గారం మండలంలో భక్త మార్కండేయ స్వామి జయంతి వేడుకలను పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె స్వామి వారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బ్రహ్మ తన నుదుటిన 16 సంవత్సరాల ఆయుష్షు ఇచ్చినప్పటికి తను శివారాధన, భక్తి శ్రద్ధలతో నియమ నిష్ఠలతో గురువుల పట్ల వినయ విధేయలతో యమధర్మరాజుని ఎదురించి చిరంజీవిగా నిలిచాడు. మార్కండేయ పురాణం రాసి నేడు మానవజాతికి ఆదర్శ ప్రాయుడయ్యాడని కొనియాడారు. నేడు మార్కండేయ పద్మశాలి నేతన్నల కుల దైవంగా పూజలందుకుంటున్నాడని కొనియాడారు. అనంతరం పద్మశాలి సేవా సంఘం సభ్యులు సన్మానించారు.ఈ కార్యక్రమంలో అధ్యక్ష,కార్యవర్గ సభ్యులు,పొలాస గ్రామ పద్మశాలి సంఘం అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎడ్ బిడ్ ఏఈవోగా జగదీష్



ముధోల్:21జనవరి (తెలంగాణ పత్రిక)

మండలంలోని ఎడ్ బిడ్ క్లస్టర్ ఏఈవోగా జగదీష్ నూతన బాధ్యతలను బుధవారం చేపట్టారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రావుల గంగారెడ్డి, నాయకులు సాయ రెడ్డిలు ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఏ ఈవో మాట్లాడుతూ.. ఎడ్ బిడ్ క్లస్టర్ లో ఉన్న ఆయా గ్రామాల రైతులకు పంటల సాగుపై సలహాలు, సూచనలు అందజేస్తానన్నారు. ప్రభుత్వం ద్వారా రైతులకు అందజేసే సబ్సిడీ యంత్రాలను అందెల కృషి చేస్తానన్నారు. రైతులకు పంటల సాగులో సీజన్ బట్టి పంటలను వేసుకునేందుకు ముందస్తు సూచనలు అందజేస్తానని తెలిపారు.

# వృర్థాల నిర్వహణకు ఐటీసీ అవార్డు




పటాన్చెరు నియోజకవర్గం జనవరి 21 తెలంగాణ పత్రిక

వృర్థాల నుంచి సంపద (శ్రేయస్సు)ను సృష్టిస్తున్న హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయాన్ని బుధవారం ఐటీసీ వావ్ (ఔొఔ) అవార్డుతో సత్కరించింది. కాగితపు వృర్థాల పునర్ వినియోగం, స్థిరమైన ప్రాంగణ పద్ధతులు, గీతం అత్యుత్తమ కృషికి గుర్తింపుగా ఈ అవార్డును ప్రదానం చేశారు. స్వచ్ఛ భారత్ మిషన్ కు అనుగుణంగా, వనరుల విభజన, పునర్వినియోగంలో రాణించిన పాఠశాలలు, సంస్థలకు హైదరాబాదులోని ఐటీసీ వావ్ ఈ అవార్డులను ప్రదానం చేసింది. బాధ్యతాయుతమైన వృర్థాల నిర్వహణను మరింత ముందుకు తీసుకెళ్లడంలో గీతం సిబ్బంది సామూహిక ప్రయత్నాలకు ప్రోత్సహించేందుకు గాను ఇచ్చిన ఈ అవార్డును విద్యార్థి ప్రతినిధులతో కలిసి, గీతం ఆతిథ్య బృందం అందుకుంది. ఈ చొరవలో భాగంగా, గీతం హైదరాబాదు 20,975 కిలోల కాగితపు వృర్థాలను ఐటీసీ-వావ్ యొక్క జాతీయ రీసైక్లింగ్ కార్యక్రమానికి అందించింది. దీని ఫలితంగా 2025-26 సంవత్సరంలో నీరు, శక్తి, భూమి గణనీయంగా ఆదా అవడంతో పాటు చెప్పుకోదగ్గ రీతిలో కార్బన్ ఉద్గారాలను కూడా తగ్గించినట్టు ఐటీసీ అందజేసిన ప్రశంసా పత్రంలో పేర్కొంది. ఈ గుర్తింపు, ప్రాంగణంలో స్థిరత్వాన్ని ప్రోత్సహిస్తున్న ప్రతి విద్యార్థికి, ప్రతి ఒక్క బృంద సభ్యుడికి చెందుతుందని ఆతిథ్య విభాగం-క్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్ అభిప్రాయపడ్డారు. గీతంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించినప్పుడు, వావ్ వంటి కార్యక్రమాలు అమలుకు మించి ఉమ్మడి సంస్కృతిగా మారతాయన్నారు. రాబోయే సంవత్సరాలలో ఈ చొరవను మరింత ముందుకు తీసుకెళ్లడమే తమ లక్ష్యంగా అంబిక పేర్కొన్నారు. గీతం హైదరాబాదు విద్యార్థులు, సిబ్బంది చెప్పుకోదగ్గ పరిమాణంలో, ప్రభావం ఆధారిత స్థిరత్వ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనేలా చేయడం ద్వారా పర్యావరణ నిర్వహణ పట్ల తన నిబద్ధతను గీతం చాటుకుంటోంది.

# నిర్విరామంగా అత్యవసర సేవలు.

-తెలంగాణ కుంభమేళాలో 108 ఈఏంటి, పైలట్ల విధి కీలకం.

ఏటూరునాగారం, ఐటిడిఎ (ములుగు) జనవరి 21 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:



తెలంగాణ కుంభమేళా మేడారం మహా జాతర దర్శనానికి హైదరాబాద్ నుండి వచ్చిన ఓ కుటుంబం లోని గర్భిణీ స్త్రీకి మూడవ కానుపు పురిటి నొప్పులు వస్తుండడంతో జాతరలో 108 అత్యవసరా విధులు నిర్వర్తిస్తున్న సిబ్బందికి సమాచారం అందించగా తక్షణమే స్పందించి హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకొని గర్భిణిని పరీక్షించగా ఉమ్మనీరు తక్కువగా ఉండి,నొప్పులతో బాధపడుతున్న గర్భిణిని చూసి వెంటనే అంబులెన్స్ లోకి తీసుకొని ములుగు జిల్లా ఆసుపత్రికి తీసుకెళ్లి చేర్పించడం జరిగింది.మారుమూల గిరిజన అడవి ప్రాంతం సరిగా సిగ్నల్ కూడా లేని ప్రదేశంలో అంబులెన్స్ సేవలు అందించి గర్భిణికి అతి చేరువలో సమాచారం అందించిన వెంటనే వేగంగా వచ్చి ఆసుపత్రికి తరలించిన 108 సిబ్బందికి భక్తులు, కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ ఘటనలో 108 సిబ్బంది ఈఏంటిశివలింగంప్రసాద్,పైలట్ కోటి ఉన్నారు.

# మాత శిశు ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష









-ఎంసిహెచ్ ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి.

పెద్దపల్లి, ప్రతినిధి జనవరి 21 ( తెలంగాణ పత్రిక )

ఎంసిహెచ్ ద్వారా మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.బుధవారం పెద్దపల్లి పట్టణంలో ఉన్న మాతా శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రి లోని హెల్ప్ డెస్క్, స్కానింగ్ రూమ్, చిన్న పిల్లల వార్డు, ఆప్తామాలజిస్ట్ ఓపి వార్డ్, ఫార్మసి, ఆర్థో, జనరల్ వార్డులను, ప్రసూతి ఓపి, పాలాటివ్ కేర్ వార్డ్, డయాగ్నోస్టిక్ హబ్, బ్లడ్ బ్యాంక్ లను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ఫార్మసీ స్టోర్ లో అవసరమైన అన్ని రకాల మందులు అందుబాటులో పెట్టుకోవాలని కలెక్టర్ తెలిపారు. ల్యాబ్ లో రక్త పరీక్షల నిర్వహణకు ఏమైనా పరికరాలు అవసరం ఉంటే వివరాలు అందించాలన్నారు. ఎం.సి. హెచ్ నందు గర్భిణీ మహిళలకు ,పిల్లలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఏవైనా పరికరాలు అవసరమైతే ప్రతిపాదనలు అందించాలని కలెక్టర్ సూచించారు. అనంతరం పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న వంద పడకల ఆసుపత్రి పనులను కలెక్టర్ పరిశీలించి సకాలంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, పి.ఓ.డాక్టర్ వాణిశ్రీ, ఆర?ఒఓ డాక్టర్ విజయ్, జనరల్ సర్జన్ డాక్టర్ సాయి ప్రసాద్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ సదస్సులో గీతం వాణి

-ప్రతిష్టాత్మక సదస్సులో కీలకోపన్యాసం చేసిన సీఎస? అధ్యాపకురాలు ప్రొఫెసర్ ప్రీతి పర్వేకర్

పటాన్చెరు నియోజకవర్గం జనవరి 21 తెలంగాణ పత్రిక






గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులోని సీఎస? విభాగం అధ్యాపకురాలు ప్రొఫెసర్ ప్రీతి పర్వేకర్ కంప్యూటింగ్, కమ్యూనికేషన్స్ లో స్మార్ట్ ట్రెండ్స్ (స్మార్ట్ కామ్-2026) పదో అంతర్జాతీయ సమావేశం ప్రారంభోత్సవంలో అతిథిగా పాల్గొని, కీలకోపన్యాసం చేశారు. సమకాలీన పరిశోధన దిశ, కంప్యూటింగ్, కమ్యూనికేషన్ల డొమైన్ లలో ఇటీవలి సాంకేతిక పురోగతిపై విలువైన అంతర్దృష్టులను పంచుకున్నారు. ఆమె ప్రసంగం సదస్యుల మన్ననలను పొందింది. పూణే (మహారాష్ట్ర)లోని క్రౌన్ ప్లాజా సిటీ సెంటర్ లో హైబ్రిడ్ విధానంలో ఈనెల 19 నుంచి 21 వరకు నిర్వహిస్తున్న ఈ ప్రతిష్టాత్మక అంతర్జాతీయ సమావేశంలో ప్రపంచ నలుమూలల నుంచి పలువురు ప్రొఫెసర్లు, నిపుణులు పాల్గొంటున్నారు. గ్లోబల్ నాలెడ్జ్ రీసెర్చ్ ఫౌండేషన్ (జీకేఆర?ఫ్), జీ.ఆర్. స్కాలస్టిక్ ఎల?ల్ పీ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ సదస్సుకు నాలెడ్జ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ జాతీయ ఛాంబర్ పార్టనర్ గా, స్ప్రింగర్ పబ్లికేషన్ పార్టనర్ గా వ్యవహరిస్తున్నాయి. అత్యాధునిక పరిశోధన, ఇన్ఫర్మేషన్, కంప్యూటర్ కమ్యూనికేషన్స్ లో ఉద్భవిస్తున్న ధోరణులపై ఈ సమావేశం దృష్టి సారించింది. పరిశోధకులు, విద్యావేత్తలు, పరిశ్రమ నిపుణులు, విద్యార్థులు తమ జ్ఞానం, ఆలోచనలను ఒకరితో మరొకరు పంచుకోవడానికి ఈ సదస్సు తోడ్పడుతోంది. దాదాపు 50కి పైగా దేశాల నుంచి 400కి పైగా పరిశోధనా పత్రాలను పరిశోధకులు సమర్పించారు. డాక్టర్ ప్రీతి విశిష్ట విద్యా నైపుణ్యం, పరిశోధన నాయకత్వం, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలలో ఉన్నత విద్యకు చేసిన గణనీయమైన కృషిని ఈ ప్రాతినిధ్యం ప్రతిబింబిస్తోంది.

# మార్కండేయుని ఆశీస్సులు అందరిపై ఉండాలి

-బీసీ జేఏసీ జిల్లా చైర్మెన్? దాసరి ఉష

-జిల్లాకేంద్రంలో ఘనంగా మార్కండేయస్వామి జయంతి వేడుకలు

పెద్దపల్లి, ప్రతినిధి జనవరి 21 ( తెలంగాణ పత్రిక )



భక్త మార్కండేయుని ఆశీస్సులు అందరి పై ఉండాలని ఆ దేవుని కోరుకోవడం జరిగిందని బీసీ జేఏసీ జిల్లా చైర్మెన్? దాసరి ఉష అన్నారు. బుధవారం మార్కండేయ జయంతిని పురస్కరించుకొని పెద్దపల్లి పట్టణ పద్మశాలీ సంఘం అధ్యక్షులు బత్తుల రమేష్ ఆధ్వర్యంలో పద్మశాలి భవన్?లో హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దాసరి ఉష హాజరై పూజకార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం బీసీ జేఏసీ చైర్? పర్సన్? మాట్లాడుతూ మార్కండేయ జయంతి అనేది కేవలం ఒక మహర్షి జన్మదినం మాత్రమే కాదని అది భక్తి, త్యాగం, ధైర్యం, మృత్యువు పై విజయంను ప్రతిబింబించే మహోత్తర ఆధ్యాత్మిక ఘట్టమన్నారు. మార్కండేయుడు పుట్టుకతోనే తక్కువ ఆయుష్షు కలవాడని తెలిసినా జీవితం పట్ల భయం చూపలేదు. బాల్యం నుంచే పరమేశ్వరునిపై భక్తి భావంతో తపస్సు చేసి చిరంజీవిగా నిలిచేలా మరణాన్ని జయించి చిరంజీవుడిగా నిలిచేలా మన్నలు పొందాడన్నారు. నేటి యువత మార్కండేయ మహర్షి జీవితం నుంచి ఆత్మవిశ్వాసం, ధర్మనిష్ట, భగవంతునిపై నమ్మకం వంటి విలువలను అలవర్చుకోవాలని ఆమె తెలియజేశారు. ఈ జయంతి పండుగ మాత్రమే కాదని మానవ జీవనానికి దిశానిర్ధేశం చేసే ఆధ్యాత్మిక సందేశం అని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొండి సతీష్,ఆడెపు సుధాకర్, లక్ష్మీ, ధనుంజయ్, శ్రీనివాస్, అరుణ, పట్టణ పద్మశాలీలు, యువత పాల్గొన్నారు

# జీ హెచ్ఎంసీ,-మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, జనవరి 21:




జీ హెచ్ ఎం సీ, మున్సిపల్ పరిధిలో పనిచేస్తున్న కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని ఏఐటీయూసీ మున్సిపల్ రంగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.యేసు రత్నం డిమాండ్ చేశారు. కొత్తగా జీ హెచ్ ఎం సీ,లో విలీనం అయిన మున్సిపల్ కార్మికులకు జీ హెచ్ ఎం సీలో అమలులో ఉన్న వేతనాలు, బెనిఫిట్లు వర్తింపజేయాలని కోరుతూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిజాంపేట్ సర్కిల్ మేనేజర్ రమేష్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కె.యేసు రత్నం, ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాలభిందెల శ్రీనివాస్ మాట్లాడుతూ మున్సిపల్ నుంచి జీ హెచ్ ఎం సీలో విలీనం అయిన కార్మికులకు సమాన వేతనం, అన్ని సంక్షేమ పథకాలు అందించాలని గుర్తు చేశారు. మరణించిన కార్మికుల స్థానాల్లో, అలాగే రిటైర్ అయిన కార్మికుల స్థానాల్లో వారి వారసులను భర్తీ చేయాలని, మున్సిపల్--జీ హెచ్ ఎం సీలో పనిచేస్తున్న కార్మికులను శాశ్వతీకరించాలని డిమాండ్ చేశారు. మరణించిన కార్మికుల దహన సంస్కారాల కోసం రూ.30,000 ఆర్థిక సహాయం అందించాలని కోరారు. కార్మికుల ఆరోగ్య పరిస్థితులను ప్రతి మూడు నెలలకు ఒకసారి వైద్య పరీక్షల ద్వారా పరిశీలించాలని సూచించారు. పై డిమాండ్లను తక్షణమే పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు ఉజ్జయిని హరినాథ్ రావు, నిజాంపేట్ సర్కిల్ అధ్యక్షులు ఆశీర్ యాదయ్య, రాములు, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు అందుబాటులో ఎమ్మెల్యే వివేకానంద్

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, జనవరి 21:

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న బిఆర?స్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్?ను పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, సంక్షేమ సంఘాల ప్రతినిధులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యే నివాస కార్యాలయంలో కెపి.వివేకానంద్?కు పలు ఆహ్వానాలు, వినతులు అందజేయగా ఆయన సానుకూలంగా స్పందిస్తూ ఆయా సమస్యలపై తగిన చర్యలు తీసుకుంటామని



హామీ ఇచ్చారు. నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సంక్షేమమే తన ప్రధాన లక్ష్యమని నిరంతరం కుత్బుల్లాపూర్ ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటూ



వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.

# కృష్ణంరాజు జయంతి సందర్భంగా మధిరలో ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క ఆధ్వర్యంలో భారీ ఉచిత డయాబెటిస్ వైద్య శిబిరం

తెలంగాణ పత్రిక జనవరి 21 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో

నటులు కృష్ణంరాజు జయంతి సందర్భంగా మధిర పట్టణంలో ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క ఆధ్వర్యంలో షుగర్ (డయాబెటిస్) వ్యాధికి సంబంధించిన ఉచిత వైద్య చికిత్స శిబిరాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణే ప్రధాన లక్ష్యంగా ఈ శిబిరాన్ని ఏర్పాటు చేయగా, పట్టణం తో పాటు పరిసర గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై వైద్య సేవలను పొందారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో అర్హులైన వైద్యులు డయాబెటిస్ వ్యాధిపై అవగాహన కల్పిస్తూ, రక్తంలో చక్కెర స్థాయిలను పరీక్షించి అవసరమైన వైద్య సలహాలు, మందులను ఉచితంగా అందించారు. ముఖ్యంగా పేద, మధ్యతరగతి ప్రజలకు ఈ శిబిరం ఎంతో ఉపయోగకరంగా మారింది. ఈ కార్యక్రమంలో జిల్లా



మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య జిల్లా మహిళా కాంగ్రెస్ నాయకురాలు ధామ స్వరూప, ధనుష్, గోవిందమ్మ, ద్రౌపతి తదితరులు పాల్గొని శిబిరం నిర్వహణలో కీలక పాత్ర పోషించారు. వారి సేవాభావాన్ని ప్రజలు



ప్రశంసించారు. ప్రజల ఆరోగ్యం పట్ల కాంగ్రెస్ పార్టీకి ఉన్న నిబద్ధతకు ఈ వైద్య శిబిరం నిదర్శనమని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ తరహా సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో కూడా కొనసాగాలని స్థానికులు ఆకాంక్షించారు.

# రహదారి భద్రత ...సైకిల్ ర్యాలీ యొక్క ప్రధాన ఉద్దేశ్యం

-పర్యావరణ అనుకూల రవాణా వ్యవస్థను ప్రోత్సహించడం పర్యావరణ హితం.
-హుజురాబాద్ వాహనముల తనిఖీ అధికారి కంచి వేణు

హుజురాబాద్ జనవరి 21 (తెలంగాణ పత్రిక)

జమ్మికుంట కాకతీయ స్కూల్ లో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం సందర్భంగా వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా రహదారి భద్రత నియమాలు పాటించాలని మోటర్ వెహికల్? ఇన్?స్పెక్టర్? కంచి వేణు అన్నారు. వాహనదారులకు రహదారి భద్రత నియమాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనం నడిపే ప్రతి ఒక్కరూ హెల్మెట్? ధరించాలని, వాహనాల నడిపే ప్రతి ఒక్కరూ అన్ని ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండి మద్యం సేవించకుండా రహదారి భద్రతా నియమాలు పాటించి వాహనాలు నడపాలని సూచిం చారు. ఈ సందర్భంగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కంచి వేణు మాట్లాడుతూ నిర్వహించే సైకిల్ ర్యాలీ యొక్క ప్రధాన ఉద్దేశ్యం పర్యావరణ అనుకూల రవాణా వ్యవస్థను ప్రోత్సహించడం పర్యావరణ హితం సైక్లింగ్ మరియు ఎలక్ట్రిక్ వాహనాల (ఇవిఎస్) వాడకం ద్వారా కార్బన్ ఉద్గారాలను తగ్గించి, వాయు కాలుష్యాన్ని అరికట్టవచ్చు భవిష్యత్తు తరాల కోసం ఇంధన వనరులను ఆదా చేస్తూ, తక్కువ ఖర్చుతో కూడిన రవాణా మార్గాలను అవలంబించడం దీని లక్ష్యం వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను పాటించడం, హెల్మెట్ ధరించడం మరియు రోడ్లపై పాదచారులకు, సైక్లిస్టులకు ప్రాధాన్యత ఇవ్వడంపై అవగాహన కల్పిస్తారు. ఆరోగ్యం సైక్లింగ్?ను నిత్య జీవితంలో భాగంగా చేసుకోవడం వల్ల శారీరక దృఢత్వం పెరుగుతుంది. జీవనశైలి వ్యాధులు తగ్గుతాయి. హెల్మెట్? ధరించి వాహనం నడుపు తున్న వారిని అభినందించాలన్నారు. వాహనదారులు బయటకు వెళ్లేటప్పుడు, కుటుంబ సభ్యులు తమ కోసం వెయ్యి కళ్లతో ఎదురు చూస్తుంటారన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ప్రమాదాల్లో పెద్ద దిక్కును కోల్పోతే కుటుంబం మొత్తం రోడ్డున పడుతుందన్నారు. కాబట్టి వాహనం నడిపేట ప్పుడు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని సూచిం చారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్? ధరించాలని, కార్లు నడిపేవారు సీటు బెల్టు పెట్టుకోవాలని, అతివేగం అనర్థదాయకమని, మద్యం తాగి వాహనం నడపవద్దని చెప్పారు. ఫోన్లో మాట్లాడుతూ డ్రైవింగ్? చేయొద్దని హెచ్చరించారు. ఈ విషయాలను ప్రతి వాహనదారులు గమనించాలని హుజురాబాద్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కంచి వేణు సూచించారు. రోడ్డు భద్రతా అవగాహన కల్పించడం



సందర్భంగా ప్రజలకు ట్రాఫిక్ నియమాలు, సంకేతాలు, వేగ పరిమితులు, సరైన డ్రైవింగ్ పద్ధతులపై అవగాహన కల్పించడం. హెల్మెట్, సీట్ బెల్ట్ వాడకం, మద్యం సేవించి వాహనం నడపకపోవడం, ఫోన్ వాడకం మానేయడం, ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించడంపై దృష్టి సారించడం. అవగాహన కల్పించడంతో పాటు, హెల్మెట్ ధరించనివారికి జరిమానా విధించడం వంటి కఠిన చర్యలు కూడా తీసుకుంటారు. లక్ష్యాలు రోడ్డు ప్రమాదాలు, మరణాలను తగ్గించడం. ప్రజల్లో రోడ్డు భద్రత పట్ల బాధ్యతాయుతమైన వైఖరిని పెంపొందించడం. సురక్షితమైన రోడ్లు,సమాజం కోసం కృషి చేయడం. ఈ కార్యక్రమంలో కాకతీయ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ మరియు ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు కానిస్టేబుల్ కత్తులు నాగరాజు హోంగార్డ్ బుర్ర సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న కోడెలను సంరక్షించాలి

-పక్కదారి పట్టించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం
-ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్
-అర్హతలు ఉన్న వారికే 103 జతల జీవాల పంపిణీ

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జనవరి 21, తెలంగాణ పత్రిక

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి గోశాలల నుంచి కోడెలను తీసుకువెళ్ళే రైతులు వాటిని సంరక్షించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. వేములవాడ పట్టణంలోని తిప్పాపూర్ లోని శ్రీ రాజరాజేశ్వర స్వామి గోశాలలో అర్హులైన రైతులకు బుధవారం 103 జతల కోడెలను ఉచితంగా పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించగా, ముఖ్య అతిథిగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై రైతులకు అందజేశారు. వ్యవసాయ భూమి ఉందా? ఇప్పటికే పశువులు ఉన్నాయా అని పలువురు రైతులను ఇంచార్జి కలెక్టర్ ఆరా తీశారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్



మాట్లాడారు. కోడెల కోసం ప్రకటన జారీ చేశామని, ఆన్లైన్లో దరఖాస్తులు ఆహ్వానించామని తెలిపారు. గత, ప్రస్తుత ఆన్లైన్ దరఖాస్తులు మొత్తం 238 ఉన్నాయని వెల్లడించారు. రెవెన్యూ, వ్యవసాయ, పశు సంవర్ధక, ఆలయ అధికారులు దరఖాస్తులు క్షుణ్ణంగా పరిశీలించామని తెలిపారు. ఆన్లైన్ లో అన్ని పత్రాలతో దరఖాస్తు చేసుకున్న రైతుల వివరాలు మరోసారి తనిఖీ చేసిన తరువాతే కోడెలను పంపిణీ చేశామని తెలిపారు. రైతులకు తిప్పాపూర్ గోశాలలోని శ్రీ రాజరాజేశ్వరస్వామి వారి కోడెలను రాజన్న ప్రసాదంగా పంపిణీ చేస్తున్నామని తెలిపారు. వాటికి గడ్డి, దాణా అందజేస్తూ సంరక్షించాలని సూచించారు. పంపిణీ చేసిన కోడెలను వ్యవసాయ, పశు సంవర్ధక శాఖ అధికారులతో తనిఖీ చేయిస్తామని స్పష్టం చేశారు. కోడెలను పక్కదారి పట్టించి ఇతర అవసరాలకు ఉపయోగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, ఆలయ ఈఓ రమాదేవి, వేములవాడ ఆర్డీఓ రాధాభాయ్, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, తహసీల్దార్ విజయ ప్రకాష్ రావు, గోశాల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలను జయప్రదం చేయాలి

బీ ఆర్ ఎస్ ఎల్పీ విప్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, జనవరి 21:



జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని జగద్గిరిగుట్టపై కొలువైన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం 55వ వార్షిక బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను బీ ఆర్ ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈనెల 22 నుంచి మూడు రోజుల పాటు వైభవంగా నిర్వహించనున్న శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను జయప్రదం చేయడంతో పాటు స్వామివారి కృపాకటాక్షాలు పొందాలని కోరారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈనెల 23న నిర్వహించనున్న శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవానికి కూడా భక్తులు పెద్ద ఎత్తున హాజరై స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, దేవస్థానం చైర్మన్ నరేందర్ రెడ్డి, మాజీ చైర్మన్ వేణు యాదవ్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, పుప్పాల భాస్కర్, పోలే శ్రీకాంత్, దేవాలయ కమిటీ డైరెక్టర్లు వేణు గౌడ్, రవీందర్, సంజీవ్ రెడ్డి, బుచ్చిరెడ్డి, రాజు, మహిళా నాయకురాలు ఇందిరాగౌడ్, సీనియర్ నాయకులు విఠల్, దాసు, మల్లేష్ గౌడ్, జైహింద్, రాజు, పాపులు గౌడ్, అంజయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# కూన శ్రీశైలం గౌడ్ ద్వారా కావలి సంజీవకు ఎల?సీ అందజేత...

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, జనవరి 21:



కావలి సంజీవ అనారోగ్యంతో పంజాగుట్ట నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా, ఆయన వైద్య చికిత్స నిమిత్తం ప్రభుత్వం తరపున రూ.2 లక్షల 50 వేల విలువైన ఎల?సీని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ అందజేశారు. రెండు రోజుల క్రితం కావలి సంజీవ కుటుంబ సభ్యులు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్?ను కలిసి వైద్య ఖర్చుల కోసం ఆర్థిక సహాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆయన వెంటనే స్పందించి ఇంచార్జ్ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు దృష్టికి విషయం తీసుకెళ్లి రూ.2 లక్షల 50 వేలు ఎల?సీ మంజూరుకు చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ అనారోగ్య కారణాలతో ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న పేద ప్రజలకు ప్రభుత్వం వైద్య సేవల కోసం ఆర్థిక సహాయం అందిస్తోందని, అర్హులు ఈ సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మాజీ సర్పంచ్ జిమ్మీ దేవేందర్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ జయరాం, నిజాంపేట్ మాజీ కార్పొరేటర్ ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి, కూన రాఘవేంద్ర గౌడ్, చౌడ శ్రీనివాస్, మోటే శ్రీనివాస్ యాదవ్, నాగిళ్ల శ్రీనివాస్, రమేష్ మంజూల్కర్, నర్సింగరావు, కృష్ణ యాదవ్, జిమ్ వేణు, దుగ్యాల ప్రసాద్, ఉలిపిశ్యాం, గుమస్తా మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణ సంకటగా మారిన, క్వారీ బండ గ్రెనేట్ లారీలు

-సమయపాలన లేకుండా నడుస్తున్న , క్వారీ బండ గ్రెనేట్ లారీలు
-పట్టించుకోని ఉమ్మడి జిల్లా కలెక్టర్, మరియు మైనింగ్ అధికార యంత్రాంగం



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జనవరి 21, తెలంగాణ పత్రిక

ఉమ్మడి కరీంనగర్ జిల్లావ్యాప్తంగా గ్రెనేట్ లారీలు ఇష్టానుసారంగా సమయపాలన లేకుండా గ్రెనేట్, బండ లోడ్ తో రోడ్ల మీదికి వచ్చేసరికి ప్రజలు భయభ్రాంతులకుగురైవుతున్నారు. గ్రెనేట్, బండ లారీలు రాత్రి 9:00 నుంచి, ఉదయం ఏడు గంటల వరకే రోడ్లమీద నడిచే విధంగా మైనింగ్ అధికారులు దృష్టి పెట్టి తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. నిత్యం మెయిన్ రోడ్లమీద జన సంచారం తిరిగే జనవాసాల మధ్య నుంచి గ్రెనేట్ క్వారీ,బండ లారీలు నడవడం వల్ల ఎప్పుడు ఏం జరుగుతుందోనని భయాందోళనకు ప్రజల గురవుతున్నారు. క్వారీ యజమాన్యం నియమ నిబంధనలు పాటించకుండా ఉండడంవల్ల బండలోడుతో వెళ్తున్న లారీల వల్ల దుమ్ము , ధూళితో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అయినా కూడా అధికార యంత్రాంగం చూసి చూడనట్లు వ్యవహరిస్తుంది. ఇప్పటికైనా మైనింగ్ అధికారులు ప్రమాదాలు జరగకముందే,మేల్కొని క్వారీ గ్రానైట్ లారీలకు సమయపాలనంగా నడిచే విధంగా చర్యలు తీసుకోవాలని బోయిన్ పల్లి మండల సిపిఎం పార్టీ కన్వీనర్ గురిజల శ్రీధర్ పత్రిక ముఖంగా అధికార యంత్రంగానికివిజ్ఞప్తి చేశారు.

## బి.ఆర్.ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ని మర్యాదపూర్వకంగా కలిసిన తాటి వెంకటేశ్వర్లు

**అశ్వరావుపేట ఆర్ సి, జనవరి 21, తెలంగాణ పత్రిక.**



హైదరాబాద్ నందినగర్?లోని ఆయన నివాసంలో మాజీ మంత్రివర్యులు, బీఆర?స్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ని బూర్గంపహాడ్––అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ తొలి ట్రైకార్ చైర్మన్, బీఆర?స్ పార్టీ రాష్ట్ర నాయకులు తాటి వెంకటేశ్వర్లు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తాటి వెంకటేశ్వర్లు తన కుమారుడు తాటి రవికుమార్ తో కలిసి కేటీఆర్ కి సీతారామచంద్ర స్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు. అనంతరం అశ్వారావుపేట మున్సిపాలిటీ ఎన్నికలపై ఇరువురి మధ్య కొద్దిసేపు చర్చ జరిగింది. మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారానికి అశ్వారావుపేటకు రావాలని కేటీఆర్ ని తాటి వెంకటేశ్వర్లు కోరారు. అలాగే అశ్వారావుపేట మున్సిపాలిటీ ఎన్నికల ఇన్?చార్జిగా ఒక రాష్ట్రస్థాయి నాయకుడిని నియమించాలని కేటీఆర్ కి విజ్ఞప్తి చేశారు. దీనికి స్పందించిన కేటీఆర్ , పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా పనిచేసి అశ్వారావుపేట మున్సిపాలిటీని కైవసం చేసుకోవాలని తాటి వెంకటేశ్వర్లు కి సూచించారు. ఈ భేటీ బీఆర?స్ పార్టీలో కొత్త ఉత్సాహాన్ని నింపిందని పార్టీ వర్గాలు పేర్కొన్నాయి.

## అంబేద్కర్ విగ్రహం వద్ద లైటింగ్ ఏర్పాటు

### –సర్పంచ్ రుక్మిణికి అంబేద్కర్ యూత్ ధన్యవాదాలు

**అశ్వరావుపేట ఆర్ సి, జనవరి 21, తెలంగాణ పత్రిక.**



చంద్రుగొండ మండల కేంద్రంలోని ప్రధాన సెంటర్?లో ఉన్న డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద వెలుతురు లేక చీకటి కారణంగా ఇబ్బందులు ఎదురవుతున్నాయని అంబేద్కర్ యూత్ సభ్యులు చంద్రుగొండ గ్రామ సర్పంచ్ ఇస్లావత్ రుక్మిణి కి తెలియజేశారు. ఈ విషయాన్ని వెంటనే గమనించిన సర్పంచ్ ఇస్లావత్ రుక్మిణి స్పందించి, పంచాయతీ కార్యదర్శితో మాట్లాడి అంబేద్కర్ విగ్రహం వద్ద అవసరమైన లైటింగ్ ఏర్పాట్లు చేయించారు. దీంతో ఆ ప్రాంతంలో వెలుతురు సమస్య తొలగిపోయి ప్రజలకు సౌకర్యంగా మారింది. ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం (అంబేద్కర్ యూత్) తరపున సర్పంచ్ ఇస్లావత్ రుక్మిణి కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ప్రజా సమస్యలపై వెంటనే స్పందించి పరిష్కారం చూపిన సర్పంచ్ చర్యను వారు అభినందించారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరినవారు ప్రజాభివృద్ధికి, పార్టీ బలోపేతానికి కృషి చేయాలి : ఎమ్మెల్యే జారె



**అశ్వరావుపేట ఆర్ సి, జనవరి 21, తెలంగాణ పత్రిక.**

అశ్వారావుపేట నియోజకవర్గం,దఅశ్వారావుపేట మండల కేంద్రంలో మున్నూరు కాపు సంఘం టౌన్ అధ్యక్షులు చిన్నంశెట్టి పవన్ మరియు చిన్నంశెట్టి శ్రీను ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఆధ్వర్యంలో, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమక్షంలో అధికారికంగా కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ వారికి మూడు రంగుల కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలకు ఆకర్షితులై నాయకులు పార్టీలో చేరడం శుభ పరిణామమని శాసనసభ్యులు అన్నారు. గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులు ప్రజలతో మమేకమై పనిచేసి, పార్టీని మరింత బలోపేతం చేయాలని ఆయన సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జూపల్లి రమేష్ నియోజకవర్గ నాయకులు, తుమ్మ రాంబాబు అశ్వరావుపేట మండల అధ్యక్షుడు, ఆత్మ కమిటీ చైర్మన్ సంకవల్లి వీరభద్రరావు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## సదాశివపేటలో ఘనంగా నిర్వహించిన మార్కండేయ స్వామి జయంతోత్సవ పేట వేడుకలు

**సదాశివపేట జనవరి 20 (తెలంగాణ పత్రిక)**

సదాశివపేట పట్టణంలోని శ్రీ ఈశ్వర మార్కండేయ స్వామి దేవస్థానం నందు నెలకొనియున్న శ్రీ మార్కండేయ స్వామి జయంతోత్సవ వేడుకలు ఆలయ కమిటి చైర్మన్ వెంకన్న బాబు (లడ్డు) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా 12వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి పులిమామిడి మమత పాల్గొని మార్కండేయ స్వామికి ప్రతేక అర్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఉదయాన్నే 5:00 గంటలకు స్వామి వారికి మేలుకొలుపు,అభిషేకం, ప్రతేక అలంకరణ నిర్వహించారు. తదుపరి భక్తులందరి సమక్షంలో శ్రీ మార్కండేయ స్వామికి తొట్టెల కార్యక్రమాన్ని నిర్వహించి నామకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అదేవిధంగా నాలుగు గల్లీల నుండి కళశాల ఊరేగింపు నిర్వహించి మార్కండేయునికి సమర్పించారు.దైవజ్ఞ సమానులు శ్రీశ్రీశ్రీ శ్రీనివాస శర్మ గారిచే శ్రీ మార్కండేయ చరిత్ర పురాణం నిర్వహించారు. తదుపరి భక్తులందరికి అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. సాయంకాలం మహిళలందరికి ముగ్గుల పోటీలను నిర్వహించి ప్రథమ, ద్వితీయ బహుమతులను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అందజేశారు. ఇట్టి కార్యక్రమంలో ఆలయకమిటీ డైరెక్టర్లు పి. మాణిక్యం, మాలె అనిత, మాదాసు రామ క్రిష్ణ,



నాయకులు సీడీసీ చైర్మన్ గడీల రాంరెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, మండల అధ్యక్షులు చాట్ల సిద్దన్న, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిర్రు, మాజీ కౌన్సిలర్స్ పిల్లోడి విశ్వనాథం, రాయిపాడ్ రమేష్, శంకర్ గౌడ్, నాగరాజ్ గౌడ్ కార్యకర్తలు కొంగరి ప్రభు,నెల్లి క్రిష్ణ, నాగారం పెంటయ్య, చిల్వేరి వెంకన్న, మ్యాకల జనార్ధన్, సంగన్న, బాగప్ప, రుమాండ్ల జగదీష్, శ్రీరామ్ శ్రీశైలం, సంకూరి శివ,పండల జగన్నాథం, చీకుర్తి అంబయ్య, పండల జగదీశ్వర్ పంతులు, మరియు పి. యం. ఆర్ యువసేన నాయకులు తాలెల్మ రాము, నరేష్, అఖిల్, అనిల్, సోమ శంకర్ మొదలగు వారు పాల్గొన్నారు.

## గ్రామ గ్రామాన సంబురంగా మొదలైన సమ్మక్క- సారలమ్మ ల ఎత్తు బంగారాలు

### –యాటపోతులతో వనదేవతలకు మొక్కులు..

**వీణవంక ప్రతినిధి, జనవరి 21 ( తెలంగాణ పత్రిక).**

తెలంగాణలో రెండేళ్ల ఒక్కసారి జరిగే జానపద గిరిజన వన జాతర మహోత్సవాలు జనవరి 28, 29, 30 తేదీలలో అంగరంగ వైభవంగా మేడారంతో పాటుగా, వనదేవతల జాతర మహోత్సవాలు తెలంగాణ అంతట ఘనంగా జరగనున్నాయి. మినీ మేడారంగా ప్రసిద్ధిగాంచిన వీణవంక సమ్మక్క –సారలమ్మ జాతర మహా అద్భుత ఘట్టం గ్రామస్తుల సహకారంతో ప్రతి ఏటా జరిగినట్లుగా, మహా కుంభమేళను తలపించేలా, భక్తుల ఆగమనంతో, సమ్మక్క– సారమ్మ ఆగమనం భక్తి పరవశంతో, శివసత్తుల పూనకాలతో, ఒగ్గుడోల సప్పుల మధ్య కోయ పూజారుల సమక్షంలో అంగరంగ వైభవంగా వనదేవతల జాతర మహా అద్భుతంగా జరగనుంది. సమ్మక్క –సారలమ్మ జాతరను పురస్కరించుకొని,



అమ్మవార్లకు బుధవారం రోజున గృహాలలో సమ్మక్క–సారలమ్మను అలంకరించుకొని, కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారమైన, సమ్మక్క– సారలమ్మలకు కుటుంబ సమేతంగా ఎత్తు( బంగారం)బెల్లాలను,యాటపోతు( గొర్రెలు, మేకలు)లను బలిస్తూ, మద్యం సమర్పిస్తూ, టెంకాయలు కొడుతూ, వనదేవతల మొక్కులను చెల్లించుకున్నారు. గ్రామాలలో తొలి వారం



బుధవారం రోజున పండుగ వాతావరణం నెలకొంది. కుటుంబ సమేతంగా అమ్మవార్ల మొక్కుల్లో చెల్లించుకునేందుకు, నూతన వస్త్రాలు ధరించి, దీప, దూప నైవేద్యాలు అమ్మవారు సమర్పించి, నూతన వస్త్రాలు అమ్మ వాళ్లకు సమర్పించి, యాటపోతులను సమర్పించి కుటుంబ సమేతంగా,ఎత్తు బెల్లాలను సమర్పించి, చుట్టుపక్కల భక్తులకు పంచి పెడుతూ,అమ్మవారు వేడుకంటూ సంతోష సంబరాలతో గడిపారు.

## ఖమ్మం జర్నలిస్టులకు కేటాయించిన భూమికి సుప్రీం కోర్టు తీర్పు వర్తించదు

### –మీడియా అకాడమీ చైర్మన్

**తెలంగాణ పత్రిక జనవరి 21 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో**

ఖమ్మం జిల్లాలో జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం గత ప్రభుత్వం ప్రత్యేక జీవో, క్యాబినెట్ ఆమోదంతో కేటాయించిన 23.02 ఎకరాల భూమికి సుప్రీంకోర్టు తీర్పు వర్తించదని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. టిడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు టి. సంతోష్ చక్రవర్తి ఆధ్వర్యంలో జిల్లా కమిటీ సమర్పించిన వినతిపత్రానికి స్పందిస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.సీపీఐ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా ఖమ్మం నగరంలోని స్థానిక ఎస్.ఆర్. గార్డెన్?లో జర్నలిస్టుల బృందాన్ని కలిసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్య స్థానిక మంత్రుల స్థాయిలోనే పరిష్కారమయ్యే అంశమని, ఇందుకు తన పూర్తి సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు విలాసం కాదని, జీవన భద్రతకు సంబంధించిన మౌలిక



అవసరమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు టి.ఎస్. చక్రవర్తి మాట్లాడుతూ, 23.02 ఎకరాల భూమిపై సుప్రీంకోర్టు తీర్పు వర్తిస్తుందన్న అయోమయం మీడియా అకాడమీ చైర్మన్ వ్యాఖ్యలతో పూర్తిగా తొలగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు కాలయాపన లేకుండా భూమిని జర్నలిస్టులకు అప్పగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నానబాల రామకృష్ణ, జిల్లా కోశాధికారి అర్వపల్లి నగేష్, (టీబీజేఏ) జిల్లా అధ్యక్షులు వందనపు



సామ్రాట్ గుప్తా, వీడియో జర్నలిస్ట్ అధ్యక్షులు ఉపేందర్, జిల్లా సంయుక్త కార్యదర్శి కుంభం రవి కుమార్ , పట్టణ అధ్యక్షులు గేంటెల కుమార్, కార్యదర్శి నాయిని స్వాతి, ఎలెక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్షుడు ఎలుగోటి వెంకట్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంతోటి శ్రీనివాస్, కార్యదర్శి మల్లెల శిల్ప, సభ్యులు చిన్నంశెట్టి రాంబాబు, కరాటే వేణు, కొండలరావు, జగదీష్, మధు, కందరబోయిన నాగకృష్ణ, శ్రీధర్, సొందుమియా, కిరణ్, పొదిలపు సంతోష్ కుమార్, రాకేష్, వేములకొండ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేట మూడవ వార్డు కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ కౌన్సిలర్ అభ్యర్థి గా తన అభ్యర్థిత్వాన్ని ఏఐసీసీ సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి కి మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనా రెడ్డి కి సమర్పించిన యువ నాయకుడు పడిదల శంకర్

**తెలంగాణ పత్రిక ,సూర్యాపేట జనవరి 21**

సూర్యాపేట 3 వ వార్డ్ అభివృద్ధి కోసం కౌన్సిలర్ అభ్యర్థిగా బరిలోకి దిగుతున్న పడిదల శంకర్ అను నేను ఏఐసీసీ సభ్యులు యువనేత రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి గారిని ఆదర్శంగా తీసుకొని ప్రత్యక్ష రాజకీయాల్లో ప్రజలకు చేరువయి సమాజ సేవ చేయడానికి ఉపయోగపడే విధంగా రేపు జరగబోవు మున్సిపల్ కౌన్సిలర్ అభ్యర్థిగా మూడో వార్డు నుండి పోటీ చేయుటకు నాయొక్క అభ్యర్థిత్వాన్ని పరిశీలించాలని రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి గారిని మార్కెట్ చైర్మన్ కొప్పుల వేనా రెడ్డి గారిని కలిసి నా యొక్క అభ్యర్థిత్వాన్ని పరిశీలనకు సమర్పించాను. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి పరిపాలన , పథకాలు ప్రజలకు చేరువైన విధానం మొదలగు అంశాలు ప్రజల్లోకి తీసుకుపోయే విధంగా కృషి చేస్తాను. రాజకీయం అంటే డబ్బు సంపాదించుకోవడం కాదు విలువలతో కూడిన సమాజ సేవ చేయటం అని తెలిపిన స్వర్గీయ రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి గారి ఆశీస్సులతో ఉన్నత విద్యావంతుడైన నేను గతంలో ఎన్నో సోషల్ అవేర్నెస్ కార్యక్రమాల్లో పాల్గొని, ఆదర్శ భావాలతో నా వార్డుల్లో కూడా చాలా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. నా వార్డు యొక్క యువత ప్రజల ఆశీస్సులు కోరిక మేరకు ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావాలని బడుగు బలహీన వర్గాల ప్రాంతంగా ఉన్న మూడో వార్డుని అభివృద్ధి పథంలో నడిపించడానికి అందరి సలహాలు సూచనలు పాటిస్తూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, జ్యోతిబావ్ పూలే వంటి వారి యొక్క విధి విధానాలను ఆదర్శ భావాలను అనుసరిస్తూ వార్డ్ యొక్క అభివృద్ధినియొక్క చేస్తానని తెలుపుతున్నాను.




## మార్కండేయ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే వివేకానంద్

**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, జనవరి 21:**

జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని జగద్గిరిగుట్ట కొండపై గల శివ మార్కండేయ స్వామి దేవాలయంలో నిర్వహించిన మార్కండేయ జయంతి వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. దేవాలయ ముఖ్య సలహాదారులు, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్ ఆహ్వానం మేరకు బిఆర?స్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై స్వామి మార్కండేయుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అచంచలమైన విశ్వాసం, ధైర్యం, ధర్మనిష్ఠతో యమునికే ఎదురు నిలిచి అమరత్వాన్ని పొందిన ఆదర్శ పురుషుడు మార్కండేయుడని కొనియాడారు. స్వామివారి కృపాకటాక్షాలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, దేవాలయ కమిటీ సభ్యులు బేతి గోపాల్, ఎర్వ శంకరయ్య, జనార్ధన్, దత్తాత్రేయ, ప్రభాకర్, ప్రవీణ్, రమేష్, రవి, రాములు, రాజు, రాము, మహేష్, దత్తు, ఎల్లయ్య, రాజకుమార్, మహిళా నాయకురాలు ఇందిరాగౌడ్, సీనియర్ నాయకులు విఠల్, దాసు, మల్లేష్ గౌడ్, జైహింద్, రాజు, పాపులు గౌడ్, అంజయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# కోటగిరిలో ఘనంగా 13వ. రామాలయ వార్షికోత్సవం

**-ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి.**

కోటగిరి తెలంగాణ పత్రిక జనవరి 21.

కోటగిరి మండల కేంద్రంలో మిర్జాపూర్ క్యాంప్ రామాలయ 13వ. వార్షికోత్సవం ఆలయ కమిటీ అధ్యక్షులు దమ్మాలపాటి చౌదరి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వార్షికోత్సవానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు పోచారం శ్రీనివాస్ రెడ్డి స్థానిక సర్పంచ్ బర్ల మధుకర్ పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా పోచారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.... సీతారాముల ఆలయాలు అనేకంగా ఉన్నాయన్నారు సీతారాముల ఆలయాలు త్యాగానికి ప్రతిరూపమని కొనియాడారు. రామరాజ్యాన్ని ప్రజలకు అందించడమే లక్ష్యం అన్నారు. ధర్మాన్ని న్యాయాన్ని కాపాడే విధంగా మచ్చ రాకుండా ఆలయాలను నిర్మించుకొని ప్రత్యేక పూజలు చేయడం మన హిందువుల సంప్రదాయం అని అన్నారు. బాన్సువాడ నియోజకవర్గంలో ఆలయాలు అనేకంగా ఉన్నాయని గుర్తు చేశారు గతంలో మహారాజులు చెరువులు గుడిలను పాఠశాలలను నిర్మాణాలను చేపట్టడం జరిగిందన్నారు. ఆలయల కొరకు ఎండోమెంట్ నిధుల ద్వారా ఇతరఇతర నిధుల ద్వారా హనుమాన్ సాయిబాబా అయ్యప్ప వెంకటేశ్వర స్వామి దుర్గామాత శివాలయాలు సీతారాములు ఆలయాలు నిర్మాణాలను చేపట్టడం జరిగిందన్నారు. అన్ని మతాలు వారు సామరక్షంగా ఉంటూ దైవభక్తిని పాటిస్తూ సన్మార్గంలో నడవాలని సూచించారు. ముస్లింల కొరకు దర్గాలను ఈద్గాలను మసీదులను నిర్మాణాలు చేపట్టారన్నారు. కులాలు మతాలు వేరైనా ఆచారాలు వేరైనా భగవంతుని సమానంగా భావిస్తూ ప్రార్థనస్తుంటారన్నారు. ధూప దీప నైవేద్యాన్ని కింద ఆలయాల పురోహితులకు వేతనాలు అందించడం జరిగిందన్నారు. బాన్సువాడలోని మార్కండేయ జయంతి సందర్భంగా సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి మహాఅన్నదాన కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బర్ల మధుకర్ మాజీ జెడ్పిటిసి శంకర్ పటేల్ మాజీ సహకార సంఘ అధ్యక్షులు కూచి సిద్ధ హంగార్గ మాజీ సర్పంచ్ ఏజాజ్ ఖాన్ రామాలయ కమిటీ అధ్యక్షులుదమ్మాలపాటి చౌదరి కార్యదర్శి శివ శ్రీధర్ ఉదయభాస్కర్ వేములపల్లి ఆనంద్ రాము శ్యామ్ రూప పార్వతీ వెంకటరమణ శ్రీలక్ష్మి లక్ష్మి సుజాత రమ స్థానిక నాయకులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



# పెగడపల్లికి జూనియర్ కాలేజీ మంజూరు చేయాలి

**-డిప్యూటీ సీఎంకు మాజీ జెడ్పిటిసి తాటిపర్తి శోభారాణి వినతి.**

పెగడపల్లి మండలం (తెలంగాణ పత్రిక) జనవరి 21

జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల కేంద్రానికి ప్రభుత్వ జూనియర్ కాలేజీ మంజూరు చేయాలనీ మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ జెడ్పిటిసి తాటిపర్తి శోభారాణి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క ను కోరారు. ధర్మపురిలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన కోసం రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆహ్వానం మేరకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను కలిసిన శోభారాణి ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. పెగడపల్లి మండలంలో వివిధ పాఠశాలల్లో చదివి పదవతరగతి పాసైన విద్యార్థులు ఇంటర్మిడియేట్ చదవడానికి జగిత్యాల, మల్యాల ప్రాంతాలకు వెళ్లి చదువుకోవడం ఇబ్బందిగా ఉన్నదని, వారి ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని వచ్చే విద్యాసంవత్సరంలో జూనియర్ కాలేజీ మంజూరు చేయాలనీ డిప్యూటీ సీఎం కు మంత్రి లక్ష్మణ్ కుమార్ సమక్షంలో శోభారాణి విజ్ఞప్తి చేశారు. అలాగే కష్టకాలంలో, అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ, పార్టీ పటిష్టతకు పాటుపడుతున్న సీనియర్ మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లకు ప్రభుత్వ నామినేటెడ్ పదవులతో ప్రాధాన్యత ఇవ్వాలని శోభారాణి డిప్యూటీ సీఎం కు వినతిపత్రం అందజేశారు. తాను పెగడపల్లి జెడ్పిటిసిగా, బతికేపల్లి సర్పంచ్ గా, నా భర్త కరుణాకర్ రెడ్డి బతికేపల్లి సర్పంచ్, పెగడపల్లి ఎంపిపిగా పనిచేసి అభివృద్దే ధ్యేయంగా పనిచేయడమే కాకుండా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేశామని, నాలాగా మహిళలు ఎందరో పార్టీ కోసం కష్టపడుతున్నారని వారికి నామినేటెడ్ పదవులతో భర్తీ చేసి తగిన గుర్తింపునివ్వాలని భట్టివిక్రమార్కకు వివరించారు. ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికలతో పాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకోసం పాటుపడుతున్నామని ఈసారి నాలాంటి మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లకు అవకాశం కల్పించాలని డిప్యూటీ సీఎం కోరగా ఆయన సానుకూలంగా స్పందించారాని శోభారాణి తెలిపారు.



# ఆపదలో ఆపద్బాంధవులు..
# సాటిలేని సేవకులు మేడారం మహా జాతర లో అంబులెన్స్ సిబ్బంది

**-అధికారుల,భక్తుల ప్రశంశలు అందుకుంటున్న సిబ్బంది,యాజమాన్య సంస్థ.**

ఏటూరునాగారం, ఐటిడిఎ (ములుగు) మేడారం జనవరి 21 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:

ఎటుచూసిన జనమే,కంటికి కానరాని వన ప్రదేశం,ఇసుకపోస్తే రాలనంత జన సమూహం,ఎక్కడ చూసినా సమ్మక్క,సారక్క తల్లుల ఘోషన, బెల్లం, ఎదుర్కొల్ల మొక్కులు,మేకపోతుల కోర్కెలు,కోరిన మొక్కు కొంగు బంగారంగా రాష్ట్ర ప్రతి ఇంటి ఇలా వేల్పు శ్రీ మేడారం సమ్మక్క,సారక్క మహా జాతర తెలంగాణ కుంభమేళా ,ముందస్తు మొక్కులు ఇంకా వారం రోజులే గడువు వనదేవతల దర్శనాలకు లక్షల సంఖ్యలో తరలివస్తున్న భక్తులు అశేష భక్త జనాలకు అడుగడుగున అత్యవసర సేవలకు ఆపద్భాందవులుగా అంబులెన్స్ సేవకులు,ఉపకారీ ఉపయోగకులు మేడారం స్పెషల్ ఆపరేషన్ 108 సిబ్బంది పైలట్లు,టెక్నీషియన్లు కలుషిత వాతావరణం,నీరు ఒక పక్క చలి,మరోపక్క జంపన్న వాగు చలినీటి స్నానాలు సిద్దిపేట జిల్లా,హుస్నాబాద్ పట్టణ కేంద్రానికి చెందిన ఓ కుటుంబం నిన్న తల్లుల దర్శనానికి వచ్చి ఈ రోజు ఉదయాన్నే మరోసారి జంపన్న వాగు స్నానాలు చేసి వంటవార్పు



మొదలుపెట్టే క్రమంలో 11 సంవత్సరాల బాలిక తాడురీ శ్రావ్య కి హఠాత్తుగా షుగర్ లెవెల్ తగ్గి ఉన్నట్టుంది సొమ్మొల్లిపడిపోయింది వెంటనే గమనించిన కుటుంబ సభ్యులు అక్కడే విధుల్లో ఉన్న అంబులెన్స్ కి సంచారం ఇవ్వగా విషయం తెలుసుకున్న సిబ్బంది బాలికకు పరీక్షించి బీపీ,షుగర్ లెవెల్ చెక్ చెయ్యగా అతి తక్కువ బీపీ,షుగర్ లెవెల్ తగ్గి నీరసంగా పడిపోయి ఉన్న బాలికకు అంబులెన్స్ ఈఏంటి టెక్నీషియన్ ఎంతో చాక చక్యంగ వ్యవహరించి ప్రథమ చికిత్స అందించి, కావలసిన సూదులు,మందులు,గ్లూకోసులు,అందించి బాలికను సాధారణ స్థితికి తీసుకొచ్చారు,అప్పటికే బిడ్డకు ఏమైందో అని కన్నీరు, మున్నీరుగా ఉన్న తల్లి



దండ్రుల కళ్ళల్లో ఆనందం కనిపించింది. అనంతరం బాలికకు ప్రథమ చికిత్స అందిస్తూ మేడారం మెడికల్ క్యాంప్ లో చేర్పించడం జరిగింది. ప్రాణ పాయ స్థితిలో బిడ్డకు ప్రాణం పోసిన అంబులెన్స్ సిబ్బందికి జంపన్న వాగు వద్ద విధులు నిర్వహిస్తున్న వివిధ శాఖలకు సంబంధించి అధికారులు,లక్షల మంది భక్తులు ఆనందం వ్యక్తం చేసి శభాస్ అంబులెన్స్ సేవలు అని కొనియాడారు.

# వెలిచాల సమక్షంలో కాంగ్రెస్ లో చేరిన తిప్పారపు శ్రీనివాస్

కరీంనగర్ టౌన్,జనవరి21(తెలంగాణ పత్రిక)ఐ

కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు సమక్షంలో బుధవారం సామాజిక కార్యకర్త 12 వ డివిజన్ కు చెందిన నాయకుడు తిప్పారపు శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. తిప్పారపు శ్రీనివాస్ గతంలో బీఆర?స్ బిజెపి పార్టీలో పని చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ కు రాజేందర్ రావు కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. రాజేందర్ రావు మాట్లాడుతూ స్వచ్ఛంద కార్యక్రమాలతో సామాజిక సేవ చేస్తూ ప్రజలకు అండగా నిలుస్తున్న తిప్పారపు శ్రీనివాసు కాంగ్రెస్ పార్టీలో చేరడం అభినందనీయ మని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో పెద్ద ఎత్తున నాయకులు చేరుతున్నారని పేర్కొన్నారు. కార్పొరేషన్ ఎన్నికల్లో అఖండ విజయం సాధించి నగరపాలక సంస్థ పై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని చెప్పారు. ప్రజలంతా రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం తోనే కరీంనగర్ అభివృద్ధి సాధ్యమవుతుందని రాజేంద్రరావు పేర్కొన్నారు. కరీంనగర్ అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని



అందుకోసమే కాంగ్రెస్ పార్టీలో రాజేందర్ రావ్ ఆధ్వర్యంలో చేరానని తిప్పారపు శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తాళ్లపల్లి మహేష్, రుద్రాక్ష కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జహీరాబాద్ లో ట్రాఫిక్ అవగాహన సదస్సులో పాల్గొన్న శంషుద్దీన్ పూర్ సర్పంచ్, ఉప సర్పంచ్




తెలంగాణ దినపత్రిక మండల్: జనవరి:21న్యూస్:-

జహీరాబాద్ లో ట్రాఫిక్ నిబంధనల గురించి నియమాల గురించి పెద్ద ఎత్తున కార్యక్రమాన్ని పోలీసు నిర్వాహకవర్గం సదస్సును నిర్వహించడం జరిగింది. ప్రజలు ట్రాఫిక్ ఆంక్షలు తప్పకుండా పాటించాలని రోడ్డు భద్రత విషయాలను తప్పకుండా ప్రజలు పాటించాలని రోడ్డు ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు చేపడతామని పోలీస్ ట్రాఫిక్ శాఖ తగిన చర్యలు తీసుకుంటుందని. అందరూ జాగ్రత్త ఉండాలని రోడ్డు భద్రత గురించి ఈ సదస్సులో సంగారెడ్డి ఎస్పీ, పోలీస్ శాఖ ప్రజలకు తెలపడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో అనేక గ్రామాల నుండి నాయకులు ప్రజలు మరియు సంగారెడ్డి ఎస్పీ గారు పాల్గొనడం జరిగింది.

## భిక్కనూరులో వసంత పంచమి సందర్భంగా సామూహిక అక్షరాభ్యాస మహోత్సవం




భిక్కనూరు,జనవరి 21 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)

భిక్కనూరు పట్టణ కేంద్రంలో శ్రీ సరస్వతి విద్యా మందిర్ పాఠశాల ఇంగ్లీష్ మీడియంలో వసంత పంచమి పంచాంగ పర్వదినం సందర్భంగా మహోత్సవ కార్యక్రమానికి పట్టణ,పరిసర గ్రామాల ప్రజలు,విద్యార్థుల తల్లిదండ్రులు,పాఠశాల శ్రేయోభిలాషులను పాఠశాల ప్రబంధకారిణి కమిటీ ఆహ్వానించింది శుక్రవారం ఉదయం 10:00 గంటలకు ప్రముఖ పురోహితుల పరిచయంలో ఈ కార్యక్రమం జరుగనుంది. విద్యాదేవత శ్రీ సరస్వతీ మాత జన్మదినమైన ఈ పవిత్ర దినాన చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించుకోవడం వల్ల వారిలో గ్రహణశక్తి, జ్ఞాపకశక్తి,ధారణశక్తి పెరుగుతాయని కమిటీ సభ్యులు తెలిపారు. రెండున్నర సంవత్సరాలు పైబడిన పిల్లలను తల్లిదండ్రులు ఉదయం 9:00 గంటలకు పాఠశాలకు తీసుకువచ్చి పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. ఈ క్రమంలో బాసరలోని శ్రీ జ్ఞాన సరస్వతీ అమ్మవారి ఆలయంలో అర్చన చేయించిన కుంకుమ, అమ్మవారి ఫోటోలు చిన్నారులకు అందజేస్తారు. తల్లిదండ్రులు కొబ్బరికాయ,పూలదండ, బియ్యం తీసుకువచ్చి పాల్గొనాలి. పలక-బలపం, పసుపు-కుంకుమ పాఠశాల నుండి ఇస్తారు. ఈ రోజు అడ్మిషన్ తీసుకున్నవారికి అడ్మిషన్ ఫీజు రూపొందదు; కేవలం రిజిస్ట్రేషన్ ఫీజు 51 రూపాయలు మాత్రమే చెల్లించాలి. అదనపు సమాచారం కోసం 9010788942, 9492915354 నంబర్లకు సంప్రదించవచ్చు. తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని చిన్నారుల ఉజ్వల భవిష్యత్తుకు తోడ్పడాలని ప్రబంధకారిణి కమిటీ తెలిపారు.

## రోడ్డు భద్రత అవగాహన సదస్సులో పాల్గొన్న ఉల్గేరా గ్రామ సర్పంచ్, మరియు గ్రామ సిబ్బంది



తెలంగాణ దినపత్రిక రైకోడ్ మండల్ : జనవరి21:న్యూస్ -

జహీరాబాద్ లో పోలీస్ శాఖ నిర్వహించిన రోడ్డు భద్రత సదస్సులో హులగేరా గ్రామం నుండి గ్రామ సర్పంచ్ గొల్ల నర్సింలు, మరియు ఉపసర్పంచ్, వాడు మెంబర్లు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ వారు రోడ్డు భద్రత గురించి, ప్రజలు ప్రయాణం చేసేటప్పుడు పాటించవలసిన విషయాలు. ప్రమాదాలు జరగకుండా ట్రాఫిక్ రూల్స్ ను ప్రజలు పాటిస్తే నివారించవచ్చని ఈ సదస్సులో సంగారెడ్డి ఎస్పీ గారు పోలీస్ శాఖ తెలపడం జరిగిందని తెలంగాణ పత్రికకు సర్పంచ్ గొల్ల నర్సింలు తెలపడం జరిగింది.

## గ్రామ అభివృద్ధి నా ధ్యేయం :వెంకటరెడ్డి

నడిగూడెం,21 జనవరి (తెలంగాణ పత్రిక).



రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకొని గ్రామాన్ని అభివృద్ధి చేయడమే, నా ధ్యేయమని రామాపురం సర్పంచ్ బూతుకూరి వెంకట్ రెడ్డి అన్నారు. రామాపురంలో జరిగిన మొదటి గ్రామ సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడారు. పెండింగ్ లో ఉన్న పనులు పూర్తిచేసి, స్థానిక ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి ,మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి సహకారంతో , అధిక నిధులు తెప్పించి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దటమే నా ధ్యేయమని ఆయన అన్నారు. ఈ సమావేశంలో పంచాయతీ కార్యదర్శి అశోక్ వర్మ, ఏపీవో రవి, ఈసీ సురేష్, టి ఏ సతీష్, ఉపసర్పంచ్ మందులునాగార్జున,గ్రామపంచాయతీవార్డ్ మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.

## గడువు పొడిగింపు

నడిగూడెం జనవరి 21 (తెలంగాణ పత్రిక)

రాష్ట్రంలోని సంక్షేమ గురుకులాల్లో 2026-27 విద్యా సంవత్సరానికి గాను ఐదవ తరగతిలో ప్రవేశానికి విద్యార్థులు ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవడానికి గడువును ఈనెల 25 వరకు పొడిగించినట్లు సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ సూర్యాపేట జిల్లా డి సి ఓ సిహెచ్ .పద్మ తెలిపారు. ఈనెల 21 వరకు దరఖాస్తులు చేసుకోవాలని ముందుగా నిర్ణయించినట్లు తల్లిదండ్రుల విజ్ఞప్తి మేరకు దరఖాస్తు చేసుకునే గడువును ఈనెల 25 వరకు పొడిగించినట్లు తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గత నెల 11న దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమైనట్లు తెలిపారు. బీసీ, ఎస్సీ, ఎస్టి, సాధారణ గురుకులాల్లో ఐదవ తరగతిలో ప్రవేశానికి ఆరవ తరగతి నుంచి తొమ్మిదవ తరగతి వరకు మిగిలిపోయిన సీట్లకు ప్రవేశానికి గాను దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఫిబ్రవరి 22న ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 వరకు ప్రవేశ పరీక్ష జరుగుతుందని తెలిపారు.

## తెలంగాణ రాష్ట్ర సోషల్ స్టడీస్ ఫోరం ఆధ్వర్యంలో మండల స్థాయి టాలెంట్ ఎగ్జామ్



నడిగూడెం జనవరి 21 (తెలంగాణ పత్రిక)

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలుర నందు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి బాజా ఉపేందర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎం శ్రీనివాస్ సోషల్ స్టడీస్ ఫోరం మండల కన్వీనర్ అహల్య సోషల్ స్టడీ ఉపాధ్యాయులు ప్రమీల నాగరాజు సైదులు బిక్షపతి మల్లయ్య పాల్గొన ఈ కార్యక్రమంలో ఇంగ్లీష్ మిడిల్ లో మొదటి బహుమతిని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికలు నడిగూడెం చెందిన ఎం సంజన ద్వితీయ బహుమతి రెండో బహుమతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సిరిపురం చెందిన మైతిలి తృతీయ బహుమతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికలు నడిగూడెంకు చెందిన భవ్య శ్రీ తెలుగు మీడియంలో జడ్.పి.హెచ్.ఎస్ వల్లపురము కు చెందిన సైదాబీ ద్వితీయ బహుమతి జెడ్పిహెచ?స్ రత్నవరం చెందిన జి రేష్మా పొందడం జరిగింది

## నిర్మల్లో మార్కండేయ జయంతి వేడుకలు

తెలంగాణ పత్రిక నిర్మల్ మండల్ జానెవరీ 21



నిర్మల్ పట్టణంలోని బంగల్ పెట్ మహాలక్ష్మి వాడలో పద్మశాలి కుల బాంధవుల ఆధ్వర్యంలో భక్త మార్కండేయ జయంతిని ఘనంగా నిర్వహించారు. స్వామివారి చిత్రపటానికి పూజలు చేసిన అనంతరం పద్మశాలి జెండాను సంఘం అధ్యక్షుడు హైట్ల రాములు ఆవిష్కరించారు. కులస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆధ్యాత్మిక వేడుకలో పాలుపంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఏనుగందుల నరేశ్, కోశాధికారి దామాజీ రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

## 'సాంకేతిక అవగాహన పెంపొందించుకోవాలి'

నిర్మల్ రూరల్ మండల్ జనవరి 21 తెలంగాణ దినపత్రిక



విద్యార్థులు సాంకేతిక అవగాహన పెంపొందించుకోవాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల నిర్మల్ ఉపాధ్యాయులు తెలిపారు. బుధవారం నిర్మల్ పట్టణంలోని రిలయన్స్ స్మార్ట్ బజార్, ఈ కామర్స్ ప్లాట్ఫార్మ్ లను డిగ్రీ కళాశాల విద్యార్థులు సందర్శించారు. ఈ సందర్భంగా ఈ కామర్స్, కంప్యూటర్ అప్లికేషన్ల్పై అవగాహన కల్పించారు. ఆన్లైన్ స్టోర్స్ నిర్వహణ, వేర్ హౌస్ మేనేజ్మెంట్ గురించి వివరించారు.

# ఆంజనేయ స్వామికి భక్తిశ్రద్ధలతో పాలాభిషేకం

-10వ డివిజన్?లో ఘనంగా ఆధ్యాత్మిక కార్యక్రమం

తెలంగాణ పత్రిక జనవరి 21ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో:





10వ డివిజన్ పరిధిలో బోడెపూడి రాజా ఆధ్వర్యంలో ఆంజనేయ స్వామికి పాలాభిషేక కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, ఆరాధనలు నిర్వహించి ప్రాంత ప్రజల శాంతి, సుఖసంతోషాలు, అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో మందరపు నాగేశ్వరరావు, టెలిఫోన్ డైరెక్టర్ ఉమ్మినేని కృష్ణ, కాంటెస్ట్ కార్పొరేటర్ మోతుకూరి శ్రీనివాసరావు, దుర్గా బాయి, చింతమల్ల గురుమూర్తి, దుంపటి సందీప్, కరాటే వేణు, అనిల్, దినేష్ నాయుడు, గాంధీ, షారుక్, ఆర్ఫత్, విప్లవ్ తదితరులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణం భక్తుల నినాదాలు, వేదమంత్రోచ్చారణలతో మార్మోగగా, కార్యక్రమం అంతా ఆధ్యాత్మిక వాతావరణంలో శాంతియుతంగా కొనసాగింది. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయని తెలిపారు. కార్యక్రమం విజయవంతంగా ముగియడంతో పాల్గొన్న వారందరికీ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో పురోగతి సాధించాలి

-బాధితులకు పరిహారం అందించాలి

-కుల నిర్మూలన జరగాలి

-ఎస్సీ, ఎస్టీ ,అట్రాసిటీ కేసుల పరిష్కారం కోసం జిల్లాలో ఎస్సీ ,ఎస్టీ, అట్రాసిటీ ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటుకు ప్రభుత్వానికి ప్రతిపాదన పంపాలి

-జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక 21 జనవరి





బుధవారం జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మీటింగ్ సమావేశం కలెక్టరేట్లోని మినీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ తో పాటు ,జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు, అదనపు కలెక్టర్ నగేష్ తోపాటు జిల్లా విజిలెన్స్ మోనిటరింగ్ కమిటీ సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ.. కుల నిర్మూలన జరగాలని, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో పురోగతి సాధించాలని, బాధితులకు సత్వరమే పరిహారం అందించాలని, జిల్లాలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల పరిష్కారానికి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ ఫాస్ట్ ట్రాక్కోర్టును ఏర్పాటుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులకు సూచించారు. జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ.. జిల్లాలో ఎస్సీ ,ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో పురోగతికి చర్యలు చేపడుతున్నట్లు, బాధితులకు పోలీస్ శాఖ తరపున అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తున్నట్లు తెలియజేశారు. జిల్లాలో ఎస్సీ ,ఎస్టీ లలో అసైన్డ్ భూముల సమస్యలు పరిష్కరించాలని, జనవరి 26వ తేదీన అంబేద్కర్ చిత్రపటాన్ని పెట్టాలని, బాధితులకు పరిహారం ఇవ్వడంలో ఆలస్యమైతుందని, ఎవరైనా బాధితుల పిల్లలు ఉంటే వారికి విద్య, వైద్యం అందించాలని, జిల్లాలో పౌర హక్కుల దినోత్సవం క్రమం తప్పకుండా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ను జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, డిఆర? భుజంగారావు, ఎస్సీ, ఎస్టీ అభివృద్ధి శాఖ అధికారి విజయలక్ష్మి,తూప్రాన్ ఆర్డీవో జయా చంద్రారెడ్డి, మెదక్ ఆర్డిఓ రమాదేవి, జిల్లా అధికారులు, కమిటీ సభ్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్ క్రీడా పోటీలను ప్రారంభించిన నర్సాపూర్ డబ్ల్యూ సర్పంచ్ రేణి మల్లేష్ యాదవ్

లక్ష్మణ చందా మండల్ రిపోర్టర్ జనవరి 21 తెలంగాణ దినపత్రిక








నిర్మల్ జిల్లా లక్ష్మణ్ చందా మండలం లోని నర్సాపూర్ డబ్ల్యూ గ్రామ సర్పంచ్ రేణి మల్లేష్ యాదవ్ గారు బుధవారం రోజున బాబా పూర్ ప్రభుత్వ పాఠశాలలో సీఎం క్రీడా కప్ పోటీలను ప్రారంభించారు ప్రారంభించిన అనంతరం వారు మాట్లాడుతూ చదువుతోపాటుగా క్రీడలు కూడా ఎంతో అవసరమని వారు అన్నారు ఆటలు ఆడడంతో బాడీలో అవయవాలు కూడా ఎంతో సహకరిస్తాయని ఆరోగ్యం మెరుగుపడుతుందని అదేవిధంగా ప్రభుత్వ ఉద్యోగాల్లో తోడుపడుతుందని ఆయన విద్యార్థులకు వివరించడం జరిగింది అలాగే వారితో సరదాగా విద్యార్థులతో వాలీబాల్ క్రీడ పోటీలో పాల్గొనడం జరిగింది అలాగే ఇలాంటి క్రీడాలని ప్రోత్సహిస్తున్నటువంటి మన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి గారికి కృతజ్ఞతలు కూడా తెలిపారు ఈ కార్యక్రమంలో నర్సాపూర్ గ్రామ సెక్రెటరీ సాయి ప్రసాద్ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు పాఠశాల సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

-పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నాం

పరకాల/గీసుకొండ జనవరి 21 తెలంగాణ పత్రిక





గీసుగొండ మండలంలోని కొనయమాకుల రైతువేదికలో గీసుగొండ మండలం 15,16 డివిజన్ల పరిధిలోని గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి ఀ షాది ముబారక్ మరియు సీఎంఆర?ఫ్ చెక్కులను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...46 మంది లబ్ధిదారులకు 46 లక్షల 5వేల 336 రూ విలువగల కళ్యాణ లక్ష్మి చెక్కులను 35 మంది లబ్ధిదారులకు 16 లక్షల 20 వేల రూపాయల విలువగల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశామని తెలిపారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నామని, ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. గత ప్రభుత్వ పాలకులు ధనిక రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని అన్నారు. పేదింటి ఆడబిడ్డలకు కళ్యాణి లక్ష్మీ పథకం ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ చీరల పంపిణీ,200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు బీమా, సన్న వడ్లకు రూ 500 బోనస్, మహాలక్ష్మి గ్యాస్ సబ్సిడీ, వడ్డీ లేని రుణాలు, శ్రీనిధి రుణాలు, ఇందిరమ్మ ఇల్లు,తదితర సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ భీమ గాని సౌజన్య. తాసిల్దార్ రియోద్దీన్ . కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తుమ్మలపెల్లి శ్రీనివాస్. కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి చాడ కొండారెడ్డి . కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గోపాలమిత్ర కార్యవర్గ నూతన కమిటీ ఎన్నిక

-అధ్యక్షులుగా చంచల లక్ష్మీనారాయణ

-ప్రధాన కార్యదర్శిగా కుంట రమేష్ యాదవ్ ఀ నియామకం

వరంగల్ జిల్లా ప్రతినిధి జనవరి తెలంగాణ పత్రిక



వరంగల్ జిల్లా డిస్టిక్ డెవలప్మెంట్ అథారిటీ ఆఫీసు నందు జిల్లా గోపాలమిత్ర సంఘం నూతన కార్యవర్గ కమిటీ ఎన్నికలు నిర్వహించడం జరిగింది. ఇట్టి ఎన్నికలలో అధ్యక్షులుగా ఖానాపూర్ మండలం మంగళ వారి పేట గ్రామానికి చెందిన చంచల లక్ష్మీనారాయణ , ప్రధాన కార్యదర్శిగా గీసుకొండ మండలం మచాపూర్ గ్రామ గోపాల మిత్ర కుంట రమేష్ యాదవ్ కోశాధికారి గా కల్లేపు.ప్రసాద్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. ఉపాధ్యక్షులుగా పెండ్యాల సురేందర్, తాటికాయల ఉపేందర్, రావుల రాజు, సహాయ కార్యదర్శి గా బింగి. లక్ష్మి నారాయణ, తిప్పరి అనిల్, సలహాదారులుగా ఎస్ రాజు , ఇ కుమారస్వామి,డి కుమారస్వామి కార్యవర్గ సభ్యులు గా బి సుదీర్,కె నరసింహ చారి,సిహెచ్ ప్రసాద్,బి మధుకర్,పి వెంకటేశ్వర్లు ఎన్నికయ్యారు.

# మండలంలో ఘనంగా భక్త మార్కండేయ జయంతి వేడుకలు

మేడిపల్లి తెలంగాణ పత్రిక జనవరి 21

మేడిపల్లి మండల కేంద్రం తోపాటు, కొండాపూర్ గ్రామంలో మహర్షి భక్త మార్కండేయ జయంతి వేదికలు ఘనంగా నిర్వహించారు. శివలింగానికి, స్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి పూజలు నిర్వహించారు. పురాణాల్లో అత్యంత ప్రాధాన్యత కల్గిన ప్రజలు ఇష్టంగా చెప్పుకునే కథల్లో అగ్రభాగన నిలిచే మార్కండేయుని జయంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కుటుంబాలతో సహా స్వామివారికి అభిషేకం నిర్వ హించి అన్నప్రసాదలను స్వీకరించారు. ఈ సందర్బంగా నిర్వాహకులు మట్లాడుతూ మార్కండేయడు శివరాదానతో మృతువును జయించిన చిరంజీవుదన్నారు. శుక్లపక్షచతుర్థి తిథిలొ వచ్చిన జయంతికి అన్నదానం చేయడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమం లొ అనుమల్ల విలాస్, చేపూరి నాగరాజు, గోస్కి మధు, అనుమల్ల బుచ్చన్న, ఇట్టే గణేష్, కమలాకర్, శంకర్, కుందెన సత్యనారాయణ, మ్యాకల రాజేశం, కిషోర్, మాస్టర్ గణేష్, వడ్లగట్ల గణేష్ బండారి మహేష్, వజ్రలింగం



లక్ష్మీపతి లతో పాటు కులబందవులు పాల్గొన్నారు.

# ఎస్ఐఎస్ఎఫ్--2026కు విద్యార్థుల భారీ స్పందన

పటాన్చెరు నియోజకవర్గం జనవరి 21 తెలంగాణ పత్రిక

తెలంగాణ రాష్ట్ర ఎస్సీఈఆర్?టీ (రాజజు=ు) మరియు ఎxవీ బెంగళూరు సంయుక్తంగా నిర్వహిస్తున్న దక్షిణ భారత విజ్ఞాన ప్రదర్శన--2026 సంగారెడ్డి జిల్లా ఆర్.సి.పురం మండలం కొల్లూర్?లోని గౌడియం స్కూల్ క్యాంపస్?లో ఘనంగా కొనసాగుతోంది. ఈ ప్రదర్శన 19 నుంచి 23 జనవరి వరకు నిర్వహించనున్నారు. మూడో రోజు విద్యార్థులు, ఉపాధ్యాయుల సందర్శనలతో ప్రదర్శన ఉత్సాహభరితంగా సాగింది. దక్షిణ భారతదేశానికి చెందిన ఆరు రాష్ట్రాల నుంచి వచ్చిన విద్యార్థులు తమ వినూత్న విజ్ఞాన ప్రాజెక్టులను ప్రదర్శించారు. స్మార్ట్ దోమల నివారణ విధానం, సూర్య ఘర్ ఉచిత విద్యుత్ పథకం, సెన్సార్ల ఆధారిత అగ్ని ప్రమాద నివారణ వ్యవస్థలు, వ్యర్థాల నిర్వహణ వంటి





ప్రాజెక్టులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. నిపుణులైన న్యాయనిర్ణేతలు ప్రాజెక్టులను మూల్యాంకనం చేయగా, ఇంటరాక్టివ్ సెషన్లకు మంచి స్పందన లభించింది. తల్లిదండ్రుల పాల్గొనడంతో ఈ కార్యక్రమం అనుభవాత్మక అభ్యాస వేదికగా మారింది. మూడో రోజు తెలంగాణ రాష్ట్రంలోని 7 జిల్లాల నుంచి 187 పాఠశాలలకు చెందిన సుమారు 10,173 మంది విద్యార్థులు విజ్ఞాన ప్రదర్శనను సందర్శించినట్లు నిర్వాహకులు తెలిపారు. విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, సృజనాత్మక ఆలోచనలను పెంపొందించడమే ఈ కార్యక్రమ లక్ష్యమని పేర్కొన్నారు.

# అవగాహనతోనే రోడ్డు ప్రమాదాలకు అడ్డుకట్ట







-జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక 21 జనవరి

రోడ్డు ప్రమాదాల నివారణ కోసం అరైవ్ అలైవ్ అనే కార్యక్రమాన్ని మెదక్ పట్టణంలోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు, అదనపు ఎస్పీ మహేందర్, ఆర్టీవో వెంకటస్వామి, ఇ ఇ వేణు, డీఎస్పీ ప్రసన్న కుమారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ .. ట్రాఫిక్ నియమాల అవగాహన ద్వారా ప్రమాదాలను నివారించవచ్చున్నారు. హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడపరదన్నారు. ట్రాఫిక్ రూల్స్ పాటించాలన్నారు. దేశం అభివృద్ధి చెందుతున్న దేశాల జాబితాలో 4వ స్థానంలో ఉన్నప్పటికీ, రోడ్డు ప్రమాదాల్లో మొదటి స్థానంలో ఉండటం ఆందోళనకారం అన్నారు. రోడ్డు భద్రతా మాసోత్సవాలు ఎన్నో సంవత్సరాలుగా వారోత్సవాలు నిర్వహిస్తున్నప్పటికీ ప్రమాదాలు తగ్గడం లేదని పేర్కొన్నారు. అందుకే నెల రోజుల పాటు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.మీ ద్వారా తల్లిదండ్రులకు కూడా రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించాలని విద్యార్థులను సూచించారు.జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ..నడిచేటప్పుడు, వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. మోటారు సైకిళ్ల ద్వారానే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని, చిన్న చిన్న లోపాలను సరిదిద్దుకొని మన ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదని తెలిపారు. సక్రమంగా వెళ్లకపోవడం, అశ్రద్ధ, సెల్?ఫోన్ మాట్లాడుతూ నడవడం లేదా వాహనం నడపడం, జిగ్?జాగ్?గా వెళ్లడం, అతివేగం వంటి కారణాల వల్ల వాహనం నడిపే సమయంలో ధ్యాస లేక ప్రమాదాలు జరుగుతున్నాయని వివరించారు. ద్విచక్ర వాహనం నడిపే వ్యక్తితో పాటు వెనుక కూర్చునే వ్యక్తి కూడా తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని స్పష్టం చేశారు. అనంతరం విద్యార్థులచే రోడ్డు భద్రతా నియమాలపై ప్రతిజ్ఞ చేయించారు. రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అధికారులు, మీడియా ప్రతినిధులు,విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# టి జి ఎస్. ఆర్టీసీ సంగారెడ్డి డిపో పరిధిలో రోడ్డు భద్రత వారోత్సవాలు

-డిపోలో ముగ్గుల పోటీలు

సంగారెడ్డి జనవరి 21 తెలంగాణ పత్రిక న్యూస్....


సంగారెడ్డి డిపోలోని రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా రోడ్డు సేఫ్టీ అవగాహన గురించి జరిగిన ముగ్గుల పోటీ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు ఉత్సవంగా పాల్గొ నారు అని సంగారెడ్డి డిపో మేనేజర్ శ్రీ పి ఉపేందర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎన్వి ఐ అరుణ పాల్గొని రోడ్ సేఫ్టీ లో భాగంగా ఉద్యోగులు మరియు వారి కుటుంబ సభ్యులు పాటించవలసిన సూచనలు సలహాల గురించి వివరించడంతోపాటు ముఖ్యంగా కుటుంబ సభ్యులకు రోడ్ సేఫ్టీ గురించి అవగాహన కలిగించారు. కుటుంబ సభ్యులు తప్పనిసరిగా ఎలమటి మరియు సీట్ బెల్ట్ ధరించేలా చూడాలని రోడ్డు సేఫ్టీ రూల్స్ తప్పనిసరిగా పాటించాలని తెలిపారు ఈ ముగ్గుల పోటీల్లో పాల్గొన్న అందరికీ







ధన్యవాదాలు తెలియజేస్తూ, న్యాయ నిర్ణీతలుగా కమిటీలో పాల్గొని విజేతలను ఎంపిక చేయడం జరిగింది మొదటి బహుమతి, పట్లోజి చరిష్మాకు, రెండవ బహుమతి జే హేమలత బిందు, మూడో బహుమతి నాగరాణి. డిపో మేనేజర్ మరియు ఉద్యోగుల సమక్షంలో పోటీలకు బహుమతులు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎంఎస్ రాజు, మరియు ఏ ఎమ్ ఎఫ్ అహ్మద్, ఎస్బిఐ సువర్ణ, టి ఐ టూ లగ్నారం ఎడిసి దామోదర్. విమల మరియు ఎంప్లాయిస్ వెల్ఫేర్



కమిటీ మెంబర్స్ రాజమణి, కాళిదాస్ మహిళా ఉద్యోగులు మరియు వారి కుటుంబ సభ్యులందరూ పాల్గొన్నారు.

# కబడ్డీ కోర్టు ఏర్పాటు కోసం మట్టి పోయించిన ఉపసర్పంచ్ రాజు శర్మ

ఇల్లంతకుంట జనవరి 21 తెలంగాణ పత్రిక

ఇల్లంతకుంట మండల కేంద్రంలోని మూడవ వార్డులో కబడ్డీ కోర్టు ఏర్పాటు కోసం ఉపసర్పంచ్ రాజు శర్మ తన సొంత ఖర్చులతో మట్టి పనులు చేపట్టారు. గంగాధర క్షేత్ర వ్యవస్థాపకులు దామోదర శర్మ జ్ఞాపకార్థంగా కబడ్డీ కోర్టు ఏర్పాటు చేయాలని మూడవ వార్డుకు చెందిన యువకులు కోరగా, వెంటనే స్పందించిన రాజు శర్మ ట్రాక్టర్ల ద్వారా మట్టి కుప్పలను పోయించారు.యువతకు క్రీడా వసతులు కల్పించడం ద్వారా ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పడుతుందని ఆయన తెలిపారు. యువత కోరిక మేరకు కబడ్డీ కోర్టు పనులు ప్రారంభించడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఐదవ వార్డు సభ్యులు శ్రీమతి మామిడి సుశీల, మామిడి రాజు, అంగన్వాడీ టీచర్ బైరి అరుణ, నార్ల దినేష్, మామిడి అనిల్ తదితరులు పాల్గొన్నారు.



# అగ్రంపాడు సమ్మక్క--సారలమ్మ జాతరలో రవీందర్ గౌడ్ ప్రత్యేక పూజలు

ఆత్మకూరు, జనవరి 21, (తెలంగాణ పత్రిక):



ఆత్మకూరు మండలంలోని అగ్రంపాడు గ్రామంలోని సమ్మక్క--సారలమ్మ జాతరలో పరకాల కాంగ్రెస్ నియోజకవర్గ సేవాదళ్ అధ్యక్షుడు ఏరుకొండ రవీందర్ గౌడ్ అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరకాల నియోజకవర్గంలోని ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆరోగ్యంగా, సుభిక్షంగా ఉండాలని అమ్మవార్లను ప్రార్థించినట్లు తెలిపారు. గ్రామ ప్రజలపై అమ్మవార్ల దీవెనలు ఎల్లప్పుడూ ఉండాలని మనస్ఫూర్తిగా మొక్కుకున్నట్లు పేర్కొన్నారు. జాతరలో పాల్గొన్న రవీందర్ గౌడ్? దంపతులకు అక్కడి పూజారులు ఆశీర్వచనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక భక్తులు, కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గోడౌన్ లను పరిశీలించిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు



తెలంగాణ పత్రిక జనవరి 21 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో

యాద్రాద్రి భువనగిరి జిల్లా భువనగిరి లోని గిడ్డంగుల సంస్థ గోడౌన్ లను రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు లను పరిశీలించారు.. గోడౌన్ లో నిల్వ చేసిన మొక్కజోన్నలను పరీశీలించి,వాటి నాణ్యతను,నిల్వలను పరీశీలించారు..స్టాక్ రిజిష్టర్ ను తనిఖీ చేసి,దానికి అనుగుణంగా మొక్కజొన్న స్టాక్ వివరాలను పరీశీలించారు...విధుల పట్ల నిర్లక్ష్య చేస్తే సహించేది లేదని హెచ్చరించారు..ద

# 7వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా యేబూషి ఆర్యన్ కౌశిక్

-రాజకీయాలకు అతీతంగా వార్డును అభివృద్ధి చేస్తా..
-విద్యావంతుడినైనా తనను ఆశీర్వదించి.. గెలిపించండి వార్డు ప్రజలను కోరిన ఆర్యన్

హుజురాబాద్ జనవరి 21 (తెలంగాణ పత్రిక)



జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 7వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా యేబూషి ఆర్యన్ కౌశిక్ బరిలో ఉన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాజకీయ నేపథ్యం కలిగిన తన కి అవకాశం ఇస్తే.. నిస్వార్థంగా సేవ చేస్తూ వార్డు ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉంటానని తెలిపారు. స్వార్థం కోసం రాజకీయాల్లోకి రావడంలేదని నిస్వార్థంగా నిష్పక్షపాతంగా ప్రజాసేవ చేయాలనే సంకల్పంతో ఎన్నికల బరిలో ఉంటున్నట్టు వెల్లడించారు.

**మెరుగైన సమాజం కోసం కృషి**

మెరుగైన సమాజం ఏర్పాడాలంటే సమస్యలపై అవగాహనతో పాటు ప్రజల మన్ననలు పొందాలని కుటిల రాజకీయాలకు దూరంగా ఉంటూ సేవే లక్ష్యంగా పనిచేయాలని మీ ముందుకు వస్తున్నానని మీ బిడ్డకు మీ ఆశీర్వాదం అందించి ఆచరిస్తే గెలిచి మీకు అండగా ఉంటానని ఏడవ వార్డు ప్రజలకు కౌశిక్ పేర్కొన్నారు. 7వవార్డులో పుట్టి పెరిగిన కుటుంబంలో ఉన్నానని, ఇక్కడి స్థితిగతులపై తనకి పూర్తి అవగాహన ఉందని.. పార్టీలకు అతీతంగా తన ను ఆశీర్వదించి గెలిపిస్తే... సేవకుడి గా పని చేస్తానని స్పష్టం చేశారు. అభివృద్ధి విషయంలో రాజీపడకుండా సమస్యల పరిష్కారంలో ముందుంటానని ఒక్క అవకాశం ఇచ్చి గెలిపించాలని కౌశిక్ అభ్యర్థించారు.

## సర్పంచ్ ఉప సర్పంచ్ లకు సన్మానం

-గ్రామ సేవా కమిటీ ఆధ్వర్యంలో




గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 21

రాజన్న జిల్లా గంభీరావుపేట గ్రామ సేవా కమిటీ అధ్యక్షులు సిరపురం రవి ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ మల్లుగారి పద్మ నర్సాగౌడ్ ఉపసర్పంచ్ లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి లను గ్రామ సేవ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు సన్మాన కార్యక్రమంలో అధ్యక్షులు సిరిపురం రవి ప్రధాన కార్యదర్శి శ్రీగాథ గణేష్ ప్రచార కార్యదర్శి బాదుల్లా ఖాన్ కోశాధికారి రాగిశెట్టి నారాయణ కోటలింగం జెల్లభూదయ్య మహమ్మద్ యూసుఫ్ టేకుమల్ల బాలయ్య మల్లయ్య తదితరులు పాల్గొన్నారు

## కాచారం గ్రామానికి 33/11 కేవీ సబ్ స్టేషన్ మంజూరు

మేడిపల్లి/భీమారం తెలంగాణ పత్రిక జనవరి 21



మేడిపల్లి మండలంలోని కాచారం గ్రామానికి 2 కోట్ల 90 లక్షలతో సబ్ స్టేషన్ మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కృషి తొ గత కొన్ని రోజులుగా కాచారం రైతులు గ్రామస్తులు ఎదురు చూస్తున్న సబ్ స్టేషన్ మంజూరు కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు.. ఈ సబ్ స్టేషన్ ఏర్పాటు వల్ల రైతులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అవుతుందని తెలిపారు.. ఈ సందర్భంగా వారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క లకు ధన్యవాదాలు తెలిపారు..

## అనుకున్న లక్ష్యం మేరకు మొక్కలు పెంచాలి సర్పంచ్ మారోజు పార్వతమ్మ



నడిగూడెం, జనవరి 21 (తెలంగాణ పత్రిక)

మొక్కల పెంపకంపై ప్రత్యేక దృష్టి పెట్టి నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకోవాలని కరివిరాల గ్రామ సర్పంచ్ మారోజు పర్వతమ్మ నిర్వాహకులను కోరారు. మంగళవారం నడిగూడెం మండల కరివిరాల నర్సరీలో మొక్కల పెంపకంకు సంబంధించిన పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మొక్కలు పెంపకంలో జాగ్రత్తలు పాటించి, అనుకున్న లక్ష్యం మేరకు మొక్కలు పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కృష్ణారెడ్డి, బిఆర?స్ గ్రామ శాఖ అధ్యక్షుడు గార్లపాటి సురేందర్ రెడ్డి, షేక్ జానీ పాషా, గద్దల పుల్లయ్య, కమల్ రెడ్డి, రాంరెడ్డి పాల్గొన్నారు..

## పరిచయ కార్యక్రమం

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జనవరి 21, తెలంగాణ పత్రిక



రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల కార్యాలయంలో సర్పంచులతో పరిచయ కార్యక్రమం ఏర్పాటు చేశారు మండల స్థాయి అధికారులు పాల్గొని మండలంలో అభివృద్ధిపనుల గురించి వివరించారు. ఎంఈఓ కృష్ణ హరి, ఎంపీ ఓ రాజు, ఏపీఎం సరస్వతి, ఏపీవో కొమురయ్య, పర్యవేక్షకులు శ్రీనివాస్, ఎంపీడీవో పాల్గొన్నారు

## శ్రీకర హౌసింగ్ ప్రాజెక్టు లిమిటెడ్ వెంచర్ సందర్శన





-అక్రమ ప్రహరీ గోడ గేటు నిర్మాణాలను పరిశీలిన
-సందర్శనపై ఉన్నతాధికారులకు నివేదిక పంపిస్తా
-డి.ఎల్.పి.ఓ యాదయ్య

నార్సింగి జనవరి 21 తెలంగాణ పత్రిక

మెదక్ జిల్లా నార్సింగి మండలంలోని శంకాపూర్ గ్రామంలోని ప్రభుత్వ అనుమతులు లేకుండా శ్రీకర హౌసింగ్ ప్రాజెక్ట్ లిమిటెడ్ వారి వెంచర్ లో అనుమతులకు విరుద్ధంగా గోడలు, గేటు ఏర్పాటు చేసి రైతులకు ఇబ్బందులు పెడుతున్న విషయానికి సంబంధించి ఈ నెల 21 న తెలంగాణ పత్రికలో వచ్చిన వార్త పై డి.ఎల్ పి ఓ యాదయ్య స్పందించారు. నోటీసు లో ఇచ్చిన గడువు దాటినా చర్యలు తీసుకోకపోవడం పై స్థానిక విలేఖరులు డీపీఓ యాదయ్య ను సంప్రదించగా ఈ వారంలో క్షేత్ర స్థాయి లో పర్యటించి విచారణ చేస్తానని అన్నారు. అన్న మాట ప్రకారం బుధవారం వెంచర్ ను సందర్శించి విచారణ చేపట్టారు. అనంతరం మీడియా తో మాట్లాడుతూ వెంచర్ లో గోడలు,గేటు ఏర్పాటు చేసి రైతులకు ఇబ్బందులకు గురి చేస్తున్నారని వచ్చిన ఫిర్యాదు మేరకు డీపీఓ యాదయ్య ఆదేశాల మేరకు విచారణ చేపట్టారని తెలిపారు. వెంచర్ లో గేటు చుట్టూ గోడలు ఏర్పాటు చేసిన విధానాన్ని పరిశీలించానని ఫిర్యాదు చేసిన రైతులతో మాట్లాడి వారి సమస్యను ప్రత్యక్షంగా తెలుసుకున్నానని అన్నారు. సందర్శన పై ఉన్నత అధికారులకు నివేదిక పంపిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ఎంపీఓ అంజి రెడ్డి, పంచాయతీ కార్యదర్శి మౌనిక,రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

**తెలంగాణ పత్రిక కథనానికి స్పందన**

**కొసమెరుపు :-**
ఫిర్యాదు అందిన వెంచర్ నక్షా కు బదులు ఇతర వెంచర్ నక్షా ను డీ ఎల్పీ ఓ కు పరిశీలన కోసం పంపగా క్షేత్ర స్థాయిలో నక్షా సరిపోలక పోవడంతో అనుమానం వచ్చి పంచాయతీ కార్యదర్శి ని ప్రశ్నించగా నక్షా పంపడంలో తప్పు జరిగిందని జవాబు ఇచ్చారు. కనీస అవగాహన లేకుండా కార్యదర్శి ప్రవర్తించడం పట్ల అక్కడ ఉన్న రైతులు ప్రజలు విస్మయం చెందారు. డి.ఎల్.పి.ఓ సమక్షంలోనే రైతులు పంచాయతీ కార్యదర్శి మౌనిక వెంచర్ నిర్వహుల పక్షాన ప్రవర్తిస్తున్నారని వారికే వత్తాసు పలుకుతున్నారని ఆరోపించారు.

## రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

-ప్రమాద రహిత జిల్లాగా తీర్చి దిద్దడమే లక్ష్యం
-సంగారెడ్డి జిల్లా-ఎస్పీ పరితోష్ పంకాజ్

జనవరి 21 తెలంగాణ పత్రిక









“అరైవ్ అలైవ్” రోడ్డు భద్రత మహా ఉద్యమ అవగాహన కార్యక్రమంలో భాగంగా ఈరోజు సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పోలీసుల ఆధ్వర్యంలో జహీరాబాద్ కేంద్రంలోని (N-Convention)లో నిర్వహించిన ప్రధాన రహదారిపై రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి,పరితోష్ పంకాజ్ గారు మాట్లాడుతూ, ప్రజలు ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటే రోడ్డు ప్రమాదాల నుంచి రక్షణ పొందవచ్చని తెలిపారు. ప్రయాణ సమయంలో తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి, సీటు బెల్ట్ పెట్టుకోవాలి అని సూచించారు. అలాగే ఎక్కడపడితే అక్కడ వాహనాలను నిలిపివేయరాదని, ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించాల్సిన అవసరం ఉందని అన్నారు. వ్యక్తిగత జాగ్రత్తలు పాటించడం ద్వారా అనేక ప్రాణాలను కాపాడుకోవచ్చని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల్లో ఒక వ్యక్తి మరణిస్తే వారి కుటుంబం ఆర్థికంగా, మానసికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుందని,దిక్కులేని పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతపై బాధ్యతతో వ్యవహరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ డిఎస్పి సైదా గారు మరియు టౌన్ సి.ఐ శివలింగం గారు మరియు టౌన్ ఎస్.ఐ వినయ్ కుమార్,రూరల్ ఎస్.ఐ కాశీనాథ్,మరియు చిరాగ్ పల్లి ఎస్.ఐ రాజేందర్ రెడ్డి,కోహిర్ ఎస్.ఐ నరేష్ మరియు చుట్టూ పక్కల మండల పోలీస్ సిబ్బంది మరియు సబ్ కోర్ట్ జడ్జి గారిని కూడా ముఖ్య అతిథిగా అందరూ పాల్గొని వాహనదారులు మరియు స్థానిక ప్రజలు,యువత పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రమాదాలను అరికట్టెల పనిచేయాలని, సమాజం లోని ప్రతి వ్యక్తి బాధ్యతతో వ్యవహారించాలని ప్రతిజ్ఞ చేశారు.

## సంగారెడ్డి 28వ వార్డు సభ్యులతో మాట్లాడి రోడ్డు పనులు శంకుస్థాపన చేసిన టీజీ ఐ ఐ సి చైర్ పర్సన్ నిర్మలారెడ్డి

సంగారెడ్డి జనవరి 21 తెలంగాణ పత్రిక....

సంగారెడ్డి పట్టణంలోని 28వ వార్డులో పనులు ఇలా సాగుతున్నాయని వాటిపై టీజీ ఐ ఐ సి చైర్పర్సన్ నిర్మలారెడ్డి నిర్మల రెడ్డి కాలనీవాసులతో మాట్లాడి రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో పోటీ లేకుండా గెలవడమే మన లక్ష్యమని ఆమె తెలిపారు. ఒకవేళ పోటీలో ఉన్న వారిని వెన్ను తట్టి ముందడుగు వేసే పరిస్థితిలో ఉండాలని అలాంటప్పుడే మన పోటీకి అర్థం అనేది ఉంటుందని తెలియజేశారు. అభివృద్ధి కార్యక్రమాలకు వస్తే ప్రతి వార్డులోనూ అన్ని వసతులు కల్పించే విధంగా ముందుకు వెళ్తున్నామని అలాంటప్పుడు మనల్ని ప్రజలు ఆదరిస్తారు తప్ప పని చేయని వారిని ఎవరు ఆదరిస్తారని ఆమె తెలిపారు. ఇలాంటి అప్పుడు ప్రజలు తెలుసుకొని ఎవరు పనులు చేస్తున్నారు ఎవరు పనిచేయట్లేదు అనే దానిపై వార్డుల వారీగా తెలుసుకుని వారిని గెలిపించాలని ఆమె కోరడం జరిగింది. ప్రతి పనిలో ముందడుగు వేసి ఉండాలి కానీ వెనకడు వేయరాదని గుర్తు చేశారు. వార్డులో ఇకనుంచి ఏ సమస్యలు లేకుండా చూసుకుంటానని హామీ ఇవ్వడం జరిగినది. ఇలాంటి అప్పుడు అందరు కలిసి మన కాంగ్రెస్ నాయకుడు మహేష్ అనే వ్యక్తిని గల్లీ కౌన్సిలర్ గా ఉంటున్నారు కాబట్టి అలాంటప్పుడు అభివృద్ధి పథంలో నడుస్తున్నటువంటి ఈ యొక్క కాలనీకి మంచి నాయకుడని ఆమె తెలిపారు. ఇలాంటి అప్పుడు అందరు కలిసి మంచి పని చేసే నాయకుడిని






ఎన్నుకొని మహేష్ ఉన్నటువంటి అనుభవాలతో ఆయన మంచి పని చేస్తాడని నమ్మకంతో ఆయనకు నిలబెట్టడం జరిగిందని తెలిపారు. ప్రజల్లో కూడా అందరి అభిమానాలు చోటుచేసుకున్నటువంటి వ్యక్తి కాబట్టి మంచి పనులు చేపిస్తానని ఆమె హామీ ఇవ్వడం జరిగినది.

# పంచాయతీ రాజ్ చట్టానికి అనుగుణంగా పరిపాలించాలి







-పారిశుధ్య పనులు, మంచినీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించాలి
-ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జనవరి 21, తెలంగాణ పత్రిక

జిల్లాలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు తెలంగాణ పంచాయతీరాజ్ చట్టానికి అనుగుణంగా పరిపాలించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ ఇన్స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవల ప్మెంట్ ఆదేశాల మేరకు జిల్లా యంత్రాంగం ఆద్వర్యంలో ఇల్లంతకుంట, తంగళ్ళపల్లి మండలాల సర్పంచులకు వేములవాడ పట్టణంలోని జవహర్ లాల్ నెహ్రూ బీఈడీ కళాశాలలో ఐదు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తుం డగా, బుధవారం ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. నూతనంగా ఎన్నికైన సర్పంచులకు అభినందనలు తెలియజేశారు. పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం 1/3 కోరం ఉండేలా చూసుకోవాలని, ప్రతి ఏడాది ఆరు గ్రామసభలు నిర్వహించాలని, గత సమావేశం అంశాలు, తీర్మానాలు చర్చించాలని, ప్రస్తుత సమావేశంలో ప్లానింగ్, అమలుపై చర్చించాలని సూచించారు. మహిళల కోసం, వృద్ధులు, అనాథలు, ప్రకృతి విపత్తులు, అత్యవసర ఆరోగ్య సమావేశాలు నిర్వహించాలని తెలిపారు. నిధుల దుర్వినియోగం కాకుండా చూడాలని, ప్రతి అభివృద్ధి పనినీ గ్రామ పంచాయతీ తీర్మానం మేరకే చేయాలని స్పష్టం చేశారు. అన్ని రిజిస్టర్ల నిర్వహణ సక్రమంగా ఉండాలని సూచించారు. ప్రతి గ్రామంలో పారిశుధ్య పనులు నిత్యం చేయించాలని, ఇండ్లు, వివిధ ప్రాంతాల్లో నీరు నిలువ ఉండకుండా చూడాలని ఆదేశించారు. ప్రతి గ్రామంలోని డంపింగ్ యార్డు, సెగ్రిగేషన్ షెడ్లు వినియోగంలోకి తీసుకురావాలని, తడి, పొడి చెత్తను వాహనాల్లో సేకరించి, వేరు చేసి డంపింగ్ యార్డుకు తరలించాలని తడి చెత్తను సేంద్రియ ఎరువుగా తయారు చేయాలని సూచించారు. పొడి చెత్తను విక్రయించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ చెత్తను తగలబెట్టవద్దని స్పష్టం చేశారు. దోమల నివారణపై ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. ప్రతి వారంలో శుక్రవారం డ్రై డేగా పాటించాలని, ఇండ్లలో మొక్కల కుండీలు, కూలర్లు, వినియోగించిన కొబ్బరి బొండాల్లో నీరు నిలువ ఉండకుండా చూడాలని తెలిపారు. మంచినీటి సరఫరా పై దృష్టి సారించాలని, ప్రతి నెలా 1, 11, 21వ తేదీల్లో ట్యాంక్ ల్లో నీటిని తీసివేసి, బ్లీచింగ్ పౌడర్ తో శుభ్రం చేయించాలని, సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి దగ్గరుండి చూడాలని తెలిపారు. రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకొని గ్రామాల్లో ఉన్న నీటి వనరులు చూసుకోవాలని సూచించారు. ప్రస్తుతం నీటి సరఫరా, రానున్న రోజుల్లో నీటి సరఫరా ఏమి కావాలో ముందుగానే అంచనా వేయాలని పేర్కొన్నారు. దానికి అనుగుణంగా ఒక ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని తెలిపారు. గ్రామ బడ్జెట్ లో 10 శాతం మొక్కల పెంపకం, సంరక్షణకు తప్పనిసరిగా వాడాలని స్పష్టం చేశారు. వీధి దీపాల నిర్వహణను చూసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ ఆదాయ వనరుల కేటాయింపుతో పాటుగా స్థానిక ఆదాయ వనరులు చూసుకోవాలని సూచించారు. ఇంటి, ఇతర పన్నులు వసూలు చేయాలని, వివిధ దుకాణాలు కొనసాగించేవారికి లైసెన్సులు జారీ చేయాలని, ప్రతి నూతన గృహ నిర్మాణాలకు పర్మిషన్ ఇవ్వాలని తెలిపారు. వీటి ద్వారా ప్రతి గ్రామ పంచాయతీకి ఆదాయం వస్తుందని వెల్లడించారు.

**భవనాలు నిర్మించాలి**

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు పరిశీలించాలని పేర్కొన్నారు. లబ్దిదారులతో పనులు వేగంగా పూర్తి చేసేలా చూడాలని సూచించారు. ప్రతి గ్రామ పంచాయతీకి నూతన బిల్డింగ్ ఉండాలని, పెద్ద పెద్ద గ్రామ పంచాయతీలలో మహిళా సంఘాలకు భవనాలు నిర్మించుకునేందుకు రూ. 10 లక్షల నిధులు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ నుంచి మంజూరు అవుతాయని, మిగతా రూ. 10 లక్షలు గ్రామ పంచాయతీ లేదా మహిళా సంఘాల ఖాతాల నిధులు వినియోగించేలా ప్రతిపాదనలు పంపాలని సూచించారు. హెల్త్ సబ్ సెంటర్లు, అంగన్వాడి భవనాలు తుది దశల్లో ఉంటే దృష్టిసారించి పనులు పూర్తి చేయించాలని ఆదేశించారు. నీటి సరఫరా, విద్యుత్ కనెక్షన్ ఇతర పనులు పూర్తి చేయించాలని తెలిపారు. ఉత్తమ, వినూత్న, ఆదర్శ పాలన, ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసే గ్రామ పంచాయతీ వివరాలు కేంద్ర ప్రభుత్వానికి పంపుతామని ఇంచార్జి కలెక్టర్ తెలిపారు. సర్పంచులు ఉత్తమ పనితీరుతో ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన పాలన అందించాలని ఆకాంక్షించారు. శిక్షణ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి షరీఫ్ఫుద్దిన్, తహసీల్దార్ విజయ ప్రకాశ్ రావు వివిధ మండలాల ఎంపీడీఓలు తదితరులు పాల్గొన్నారు.

# ఆల్ ఇండియా టైగర్ ఎస్టిమేషన్ (AITE ) జంతుగణనశాస్త్రీయంగా జరగాలి

-జిల్లా అదనపు కలెక్టర్ నగేష్





మెదక్ జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక 20 జనవరి

నాలుగు ఏళ్లకు ఒకసారి జరిగే ఆల్ ఇండియా టైగర్ ఎస్టిమేషన్ (ూ ఖఱజు )మెదక్ జిల్లా వ్యాప్తంగా అటవీ ప్రాంతాల్లో ముమ్మరంగా కొనసాగుతుంది. ఈ సందర్భంగా మెదక్ అదనపు కలెక్టర్ నగేష్, జిల్లా అటవీశాఖ అధికారి జోజీ తో కలిసి ఉదయం పోచారం అభయాఅరణ్యం కింద ఉన్న బూరుగుపల్లి అటవీ ప్రాంతంలో శాస్త్రీయ పద్ధతిలో జరుగుతున్న జంతు గణన ను పరిశీలించారు. మూడు రోజులపాటు మాంసాహార జంతువుల గణన తదనంతరం మరో మూడు రోజులపాటు శాకాహార జంతువుల గణన ఉంటుందని అదనపు కలెక్టర్ మేంచు నగేష్ తెలిపారు. జిల్లా అటవీశాఖ అధికారి జో జీ మాట్లాడుతూ.. మెదక్ జిల్లాలో ఆరు రేంజ్ లు, 98 బిట్ ల లో మాంసాహార జంతు గణన కొనసాగుతుందన్నారు.. చిరుత పులులు ఎలుగుబంటి, నిల్ గాయి, కొండ గొర్రె తదితర జంతువుల పాదముద్రలను విసర్జితలు,జంతువుల వెంట్రుకలు,గోళ్ళు, తదితరాలను ఏం స్ట్రిప్ట్ యాప్ లో నమోదు చేస్తున్నారాని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి పి ఆర్ ఓ రామచంద్ర రాజు, మెదక్ తహసిల్దార్ లక్ష్మణ్ బాబు, ఆర్ ఐ లక్ష్మణ్, డి టి చరణ్, ఎఫ్ ఆర్ ఓ మనోజ్ కుమార్ , డి ఆర్ ఓ వేణు ,ఫారెస్ట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మండల స్థాయిలో సోషల్ టాలెంట్ టెస్ట్



ఇల్లంతకుంట, జనవరి 21 తెలంగాణ పత్రిక


ఇల్లంతకుంట మండలంలోని ఎం.ఆర్.సి.లో తెలంగాణ సోషల్ ఫోరం ఆధ్వర్యంలో మండల స్థాయిలో సోషల్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాధికారి శ్రీనివాస్ గౌడ్, పెద్దలింగాపూర్ కాంప్లెక్స్ హెడ్?మాస్టర్ బోయిన తిరుపతి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సోషల్ ఫోరం మండల అధ్యక్షుడు పి. అనిల్ కుమార్, ప్రధాన కార్యదర్శి కొండా రమేష్, సీనియర్ సోషల్ ఉపాధ్యాయులు వీరారెడ్డి, పద్మా, రాజిరెడ్డి, కొమురయ్య, కుదుస్ తదితరులు పాల్గొన్నారు. మండలంలోని వివిధ పాఠశాలల సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు హాజరయ్యారు. జెడ్పి, ప్రభుత్వ ఉన్నత పాఠశాలల విభాగంలో ప్రథమ బహుమతి వి. స్వాతి జెడ్.పి.హెచ్.ఎస్ పెద్దలింగాపూర్),ద్వితీయ బహుమతి బి. వర్షిని జెడ్.పి.హెచ్.ఎస్ రేపాక తృతీయ బహుమతి ఆర్. శ్రీవాణి జెడ్.పి.హెచ్.ఎస్ గాలిపెల్లి గెలుచుకున్నారు. మోడల్ స్కూల్స్, రెసిడెన్షియల్ విభాగంలోప్రథమ బహుమతి ఎన్. మహిత,ద్వితీయ బహుమతి ఎం. హర్షిని,తృతీయ బహుమతి జి. అఖిలటి.జి.ఎం.ఎస్ రహీంకాన్?పేట్ విద్యార్థులు సాధించారు. విజేతలను ఎంఈఓ శ్రీనివాస్ గౌడ్, కాంప్లెక్స్ హెడ్?మాస్టర్ బోయిన తిరుపతి, సోషల్ ఉపాధ్యాయులు అభినందించి, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.ద

# భూభారతి పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

-ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలి
-అడిషనల్ కలెక్టర్ మాధురి

సంగారెడ్డి జనవరి 21 తెలంగాణ పత్రిక న్యూస్...





భూభారతికి ప్రాధాన్యతనిచ్చి పెండింగ్‌లో ఉన్న అన్ని భూభారతి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని అడిషనల్ కలెక్టర్ మాధురి తహసిల్దార్లకు సూచించారు. బుధవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రెవెన్యూ డివిజనల్ అధికారులు, తహసిల్దార్లతో భూభారతి దరఖాస్తుల పురోగతి, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (SIR)లో భాగంగా చేపట్టిన ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ, భూభారతి దరఖాస్తుల పరిష్కారంలో జాప్యం జరగకుండా రోజువారీ లక్ష్యాలను నిర్ధారించుకొని పనులు పూర్తి చేయాలని సూచించారు. పెండింగ్?లో ఉన్న దరఖాస్తులపై తహసిల్దార్లు ప్రత్యేక దృష్టి సారించి వేగవంతంగా క్లియర్ చేయాలని ఆదేశించారు. భూభారతి దరఖాస్తుల పరిష్కారంపై మండలాల వారీగా ప్రతిరోజూ సమీక్షించి నివేదికలు అందించాలని రెవెన్యూ డివిజనల్ అధికారులకు సూచించారు. భూభారతి చట్టంలోని నిబంధనలకు అనుగుణంగా పూర్తి పారదర్శకతతో ప్రక్రియను పూర్తిచేయాలని అన్నారు. అదేవిధంగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (SIR)లో భాగంగా చేపడుతున్న ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఏఈఆర్?వో (ూజు=ూ) వారీగా రోజువారీ పురోగతి నివేదికలు సేకరించి క్రమం తప్పకుండా సమీక్షించాలని ఆర్డీవోలకు సూచించారు. ఎలాంటి జాప్యం జరగకుండా ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతంగా పూర్తిచేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్?లో అడిషనల్ కలెక్టర్ పాండు, రెవెన్యూ డివిజనల్ అధికారులు, తహసిల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

# బాలల హక్కులు మరియు చట్టాల పై అవగాహన సదస్సు

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జనవరి 21, తెలంగాణ పత్రిక





రాజన్న సిరిసిల్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవునూర్ లో బాల్యవివాహాల నిషేధం, వివిధ బాలల చట్టాలు, విద్యా హక్కు చట్టం మరియు ఇతర చట్టాల గురించి న్యాయ అవగాహన సదస్సు నిర్వహించబడింది. ఈ సదస్సు జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ పి. నీరజ ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి గౌరవ సీనియర్ సివిల్ జడ్జ్ పి. లక్ష్మణ చారి సూచనలతో నిర్వహించబడింది. ఈ సందర్భంగా రాజన్న సిరిసిల్ల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస రావు మాట్లాడుతూ బాలల హక్కులు మరియు వారికి అవసరమైన వివిధ చట్టాల గురించి అవగాహన కల్పించారు. బాల బాలికలపై జరుగుతున్న వివిధ అకృత్యాల పట్ల, సైబర్ నేరాల పట్ల ఉపాధ్యాయులు అవగాహన కల్పించి వారిని నేరాలకు బాధితులు కాకుండా చూడాలని కోరారు. నేరాలు జరిగినప్పుడు సంప్రదించవలసిన హెల్ప్ లైన్ నంబర్ల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు ఆడెపు వేణు, తవుటు మధుసూదన్, బి.బాలయ్య,రాజు, ఇంచార్జి ప్రధానోపాధ్యాయురాలు వి. శారద మరియు ఇతర ఉపాధ్యాయులు, పారా లీగల్ వాలంటీర్ ఆర్.పి. విక్రమ్ మరియు ఇతర జిల్లా న్యాయ సేవాధికార సిబ్బంది పాల్గొన్నారు.

# బీజేపీ జాతీయ అధ్యక్షునిగా నితిన్ నబిన్ -- పెబ్బేరు బీజేపీ నాయకులు శుభాకాంక్షల వెల్లువ

-మిఠాయిలు పంచుకుని సంబరాలు

వనపర్తి జిల్లా (తెలంగాణ పత్రిక) జనవరి 21 పెబ్బేరు:



భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షునిగా నూతనంగా ఎన్నికైన నితిన్ నబిన్ కి బీజేపీ పెబ్బేరు పట్టణ శాఖ తరపున ఘనంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన సారధ్యంలో రానున్న ఐదు రాష్ట్రాల్లో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో, అలాగే తెలంగాణలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ భారీ విజయాన్ని సాధించాలని ఆకాంక్షిస్తూ పార్టీ శ్రేణులు సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని పార్టీ కార్యాలయంలో కార్యకర్తలు మిఠాయిలు పంచుకుని ఆనందోత్సాహాలు వ్యక్తం చేశారు. నూతన జాతీయ అధ్యక్షుని నాయకత్వంలో బీజేపీ మరింత బలపడుతుందని, ప్రజా సమస్యల పరిష్కారంలో పార్టీ కీలక పాత్ర పోషిస్తుందని నేతలు అభిప్రాయపడ్డారు. ఈ వేడుకల్లో ఎన్నిల ఎన్నికల ఇన్?చార్జిగా రాష్ట్ర సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు మెంటపల్లి రాచాల పురుషోత్తం రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గౌని హేమా రెడ్డి, బీజేపీ పెబ్బేరు పట్టణ అధ్యక్షులు కావాలి క్రాంతి కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు రాఘవేంద్ర గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి కంచె ఆంజనేయులు, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎస్. రంగస్వామి గౌడ్, సీనియర్ నాయకులు కార్తీక్ చారి, గోనెల అరవింద్, డిష్ శీను, చింతకాయల నరేష్ తదితర నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# క్రైస్తవ సమస్యల పరిష్కారమే ఎఐసిసి లక్ష్యం

-నూతన మండల కమిటీ ఎన్నిక
-రాష్ట్ర అధ్యక్షులు రెవరెండ్ ఏనోష్ కుమార్

తెలంగాణ పత్రిక జనవరి 21 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో



క్రైస్తవ సమాజం క్షేమము సమస్యల పరిష్కారమే లక్ష్యంగా అసోసియేషన్ ఆఫ్ ఇండిపెండెంట్ క్రిస్టియన్ కమిటీ (ఎఐసిసి) నిరంతరం పనిచేస్తోందని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రెవరెండ్ ఏనోశ్ కుమార్ అన్నారు. మండల పరిధిలో పల్లిపాడు గ్రామంలో క్రైస్తవ నాయకుల సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు ఏనోష్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ క్రైస్తవ సమాజం పట్ల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా క్రైస్తవ సమాజం ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై ప్రభుత్వం దృష్టి కేంద్రీకరించి తక్షణమే పరిష్కార చర్యలు చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. దేశాభివృద్ధిలో క్రైస్తవ సమాజం కీలక పాత్ర పోషిస్తోందని గుర్తు చేశారు. ఈ సమావేశ అనంతరం కొనిజర్ల మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా పి బెంజిమెన్, ఉపాధ్యక్షులు డిఎం దాసు, ప్రధాన కార్యదర్శి ఇర్మియా జాన్, జాయింట్ సెక్రెటరీ కే సమూయేల్, కోశాధికారి ఏ సాల్మన్ రాజు, సలహాదారులు కే తిమోతి, పి జాన్ పాల్, గౌరవ అధ్యక్షులు కే ప్రసాద్, మీడియా సెల్ అధ్యక్షులు పి యేషయా లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జి జాన్, ఎం మెషక్, వినోద్, దాసు,పలువురు సేవకులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం



# చిన్నారి లక్ష్మి ప్రసన్నకు జన్మదిన శుభాకాంక్షలు



## సిరిసిల్లలో అత్యంత వైభవంగా శ్రీ మార్కండేయ జయంతి ఉత్సవాలు

**-మొదటిపేజీ తరువాయి:** భక్తజనం వెల్లువడ జై మార్కండేయ నినాదాలతో మార్మోగిన పట్టణం సిరిసిల్ల పట్టణంలో శ్రీ మార్కండేయ జయంతి ఉత్సవాలు అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. జయంతి సందర్భంగా పట్టణం మొత్తం భక్తిమయ వాతావరణంతో కళకళలాడింది. తెల్లవారుజామున నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. శ్రీ మార్కండేయ స్వామికి అభిషేకాలు, ప్రత్యేక అలంకరణలు, మహా ఆరతి నిర్వహించారు. ఆలయాన్ని పూలతో, విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. "జై మార్కండేయుడ జై జై మార్కండేయ" అనే నినాదాలతో పరిసర ప్రాంతాలు మార్మోగాయి. జిల్లాలోని వివిధ మండలాలు, గ్రామాల నుంచే కాకుండా ఇతర జిల్లాల నుంచి కూడా భక్తులు భారీగా తరలివచ్చారు. మహిళలు, యువత, వృద్ధులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి దర్శనం చేసుకున్నారు. భక్తుల సౌకర్యార్థం నిర్వాహకులు ప్రసాద పంపిణీ, తాగునీరు, క్యూలైన్ ఏర్పాట్లు సముచితంగా చేశారు. ఈ సందర్భంగా మత పెద్దలు, ప్రజాప్రతినిధులు, పద్మశాలి సంఘ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు అన్నదానం ఏర్పాటు చేయడంతో పాటు జయంతి ప్రాముఖ్యతను వివరిస్తూ ఉపన్యాసాలు ఇచ్చారు. శ్రీ మార్కండేయ స్వామి ఆశీస్సులతో ప్రజలంతా సుఖశాంతులతో ఉండాలని భక్తులు ప్రార్థించారు. ఈ జయంతి ఉత్సవాలు సిరిసిల్లలో అనేక సంవత్సరాల తర్వాత ఇంత ఘనంగా జరగడం విశేషంగా భక్తులు అభిప్రాయపడ్డారు. మొత్తంగా సిరిసిల్ల పట్టణం ఒక రోజు పాటు భక్తి, సంస్కృతి, సంప్రదాయాలతో ఉత్సవ శోభను సంతరించుకుంది. శ్రీ మార్కండేయ జయంతి ఉత్సవాలు భక్తుల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోయేలా ఘనంగా ముగిశాయి.

## వైభవంగా భక్త మార్కండేయ జయంతి వేడుకలు

- మహా అన్నప్రసాద వితరణ
- ఆత్మకూర్ పురవీధుల్లో శోభాయాత్ర

**ఆత్మకూరు, జనవరి 21 : (తెలంగాణ పత్రిక):**



శ్రీ భక్త మార్కండేయ మహర్షి జయంతిని పురస్కరించుకొని ఆత్మకూరు మండల కేంద్రంలో పద్మశాలి మార్కండేయ సేవాసమితి ఆధ్వర్యంలో మార్కండేయ జయంతి వేడుకలు శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పద్మశాలి సేవా భవనంలో వేద బ్రాహ్మణుల మంత్రోచ్చారణల నడుమ భక్త మార్కండేయుని ఆహ్వానించి ప్రత్యేక పూజలు, హోమం ఘనంగా నిర్వహించారు. భక్తులు పూజా విధానాన్ని భక్తిశ్రద్ధలతో తిలకించి ఆధ్యాత్మికానందంలో లీనమయ్యారు. అనంతరం మార్కండేయునికి మహా నైవేద్యంగా సమర్పించిన మహా అన్నప్రసాదాన్ని భక్తులందరూ స్వీకరించారు. అనంతరం భక్త మార్కండేయుని శోభాయాత్ర పట్టణ పురవీధుల్లో వైభవంగా సాగింది. డిజే పాటలు, కోలాటాలు, నృత్యాలతో యువత, మహిళలు ఉత్సాహంగా పాల్గొని వేడుకలను మరింత కళాత్మకంగా మలిచారు. ఈ కార్యక్రమంలో మండల పద్మశాలి అధ్యక్షులు వెల్దే వెంకటేశ్వర్లు, మండల ప్రధాన కార్యదర్శి న్యాతని ప్రవీణ్, మండల ఉపాధ్యక్షులు పాపని రవీందర్, చిమ్మని దేవరాజ్, మండల కోశాధికారి వడ్డేపల్లి ప్రసాద్, యూత్ అధ్యక్షులు మార్తా రంజిత్, గ్రామ అధ్యక్షులు వడ్డేపల్లి వేణుగోపాల్, గ్రామ ప్రధాన కార్యదర్శి మార్తా కేదారి, ఉపాధ్యక్షులు జాగిలపు శంకర్?తో పాటు కుల సంఘ పెద్దలు చిందం నరేందర్, వెంగలదాసు వెంకట్ నర్సు, వెల్దే లక్ష్మణా మూర్తి, సదానందం, అల్వాల రవి, కొంపెల్లి రవీందర్, వెళిదె అయోధ్య తదితరులు పాల్గొన్నారు.

# 4 లేబర్ కోడ్ ల రద్దు కోరుతూ జనవరి24న, సింగరేణి హెడ్ ఆఫీస్ ముందు దీక్షను, 2026ఫిబ్రవరి 12 జరిగే దేశవ్యాప్త సమ్మె ను జయప్రదం చేయండి

-కార్మిక వర్గానికి సింగరేణి కార్మిక సంఘాల జె ఏ సి ఐక్యవేదిక పిలుపు

**భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జనవరి 21**

బుధవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం ఐ ఎఫ్ టీ యు కార్యాలయం లో "సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక సమావేశం" తెలంగాణ గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం రీజియన్ అధ్యక్షుడు మోతుకూరి మల్లికార్జున్ రావు అధ్యక్షతన జరిగింది. ఈ ఐక్యవేదిక సమావేశంలో హెచ్ ఎం ఎస్ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎడ్లపల్లి ఆంజనేయులు,తెలంగాణ గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం రీజియన్ కార్యదర్శి నెమళ్ళ సంజీవ్, గోదావరి లోయ బొగ్గు గని కార్మిక యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందగట్ల సురేందర్, టీజేఎస్ కెఎస్ రాష్ట్ర కన్వీనర్ మల్లెల రామనాథం, కో కన్వీనర్ వరదబోయిన బాబు, టి ఎన్ టి యు సి రాష్ట్ర నాయకులు మడెపల్లి కోటయ్య లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్‌లను 2026 ఏప్రిల్ 1 నుండి అమలు చేయనున్నట్లు ప్రకటించింది. సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక. ఈ ప్రకటనను తక్షణమే ఉపసంహరించుకోవాలని ఈ 4 పెట్టుబడిదారీ అనుకూల కోడ్‌లను రద్దు చేయాలని సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక డిమాండ్ చేస్తోంది. ఈ కార్పొరేట్ అనుకూల లేబర్ కోడ్‌లు 8 గంటల పనిదినాన్ని పెంచుతాయి. కార్మిక ఇన్‌స్పెక్టర్లను యజమానులకు 'సహాయకులుగా' మారుస్తాయి, సంఘటితమయ్యే హక్కు, సమ్మె చేసే హక్కు, ఉద్యోగ భద్రత హక్కు మరియు కార్మిక వర్గం కష్టపడి సాధించుకున్న ఇతర హక్కులపై దాడి చేస్తాయి. పది కేంద్ర కార్మిక సంఘాలు 4 కోడ్?ల రద్దును ఇతర దీర్ఘకాల డిమాండ్లను అమలు చేయాలని కోరుతూ 2026.ఫిబ్రవరి. 12న ఒక రోజు అఖిల భారత సమ్మెకు పిలుపునిచ్చాయి. ఫిబ్రవరి 12న జరిగే ఒక రోజు సమ్మెను సింగరేణిలో విజయవంతం చేయడానికి సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమాన్ని కార్మికులందరూ పూర్తి స్థాయిలో కృషి చేయాలని పిలుపునిస్తోంది. అన్ని ప్రభుత్వ రంగ సంస్థల రెగ్యులర్ కాంట్రాక్ట్ కార్మికులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ప్రైవేట్ రంగ కార్మికులు, సేవా రంగ నిర్మాణ రంగ కార్మికులు, స్కీమ్ కార్మికులు, మోటారు కార్మికులు, గిగ్ కార్మికులు, ఐటీ రంగ కార్మికులు అందరూ 2026 ఫిబ్రవరి 12వ తేదీన ఒక రోజు సమ్మె ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో హెచంఎస్ కొత్తగూడెం సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, గోదావరిలోయ బొగ్గుగని కార్మిక యూనియన్ రాష్ట్ర నాయకులు ఎల్ రవి, ఉప్పర బోయిన రాంమ్మూర్తి మలూగూరి సుగుణ కార్మిక సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# నర్సంపేటను అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ లక్ష్యం

-కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం
-ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

**నర్సంపేట జనవరి 21 తెలంగాణ పత్రిక**





నర్సంపేటను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే నా లక్ష్యమని, కేవలం కాంగ్రెస్ పార్టీతోనే నర్సంపేట అభివృద్ధి సాధ్యమని నర్సంపేట నియోజకవర్గ శాసనసభ్యులు పెద్దలు దొంతి మాధవరెడ్డి అన్నారు..నర్సంపేట పరిధిలోని పలు వార్డుల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు వేసిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ నర్సంపేట మున్సిపాలిటీకి చెందిన 24వ వార్డు 27వ వార్డులకు సంబంధించిన 74 లక్షల అంతర్గత సిసి రోడ్ల నిర్మాణం, 24వ వార్డు 48 లక్షలతో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణం సైడ్ కాలువల నిర్మాణ పనులు, 23వ వార్డు 30వ వార్డులో 76 లక్షల అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనులు, 28వ వార్డులో 22 లక్షల అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనులు, 22వ వార్డు, 28వ వార్డు 29వ వార్డుల్లో 96 లక్షల అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనులు, 28వ వార్డులో 22 లక్షలతో సిసి రోడ్ల నిర్మాణ పనులు, 27వ వార్డు, 28వ 29వ, 30వ వార్డుల్లో 2 కోట్ల 19 లక్షల అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనులు, అదే విధంగా 29వ వార్డులో 31 లక్షల అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనులు, 22వ వార్డులో 65 లక్షల అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనులు, 21వ వార్డు బిఆర్ ఎస్ కాలనీలో 30 లక్షల సిసి రోడ్ల నిర్మాణ పనులు, అదే విధంగా 21వ వార్డులో 30 లక్షల సీసీ రోడ్లు సైడ్ కాలువల నిర్మాణ పనులు, వడ్డెర కాలనీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి 30 లక్షల నిర్మాణ పనులు, 27వ వార్డు ఎస్బిఐ బ్యాంకు వద్ద 35 లక్షల అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనులు, 17వ వార్డులో 59 లక్షల అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనులు, 26వ వార్డులో 20 లక్షల సిసి రోడ్ల మరియు సైడ్ కాలువల నిర్మాణ పనులు, 10వ వార్డు వరంగల్ రోడ్డు లారీ ఆఫీస్ వద్ద 70 లక్షల అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణంతో పాటు మాదన్నపేట రోడ్డులోని స్మశాన వాటికలో 1కోటి 74 లక్షతో సిసి రోడ్ల నిర్మాణ పనులను, వరంగల్ రోడ్డులోని స్మశాన వాటికలో 2 కోట్ల 50లక్షతో సిసి రోడ్ల నిర్మాణ పనులు, నేడు దాదాపు 14 కోట్ల రూపాయలతో సీసీ రోడ్లు సైడ్ కాలువల నిర్మాణం పనులకు శంకుస్థాపనలు చేసుకోవడం జరిగిందని అదేవిధంగా శంకుస్థాపనలు చేసుకొని పూర్తయిన రోడ్లను ప్రారంభించడం జరిగిందని అన్నారు, నర్సంపేటను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుపోవడమే తన లక్ష్యమని, నర్సంపేటను అభివృద్ధి చేయాలంటే అది కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 50% సబ్సిడీతో రైతులకు వ్యవసాయ యంత్రాల పంపిణీ

**సదాశివపేట, జనవరి 21 (తెలంగాణ పత్రిక)**





సదాశివపేట మండలంలోని రైతులకు కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ యాంత్రీకరణ (SMAM) పథకం కింద 50 శాతం సబ్సిడీతో వ్యవసాయ పనిముట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీజీఐఐసీ చైర్?పర్సన్ నిర్మల జగ్గారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు వ్యవసాయ యాంత్రీకరణ పథకాన్ని సద్వినియోగం చేసుకుని తక్కువ ఖర్చుతో ఆధునిక వ్యవసాయ యంత్రాలను పొందవచ్చని తెలిపారు. 50 శాతం సబ్సిడీ రాయితీ రైతులకు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. ఈ పంపిణీ కార్యక్రమంలో పవర్ స్ప్రేయర్లు, రోటవేటర్లు, కల్టివేటర్లు రైతులకు అందజేశారు. కార్యక్రమంలో సీడీసీ చైర్మన్ రామ్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, మార్కెట్ కమిటీ చైర్మన్ మస్కు అలవేణి నరసింహారెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. అలాగే కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు సిద్ధా చాట్ల సిద్ధన్నతో పాటు పెద్ద సంఖ్యలో రైతు సోదరులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జి. రమేష్, ఏఈఓలు శ్రీదేవి, శిరీష, మౌనిక, ఉమారాణి, ప్రకాష్, ఆంజనేయులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మునిసిపల్ ఎన్నికల సమీక్షా సమావేశాన్ని నిర్వహించిన ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్

-మాజీ మంత్రి జహీరాబాద్ ఇంచార్జ్
డా..ఏ చంద్రశేఖర్ సెట్విన్ ఛైర్మెన్ గిరిధర్ రెడ్డి

**జహీరాబాద్ ప్రతినిధి జనవరి 21(తెలంగాణ పత్రిక)**



జహీరాబాద్ పట్టణంలోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో జహీరాబాద్ మున్సిపాలిటీ మరియు నూతనంగా ఏర్పాటు చేసిన కోహిర్ మునిసిపాల్టీల ఎన్నికల సమీక్షా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో మాజీ మంత్రివర్యులు డా చంద్రశేఖర్ ప్రసంగిస్తూ రానున్న మునిసిపల్ ఎన్నికల్లో అందరూ నాయకులు కార్యకర్తలు సమీక్షిగా పని చేసి కాంగ్రెస్ జెండా ఎగరవేయలని కొరకు, అలాగే ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల పార్టీ పరంగా సమన్వయం పాటించి అధిష్టానం మొగ్గు చూపినా వారికే ఈ ఎన్నికల్లో పని చేసి ప్రతి ఒక్కరికీ మన కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమా పథకాలను వివరించి జరుగుతున్న అభివృద్ధిని చూపిస్తూ అభ్యర్థుల గెలుపు దిశగా కృషి చేసి జహీరాబాద్ లో మరియు కోహిర్ లో కాంగ్రెస్ జెండా ఎగరేవేయాలని కోరారు ఈ కార్యక్రమంలో మాజీ ఇండస్ట్రియల్ చైర్మెన్ తన్వీర్ కాంగ్రెస్ నాయకులు ఉజ్వల్ రెడ్డి ఆత్మ కమిటీ చైర్మన్ రామ లింగారెడ్డి పట్టణ అధ్యక్షులు కండేం నర్సింలు మండల అధ్యక్షులు హన్మంత్ రావ్ పాటిల్ మాక్సూద్ అహ్మద్ నరసింహా రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆర్షద్ అలీ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు అస్మా తబ్బాసుం కాంగ్రెస్ నాయకులు మంకల్ శుభాష్ హుగ్గెల్లి రాములు కోహిర్ పట్టణ అధ్యక్షులు శంషీర్ మాజీ ఎంపీపీ షౌకత్ అలీ తదితరులు పాల్గొన్నారు

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# ఏరియాలో డబ్ల్యూ పి ఎస్ & జి ఏ వార్షికోత్సవం

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జనవరి 21

కొత్తగూడెం ఏరియాలోని ఆర్?సి?ఓ?ఏ క్లబ్ నందు మంగళవారంన సాయంత్రం 07.00 గంటల నుండి డబ్ల్యూ పిఎస్ & జిఏ జి ఎ వార్షికోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు ముఖ్య అతిథిగా విచ్చేసారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన కార్యక్రమమును నిర్వహించి, అనంతరం ఈ ఆర్థిక సంవత్సరం 2025-26 లో నిర్వహించిన వివిద ఆటల పోటీల కు సంబంధించిన ఆన్యువల్ రిపోర్ట్ (వార్షిక) ను హానరరీ సెక్రెటరీ తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా జి?ఎం మాట్లాడుతూ కార్మికులు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి, మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో దోహదపడతాయని అన్నారు. కార్మికులలో టీమ్ స్పిరిట్ పెంపొందించడానికి క్రీడలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ టీమ్ స్పిరిట్ తో బొగ్గు ఉత్పత్తి రక్షణలో కూడా మెరుగుదల ఉందని అన్నారు. సింగరేణిలో అధిక సంఖ్యలో యువ రక్తం ఉందని, క్రీడలపై ఆసక్తి చూపించే విధంగా కార్మికులు క్రీడలు ఆడేలా వెటరన్ క్రీడాకారులు కో-ఆర్డినేటర్ లు ప్రోత్సహించాలని సూచించారు. క్రీడాకారులందరూ క్రీడా స్ఫూర్తితో ఆటలు ఆడాలని, కొత్తగూడెం ఏరియాకి కంపెనీ లెవెల్ లో అధిక సంఖ్యలో బహుమతులు గెలిచి, కోల్ ఇండియాలో కొత్తగూడెం ఏరియా ప్రతిభ కనబరిచినందుకు అభినందించారు.




డెపార్ట్మెంటల్ క్రీడలు ఆటలు పరదర్శకంగా విజయవంతంగా నిర్వహించినందుకు సంబంధించిన అధికారులకు డబల్యూ?పి?ఎస్&జి?ఏ టీమ్ సభ్యులను అభినందించారు.అనంతరం సేవా సభ్యులకు అధికారులకు బహుమతులను బహూకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిఎం తో పాటు కొత్తగూడెం ఏరియా ఏ?ఐ?టి?యూ?సి యూనియన్ అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రెటరీ జక్కుల గట్టయ్య, ఐ?ఎన్?టి?యూ?సి యూనియన్ వైస్ ప్రెసిడెంట్ ఎం?డి. రజాక్, కొత్తగూడెం ఏరియా అధికారుల సంఘం ప్రెసిడెంట్ ఎం.వి నరసింహారావు, ఎస?టు జిఎం జి.వి కోటి రెడ్డి, ఎజిఎం (పర్సనల్) జి.వి. మోహన్ రావు, అధికారులు ఉపేంద్ర బాబు, అజ్మీరా శ్రీనివాస్, జి. హరీష్, తదితరులు పాల్గొన్నారు

# ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను పాటించాలి

-మద్యం సేవించి వాహనం నడపరాదు

-ప్రభుత్వ సలహాదారు, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

తెలంగాణ పత్రిక భోధన్ మండలం. జనవరి 21.

ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలను పాటించి ప్రమాదాలు జరగకుండా నివారించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సలహాదారు,బోధన్ ఎమ్మెల్యే పి. సుదర్శన్ రెడ్డి ప్రజలకు సూచించారు. బుధవారం బోధన్, నిజామాబాద్ ప్రధాన రహదారి ఎడపల్లి మండలంలోని ధూపల్లి గ్రామ క్రాసింగ్ దగ్గర పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆరైవ్ అలైవ్ అవగాహన కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం కూడా ప్రయాణికుల ఇక్కట్లను గమనించి ప్రభుత్వ శాఖల ద్వారా పలు సూచనలు అందజేస్తుందని అన్నారు. ధూపల్లి క్రాసింగ్ బ్లాక్ స్పాట్ గా పోలీసులు గుర్తించారని






అందుకే ఇక్కడ ఆర్ అండ్ బి శాఖ అధికారులకు స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్లు ధరించాలన్నారు. రోడ్డుపై సురక్షితంగా ప్రయాణించి క్షేమంగా ఇంటికి చేరడం ముఖ్యమన్నారు. ప్రభుత్వం రోడ్డు ప్రమాదాలు జరగకుండా, మద్యం సేవించి వాహనాలు నడపకుండా కఠిన చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఈ సందర్భంగా హెల్మెట్ ధరించిన వారికి గురుకుల విద్యార్థులచే గులాబీ లు అందించి ప్రోత్సహించారు. హెల్మెట్లు లేని వారికి పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ సంజయ్, బోధన్ ఏసీపీ శ్రీనివాస్, సిఐ విజయ్ బాబు, ఎడపల్లి,బోధన్, టౌన్ సిఐ వెంకట్ నారాయణ.రెంజల్ ఎస?లు ముత్యాల రమా, మచ్చేందర్ రెడ్డి, రఘుపతి, బాలికల గురుకుల పాఠశాల విద్యార్థినిలు, పిఈటి ప్రసూన తదితరులు ఉన్నారు.

# ఎస్ఐఎస్ఎఫ్--2026కు విద్యార్థుల భారీ సందడి

సంగారెడ్డి జనవరి 21 తెలంగాణ పత్రిక న్యూస్...

తెలంగాణ రాష్ట్ర ఎస్సీఈఆర్?టీ (ఎస్సీఈఆర్టీ) మరియు వీఐటీఎం బెంగళూరు సంయుక్తంగా నిర్వహిస్తున్న దక్షిణ భారత విజ్ఞాన ప్రదర్శన--2026 (సదర్న్ ఇండియా సైన్స్ ఫెయిర్--2026) ప్రస్తుతం సంగారెడ్డి జిల్లా ఆర్.సి.పురం మండలం కొల్లూర్?లోని గౌడియం స్కూల్ క్యాంపస్?లో ఘనంగా కొనసాగుతోంది. ఈ విజ్ఞాన ప్రదర్శన 19-01-2026న ప్రారంభమై 23-01-2026తో ముగియనుంది. విజ్ఞాన ప్రదర్శన మూడో రోజు విద్యార్థులు, ఉపాధ్యాయుల నిరంతర సందర్శనలతో ఉత్సాహభరితంగా కొనసాగింది. విద్యార్థులు విజ్ఞాన ప్రదర్శనల్లోని వివిధ ప్రాజెక్టులను పరిశీలిస్తూ, ఇంటరాక్టివ్ సెషన్లలో చురుకుగా పాల్గొంటూ కనిపించారు. దక్షిణ భారతదేశానికి చెందిన ఆరు రాష్ట్రాల నుంచి వచ్చిన విద్యార్థులు తమ మార్గదర్శక ఉపాధ్యాయులతో కలిసి ఈ విజ్ఞాన ప్రదర్శనలో పాల్గొని, తమ వినూత్న ప్రాజెక్టులు, ఆలోచనలను ప్రదర్శించారు. స్మార్ట్ దోమల నివారణ జాలం, ప్రధానమంత్రి సూర్య ఘర్ ఉచిత విద్యుత్ పథకం






(ఆంధ్రప్రదేశ్), సెన్సార్ల సహాయంతో నడుస్తున్న బస్సుల్లో అగ్ని ప్రమాదాలను నివారించే విధానం, పాఠశాల స్థాయిలో వ్యర్థాల నిర్వహణ వంటి అనేక అద్భుతమైన విజ్ఞాన ప్రాజెక్టులు సందర్శకులను ఆకట్టుకున్నాయి. ఈ ప్రదర్శనలు విద్యార్థుల లోతైన శాస్త్రీయ అవగాహనను, వాటిని వాస్తవ జీవిత సమస్యల పరిష్కారానికి వినియోగించే సామర్థ్యాన్ని ప్రతిబింబిస్తున్నాయని ఒక సందర్శక ఉపాధ్యాయుడు తెలిపారు. ప్రదర్శిత ప్రాజెక్టులను నిపుణులైన న్యాయనిర్ణేతలు నిర్దేశిత ప్రమాణాల ప్రకారం మూల్యాంకనం చేశారు. మూడో రోజు నిర్వహించిన ఇంటరాక్టివ్ సెషన్లు విజ్ఞాన ప్రదర్శనకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ రోజున తల్లిదండ్రుల సైతం చురుకైన భాగస్వామ్యం కనిపించడంతో, ఈ కార్యక్రమం అందరికీ అనుభవాత్మకమైన అభ్యాస వేదికగా మారింది. ఎస్?ఐఎస్?ఎఫ్--2026 మూడో రోజు సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలోని 7 జిల్లాల నుంచి 187 పాఠశాలలకు చెందిన సుమారు 10,173 మంది విద్యార్థులు ఈ విజ్ఞాన ప్రదర్శనను సందర్శించినట్లు అంచనా. విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, వినూత్న ఆలోచనలు మరియు అనుభవాత్మక అభ్యాసాన్ని పెంపొందించేందుకు ఈ కార్యక్రమం నిరంతరం కొనసాగుతోందని నిర్వాహకులు తెలిపారు.

# మోడీ కానుకగా పదవ తరగతి విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ

కథలాపూర్ తెలంగాణ పత్రిక జనవరి 21

కరీంనగర్ పార్లమెంటరీ నియోజకవర్గంలో విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రోత్సాహం అందించాలనే సంకల్పంతో కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ప్రారంభించిన "మోడీ గిఫ్ట్" కార్యక్రమం కథలాపూర్ మండలంలో విజయవంతంగా నిర్వహించబడింది. ఈకార్యక్రమంలో భాగంగా తక్కల్లపల్లి, బొమ్మెన, పోతారం, అంబారిపేట, తండ్రియాల, గంభీర్పూర్ గ్రామాలకి చెందిన 10వ తరగతి విద్యార్థులకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ చెన్నమనేని వికాస్ విద్యార్థులకు స్వయంగా సైకిళ్లు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ వికాస్ మాట్లాడుతూ, కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని విద్యార్థులు చదువులో వెనుకబడకుండా ముందుకు సాగాలన్నదే కేంద్ర మంత్రి బండి సంజయ్ లక్ష్యమని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులు పాఠశాలలకు చేరుకునే సమయంలో ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొనిఈ సైకిళ్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రత్యేకంగా అమలు చేస్తున్నారని అన్నారు. ఎన్నికల సమయంలో మాత్రమే కాదు, ప్రజల అవసరాలను ఎప్పటికప్పుడు గుర్తించి స్పందించే నాయకత్వం బండి సంజయ్‌దని డాక్టర్ వికాస్ పేర్కొన్నారు. విద్యే అభివృద్ధికి మూలమని నమ్మే భారతీయ జనతా పార్టీ కరీంనగర్ నియోజకవర్గాన్ని విద్యా కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకొని తమ కుటుంబాలకు, సమాజానికి గర్వకారణంగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు. విద్యార్థులు మద్యం, మత్తు పదార్థాలకు బానిసవకుండా క్రమశిక్షణతో చదువుకోవడంతో పాటు విద్యతోపాటు నైపుణ్యాలను కూడాపెంపొందించుకోవాలనిసూచించారు. మంచిఅలవాట్లు అలవరుచుకుని కష్టపడిచదివి ఉన్నతస్థాయికి చేరుకొని తమకుటుంబాలకు, సమాజానికి గర్వకారణంగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మల్యాల మారుతి, జిల్లా ఉపాధ్యక్షులు రాచమడుగు వెంకటేశ్వరరావు, కిసాన్



మోర్చా జిల్లా అధ్యక్షుడు గోపాల్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు కంటే సత్యనారాయణ, బద్రి సత్యం, వినోద్‌రెడ్డి, గాంధారి శ్రీనివాస్, రాచమడుగు శ్రీనివాసరావు, ధర్మపురిజలంధర్, గడిలగంగా ప్రసాద్, వివిధగ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, తల్లితండ్రులు, అన్నిగ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## కార్పొరేషన్ ఆశావాహుల నుండి దరఖాస్తులు స్వీకరణ

-అధిష్టానం నిర్ణయమే ఫైనల్

-సమిష్టిగా కృషి చేసి కాంగ్రెస్ ను గెలిపిద్దాం

-టిపిసిసి జనరల్ సెక్రెటరీ నాగా సీతారాములు.





భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జనవరి 21

కొత్తగూడెం పట్టణంలో గల జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు త్వరలో జరగనున్న కార్పొరేషన్ పరిధిలోని వివిధ డివిజన్ల నుండి పోటీ చేయు పార్టీ ఆశావాహుల నుండి టిపిసిసి జనరల్ సెక్రెటరీ నాగాసీతారాములు దరఖాస్తులను స్వీకరించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్పొరేషన్ ఎన్నికల్లో సమిష్టిగా పని చేయాలని, అధిష్టానం సర్వే ద్వారా అభ్యర్థుల ఎంపికను నిర్ణయిస్తుందని, కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థుల గెలుపు కోసం కదం తొక్కుదామని, ప్రజా ప్రభుత్వంలో పేదల కోసం తీసుకొచ్చిన అనేక సంక్షేమ , అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలని సూచించారు

## గర్భకోశ వ్యాధుల ఉచిత చికిత్స శిబిరాన్ని ప్రారంభించిన సర్పంచ్ అల్లాటి ప్రభు

సర్పంపేట/దుగ్గొండి జనవరి 21 తెలంగాణ పత్రిక



దుగ్గొండి మండలం లోని చాపలబండ గ్రామంలో జిల్లా పశు గ్రామీణాభివృద్ధి సంస్థ పశుసంవర్ధక శాఖ వారి ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం, నిర్వహించడం జరిగింది ఈ శిబిరంనకు ముఖ్యఅతిథిగా స్థానిక సర్పంచ్.అల్లాటి ప్రభు, ప్రారంబించారు ఈ శిబిరానికి స్థానిక పశువైద్యాధికారిని.డాక్టర్ ఎల్. శారద పి వి సి తొగర్రాయి, డాక్టర్ బి.బాలాజీ పివిసి తిమ్మంపేట హాజరై రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ దూడలకు ప్రతినెలకు ఒకసారి నట్టల మందు 6 నెలల వయస్సు వచ్చే వరకు క్రమం తప్పకుండా తగించాలి ప్రతి రైతు కనీసం 10 గుంటల భూమిలో పచ్చగడ్డి వేసుకోవాలని సూచించారు. ఎన?ర?జీఎస్ పథకం లో రైతులు పశువుల పాకలు నిర్మాణం చేసువాలని సూచించారు. ఈ శిబిరంనకు ఉప సర్పంచ్ బి శిరీష పోతరాజు పశుగణ భివృద్ధి సంస్థ సూపర్వైజర్ . యం డి జహంగీర్, వి ఎల్ వో ఎం డి యాకుబ్ పాషా గోపాలమిత్రులు ఎండి అక్బర్,శెట్టిపల్లి ప్రసాద్, బి లక్ష్మీనారాయణ, కె ప్రసాద్,బి మధుకర్, కె రాజకుమార్, ఎం . కుమార్ గ్రామ రైతు సోదరులు హాజరైనారు ఈ శిబిరంలో 89పశువులు రాగా 21ఎదకు రాని 35దూడలకు నట్టల నివారణ మందులు 6గర్భకోశ వ్యాధులు 13 చూడినిర్ధారణ 19 పశువులకు సాధారణ చికిత్సలు జరిపి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది

## బోధన్ లొ ఘనంగా మార్కండేయ మహర్షి జయంతి

తెలంగాణ పత్రిక బోధన్ మండలం జనవరి 21.



బోధన్ పట్టణంలోని రాకాసిపేట్ లో శ్రీ భక్త మార్కండేయ జయంతి ని ఘనంగా నిర్వహించారు. శ్రీ భక్త మార్కండేయని మందిరంలో బుధవారం ఉదయం నుండి గణపతి పూజ పుణ్యవచనం రుద్రాభిషేకం హారతి నిర్వహించారు. అనంతరం భక్తులు మార్కండేయుని ఉయ్యాలలో ఊపుతూ జోల పాటలు పాడారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆలయానికి విచ్చేసిన భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు బేతి గంగారాం, బిల్ల శంకర్, కమిటీ సభ్యులు బల్ల సత్యానంద్, లోల శంకర్, బొడ్డు పోశెట్టి, జనార్ధన్, ఆడవు నాగరాజు, పూజారులు రాజప్ప మహారాజ్, శివ, సతీష్, భక్తులు ఆలయ కమిటీ కుల సభ్యులు పాల్గొన్నారు.

## ఆధ్యశ్రీ ప్రొడక్షన్ "స్మరణ్ మూవీ" పోస్టల్ రిలీజ్



తెలంగాణ పత్రిక జనవరి 21 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో

ఖమ్మం స్తంభాద్రి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో ఆధ్యశ్రీ ప్రొడక్షన్ చిన్నారి ఆధ్యచేతుల మీదుగా , మూవీ ప్రొడ్యూసర్ ఉపేందర్ యర్రగడ్డ , డైరెక్టర్ మిల్కీ మహేష్ , డి ఓ పి వెంకట ప్రవీణ్ ఆధ్వర్యంలో స్మరణ్ మూవీ పోస్టర్ రిలీజ్ చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో యూనిక్ థియేటర్ స్టూడెంట్స్ , టెడ్డి ఈవెంట్ మేనేజ్మెంట్ , ఈ మూవీలో నటించిన నటీనటులు పాల్గొన్నారు . ఈ కార్యక్రమంలో డైరెక్టర్ మిల్కీ మహేష్ మాట్లాడుతూ ఈ కథను ప్రేక్షకులు మెచ్చే విధంగా కామెడీ , ఎమోషన్ , యాక్షన్ అన్ని జోనర్స్ తో రూపొందించినట్లు తెలియచేశారు . ప్రొడ్యూసర్ ఉపేందర్ యర్రగడ్డ మాట్లాడుతూ ఈ సినిమాను కొత్త కోణంలో ప్రేక్షక ఆదరణ పొందే విధంగా రూపొందించడంలో చాలా కష్టపడ్డామని , అందుకు సహకరించిన టెక్నీషియన్స్ , మరియు నటీనటులు ధన్యవాదాలు తెలియజేశారు . ఈ సినిమాను త్వరలో రిలీజ్ చేయనున్నట్లు డైరెక్టర్ మహేష్ తెలుపగా , ప్రేక్షక దేవుళ్ళందరూ ఆదరించి , ఆశీర్వదించాలని కోరారు .

## వ్యవసాయ సహాయ కేంద్రంలో రాయితీపై పనిముట్ల పంపిణీ

జహీరాబాద్ ప్రతినిధి జనవరి 21(తెలంగాణ పత్రిక)



జహీరాబాద్ వ్యవసాయ సహాయ కేంద్రం నందు జహీరాబాద్ శాసనసభ్యులు మాణిక్ రావు మరియు ఆత్మ కమిటీ చైర్మన్ రామలింగారెడ్డి చేతులు మీదుగా రైతులకు వ్యవసాయ యాంత్రికరణ పథకంలో భాగంగా వ్యవసాయ పనిముట్లు అనగా రోటవేటర్ పవర్ స్ప్రేయర్ బ్యాటరీస్ప్రేయర్ పవర్ విడర్ మొదలగు వ్యవసాయ పనిముట్లను పంపిణీ చేశారు ఈ అవకాశాన్ని అందరూ రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో మాజి మున్సిపల్ చైర్మన్ తంజిం సీనియర్ నాయకులు నామ రవికిరణ్ మాజి సర్పంచ్ లు సురేష్ జగదీష్ వ్యవసాయ సంచాలకులు బిక్షపతి మండల వ్యవసాయ అధికారి లావణ్య వ్యవసాయ విస్తరణ అధికారులు ప్రదీప్ కుమార్ వివిధ గ్రామాల నుంచి వచ్చిన రైతులు పాల్గొన్నారు

## పోతంగల్ లో 108 అంబులెన్స్ వాహనాన్ని తనిఖీ

పోతంగల్ తెలంగాణ పత్రిక జనవరి 21.



పోతంగల్ మండల కేంద్రంలోని 108 అంబులెన్స్ వాహనాన్ని ఆకస్మికంగా ప్రోగ్రామ్ మేనేజర్ జనార్ధన్ తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా అంబులెన్స్ వాహనంలో వాడే మందులను పరికరాలను రికార్డులను పరిశీలించారు ప్రతిరోజు జరుగుతున్న కేసులకు వైద్యం ఏ విధంగా అందిస్తున్నారని పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఈఎంటి నారాయణ పైలెట్ ఎండి ఖలీమ్ విధి నిర్వహణలో జాగ్రత్తలను పాటిస్తూ గ్రామంలోని వైద్య సేవలను చురుకుగా అందించాలని సూచించారు. గ్రామాలలోని పేషెంట్లను సకాలంలో వైద్యం కొరకు ఆసుపత్రికి తీసుకెళ్లాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో పైలట్ కలీం ఈఎంటి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కన్న తండ్రి పై కనికరం చూపని కుమారుడు

-తండ్రి రాళ్లు కొట్టి రక్షకుడిని చేస్తే బక్షకుడి గా మారిన కుమారుడు
-ఇల్లు ఖాళీ చేయాలని తండ్రి కి కోర్టు నుంచి నోటీసులు
-తమ్ముడు కులాంతర వివాహం చేసుకోవడం తో తండ్రి పై కక్ష్య...?

నడిగూడెం, జనవరి 21(తెలంగాణ పత్రిక)



కుమారుడిని ప్రయోజుకుని చేయాలనే తపన తో తన కష్టం కుమారుడికి కనిపించకుండా ఉన్నత చదువులు చదివించి బిఎస?స్ కానిస్టేబుల్ ఉద్యోగం వచ్చే వరకు కుమారుడుకి ఎలాంటి కష్టం రాకుండా చూసుకున్న తండ్రి కి తిండి పెట్టాల్సిన కుమారుడు బక్షకుడిగా మారి తండ్రి ని ఇంటిని ఖాళీ చేయాలని కోర్టు నుండి నోటీసులు ఇప్పించిన ఘటన మండలం లోని చాకిరాల గ్రామం లో చోటుచేసుకుంది.బాధితుడు గుంజా లక్ష్మయ్య తెలిపిన వివరాల ప్రకారం నా పెద్ద కుమారుడు వెంకటేశ్వర్లు గత కొన్ని సంవత్సరాల క్రితం గ్రామ పంచాయతీ కార్యాలయంలో నా తండ్రి ఆరోగ్యం బాగాలేదని చెప్పి అతని పేరు పై ఇంటిని రిజిస్టర్ చేయించుకోని 2025 లో నా,నా చిన్న కుమారుడు అనుమతి లేకుండా నా పెద్ద కుమారుడు తన భార్య పేరు పై ఇంటిని రిజిస్ట్రేషన్ చేయించుకొని నేడు ఇంటిని ఖాళీ చేయాలని కోర్టు నుండి నోటీసులు పంపించాడని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు.నా కుమారుడు ప్రయోజుకుని చేయడం కోసం నల్ల రాళ్లు కొట్టి జీవనం సాగించి కుమారుడిని ఉన్నత స్థాయికి తీసుకొస్తే నేడు ఏమిలేని అనాథ ను చేయడానికి ప్రయత్నం చేస్తున్నాడని ఆయన వాపోయాడు.చిన్న కుమారుడు కులాంతర వివాహం చేసుకోవడం తో కక్ష్య సాధింపు గా నా అనుమతి లేకుండా ఇంటిని రిజిస్ట్రేషన్ చేయించుకొని నన్ను ఇబ్బందులకు గురి చేస్తున్న నా పెద్ద కుమారుడి పై చట్ట పరమైన చర్యలు తీసుకొవాలని ఆర్డివో కు పిర్యాదు చేస్తే ఆర్డివో కు పై అధికారులతో ఫోన్ లు చేయించి ఇబ్బంది పెడుతున్నాడని,తాను బ్రెన్ స్టోక్ తో హాస్పిటల్ లో చేరితే కనీసం మందులు కూడా ఇప్పించలేదని, నా చిన్న కుమారుడు అన్ని తానే చూసుకుంటున్నాడని నా పెద్ద కుమారుడిపై చర్యలు తీసుకొవాలని బాధితుడు వేడుకుంటున్నాడు.

## అభివృద్ధి పనులను పరిశీలించిన కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి

-రూ.69 లక్షలతో ఉప్పల్ స్వరూప్ నగర్ లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జనవరి 21 తెలంగాణ పత్రిక



ఉప్పల్ డివిజన్ లో అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నాయి కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు అందులో భాగంగానే బుధవారం ఉప్పల్ కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి ఉప్పల్ స్వరూప్ నగర్ లో విస్తృతంగా పర్యటించారు ఈ కాలనీల్లో 69 లక్షల తో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణంపనులను హెచ్ ఎం డబ్ల్యు ఎస్ అధికారి సత్యనారాయణ కాలనీ వాసులతో కలిసి పరిశీలించారు తొందరలోనే స్వరూప్ నగర్ లో సీసీ రోడ్ల నిర్మాణం పనులు జరుగుతాయని కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి తెలిపారు ఈ కార్యక్రమం లో హెచ్ ఎం డబ్ల్యు ఎస్ మేనేజర్ సత్యనారాయణ స్వరూప్ నగర్ కాలనీ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ మోహన్ రెడ్డి ఆనంద్ ప్రభుపిసటి అంజి రెడ్డి హనుమంత్ నాగేందర్ జ్ఞానేశ్వర్ లూకాస్ సల్ల ప్రభాకర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి సంతోష్ అమర్ వెంకటేశ్వర రావు రామకృష్ణ హనుమాన్ వెంకటేష్ రమేష్ సురేష్ లక్ష్మణ్కుమార్ పాల్గొన్నారు

# నన్ను రాజకీయంగా బలి చేయడానికే కర్ల రాజేశ్ మరణం

-ఉత్తమ్ దంపతుల ప్రోద్భలంతోనే ఈ హత్య
-కర్ల రాజేష్ ది ముమ్మాటికి పోలీస్ హత్యనే
-అఖిలపక్ష సమావేశంలో మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

కోదాడ : జనవరి 21 (తెలంగాణ పత్రిక)

బొల్లం మల్లయ్య యాదవ్ ను వ్యక్తిని రాజకీయంగా బలి చేయడానికి ఉత్తమ్ దంపతుల ఆదేశాలతోనే అమాయకుడైన దళిత యువకుడు కర్ల రాజేష్ ని పోలీసులు చిత్ర హింసలకు గురిచేసి అతని హత్యకు కారణమయ్యారని కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. కర్ల రాజేష్ లాకప్ డెత్ కారకులైన పోలీసులపై మరియు ఇతర శాఖల అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బుధవారం కోదాడ పట్టణంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ముఖ్యఅతిథిగా ఏర్పాటు చేసిన అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ పాల్గొని తీవ్ర ఆవేదనతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .రాష్ట్రంలో వేల కోట్ల రూపాయల కుంభకోణాలు, కోదాడలో ఎన్నో అక్రమాలు జరుగుతున్నా పట్టించుకోని ప్రభుత్వం, కేవలం సీఎం రిలీఫ్ ఫండ్?కు సంబంధించిన 12 లక్షల రూపాయల విషయంలో కార్ల రాజేశ్ అనే ఒక దళిత యువకుడిని లక్ష్యంగా చేసుకుని అతన్ని చిత్రహింసలకు గురిచేసిందని విమర్శించారు. ఈ మొత్తం వ్యవహారం వెనుక ఉత్తమ్ దంపతుల ప్రత్యక్ష--పరోక్ష ప్రోద్బలం ఉందని, వారి ఆదేశాల మేరకే స్థానిక పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శిస్తూ దళిత--బహుజన యువకులను వేధింపులకు గురిచేశారని ఆరోపించారు. కేవలం 1 లక్ష రూపాయలకు సంబంధించిన అంశంలో కర్ల రాజేష్?ను పోలీస్ స్టేషన్?కు పిలిపించి కొన్ని రోజుల పాటు నిర్బంధించి,



శారీరకంగా మరియు మానసికంగా తీవ్రంగా హింసిస్తూ, ఈ కేసులో మల్లయ్య యాదవ్ పేరు చెప్పాలని పోలీసులు బలవంతం చేశారని తెలిపారు. రాజేష్ తన పేరు చెప్పకపోవడంతోనే మరింత చిత్రహింసలకు గురిచేసి చివరకు అతని ప్రాణాలు తీశారని ఆవేదన వ్యక్తం చేశారు. జీవితంలో ఏ సంఘటనకైనా కృంగిపోని నేను రాజేశ్ మరణంతో తీవ్ర మనోవేదనకు గురయ్యాను. ఒక దళిత యువకుడు రాజేశ్ అనే వ్యక్తిని ఈ రాజ్యం హత్య చేసిందని, ఈ విషయంకు రాజకీయ రంగు అంటుకోకూడదని మనసులో బాధ ఉన్నా రాజేశ్ కుటుంబానికి న్యాయం జరగాలని అంత్యక్రియల్లో కూడా పాల్గొనలేదు ఆ కుటుంబాన్ని పరామర్శించలేదు. ఇంత పెద్ద సంఘటన జరిగిన తర్వాత కూడా ప్రభుత్వంలో కూడా స్థానిక ప్రజాప్రతినిధులలో కూడా చలనం రాలేదు. మాదిగ జాతిపిత, పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ స్వయంగా రంగంలోకి దిగి పెద్ద పెద్ద దర్యాప్తు సంస్థలు చేయలేని విధంగా స్పష్టమైన ఆధారాలు సేకరించి ప్రభుత్వానికి సమర్పిస్తే కానీ ప్రభుత్వంలో చలనం రాలేదు. స్పష్టమైన ఆధారాలు చూపించినప్పటికీ, రాజేశ్ మరనానికి ప్రత్యక్ష కారకులైన SI సురేశ్ రెడ్డి పై చర్యలు తీసుకోకుండా సంబంధం లేని పోలీసు అధికారుల మీద తూతూ మంత్రంగా చర్యలు తీసుకున్నారని, చనిపోయి ఇప్పటికీ 60 రోజులు గడుస్తూ పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపట్టినా ఎస్సై సురేశ్ రెడ్డి పై చర్యలు తీసుకోకుండా అడ్డుకుంటున్నది మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దంపతులు కాదా అని ప్రశ్నించారు. రాజకీయంగా నన్ను అణగదొక్కాలని ఉత్తమ్ గత 20 సంవత్సరాలుగా చేయని ప్రయత్నం లేదని, అవేవి సఫలం కాకపోవడంతో ఇలాంటి చిల్లర ప్రయత్నాలు చేశారని, రాజకీయంలో కోట్ల రూపాయలు నష్టపోయిన నేను ఈ 12 లక్షల రూపాయలకు ఆశపడ్డానంటే ప్రజలు ఎలా దీనిని నమ్ముతారని ఉత్తమ్ దంపతులను ప్రశ్నించారు. రాజేశ్ కుటుంబానికి న్యాయం జరిగే విషయంలో మా పోరాటాలు మేము నిర్వహిస్తామని, అలాగే మంద కృష్ణ మాదిగ ఏ పిలుపునిచ్చినా దానికి మా పూర్తి మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు.

# త్రిపుర రాష్ట్ర గవర్నర్ ఆతిథ్యంలో పట్టణ ప్రముఖులు

తెలంగాణ దినపత్రిక జనవరి.21.బోధన్ మండలం:

సంక్రాంతి పండుగ సందర్భంగా పట్టణ ముఖ్య ప్రముఖులైన కొడాలి కిషోర్ , విజయ్ కుమార్, సూర్య ప్రకాష్ , శశిభూషణ్, యం. కే చౌదరి, అడ్వకేట్ నర్సింహారెడ్డి. పురప్ర ముఖలు సుబ్బారావు, లు, కుటుంబ సమేతంగా అస్సాం, మేఘాలయ, త్రిపుర, రాష్ట్ర విహారయాత్ర కు వెళ్ళిన భాగంగా త్రిపుర గవర్నర్ ఇంద్రసేనా రెడ్డి ని పుష్ప గుచ్చం శాలువాతో ఘనంగా సత్కరించి మర్యాద పూర్వకంగా పట్టణ ప్రముఖులు కలిశారు. ఈ సందర్భంగా గవర్నర్ తెలుగు బృందాన్ని లోక్ సభకు ఆత్మీయంగా ఆహ్వానించి ఎంతో ఆదరాభి మానాలతో అతిథ్యాన్ని



అందించడమే. కాకుండా తెలుగు బృంద సభ్యులందరికీ బహుమతులతో అందచేసి సత్కరించారని తెలిపారు. త్రిపురలోనీ పర్యాటక ప్రదేశాల విశిష్టతను ప్రత్యేకతల గవర్నర్ స్వయంగా



వివరించడం ప్రత్యేక గుర్తింపును తెచ్చిందని అన్నారు. అదేవిధంగా తమ క్షేమ సమాచారాలను కనుక్కోవడం పు గవర్నర్ ఆనందం వ్యక్తం చేశారు. పట్టణ స్థానిక ప్రముఖులు ఇంద్రసేనారెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

## రథోత్సవ వేడుకల్లో అంతర్రాష్ట్ర ఒంగోలు జాతి పశు ప్రదర్శన -- బండలాగుడు పోటీలు

-కిష్టారెడ్డిపేటలో వేణుగోపాలస్వామి రథోత్సవానికి ప్రత్యేక ఆకర్షణగా పశుసంపద ప్రదర్శన
-మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర రావు

వనపర్తి జిల్లా (తెలంగాణ పత్రిక) జనవరి 21

పెబ్బేరు పట్టణ కేంద్రం: పశుసంపదను పంచప్రాణాలుగా భావించడం భారతీయ సంస్కృతికి నిదర్శనమని మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్ రావు అన్నారు. కిష్టారెడ్డిపేట, చెలిమిళ్ల గ్రామంలో శ్రీశ్రీశ్రీ వేణుగోపాలస్వామి రథోత్సవం సందర్భంగా మూడు రోజులుగా కొనసాగుతున్న అంతర్రాష్ట్ర ఒంగోలు జాతి పశు ప్రదర్శన, బండలాగుడు పోటీలను ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తరపున శుభాకాంక్షలు తెలిపారు. వ్యవసాయం పై మక్కువతో రైతులు పశు పోషణ చేస్తూ తమ ఎద్దులను పంచప్రాణాలుగా చూసుకుంటారని, బండలాగుడు వంటి సంప్రదాయ క్రీడల్లో వాటికి ప్రావీణ్యం కల్పిస్తూ భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షిస్తున్నారని కొనియాడారు. ఇలాంటి క్రీడలు ప్రజల్లో ఐక్యతను



పెంపొందించి సోదరభావంతో మెలిగే వాతావరణాన్ని సృష్టిస్తాయని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం బండలాగుడు పోటీల్లో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని, శక్తిమేరకు సహకరిస్తానని తెలిపారు. అలాగే ప్రతి ఏడాది తన మాతృమూర్తి రావుల పద్మమ్మ పేరిట బహుమతిని అందజేస్తున్నట్లు వెల్లడించారు. ఉత్సాహంగా పోటీలను నిర్వహించిన నిర్వాహకులు రామన్ గౌడ్, రామకృష్ణ, మోహన్, కృష్ణారెడ్డి, శంకరయ్య, నాగిరెడ్డి, కృష్ణయ్య, నాగరాములు, అంజిలను అభినందించి సన్మానించారు. అనంతరం నిర్వాహకులు రావుల చంద్రశేఖర్ రావును ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా



శ్రీశ్రీశ్రీ చౌడేశ్వరి దేవి ఉత్సవాల సందర్భంగా జాతరలో ప్రజలకు, తన సహచరులకు రావుల చంద్రశేఖర్ రావు, జిలేబిలు పంచిపెట్టారు. అనంతరం శ్రీ శ్రీ శ్రీ చౌడేశ్వరి దేవి దర్శించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, వనరాములు, కర్రీస్వామి, రాజశేఖర్, దిలీప్ రెడ్డి, పెద్దింటి వెంకటేష్, ఎద్దుల సాయికుమార్, ఎల్లా రెడ్డి ఆనంద్, రామ, కృష్ణ, గోపిబాబు, వడ్డేర రమేష్, శంకర్ నాయుడు, గోవిందు నాయుడు, మహేష్, రాము, వెంకటేష్, వసంత్ రావ్, యాదయ్య, సాగర్, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ డివిజన్‌కు భారీగా నిధుల మంజూరు

-వివిధ అభివృద్ధి పనులకు రూ.4.22 కోట్ల నిధులు
-సీఎం రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపిన కార్పొరేటర్ రజిత పరమేశ్వర్‌రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జనవరి 21 తెలంగాణ పత్రిక

ఉప్పల్ డివిజన్‌కు మరోసారి భారీగా నిధులు మంజూరు అయ్యాయి. ఏకంగా రూ.4.22 కోట్ల నిధులతో వివిధ అభివృద్ధి పనులను చేపట్టనున్నారు నిధుల మంజూరుకు కృషి చేసిన సీఎం రేవంత్‌రెడ్డి కిఉప్పల్ నియోజకవర్గం అభివృద్ధికి బాటలు వేస్తున్న మందుముల పరమేశ్వర్‌రెడ్డికి ఈ సందర్భంగా కార్పొరేటర్ మందుమల రజిత పరమేశ్వర్‌రెడ్డి ధన్యవాదాలు తెలిపారు త్వరలోనే మిగతా కాలనీలలో అభివృద్ధి పనులకు కూడా భారీ నిధులను మంజూరు చేయించనున్నట్టుగా ఈ సందర్భంగా రజిత పరమేశ్వర్‌రెడ్డి చెప్పారు గ్రేటర్‌లోనే ఉప్పల్ డివిజన్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్టుగా తెలిపారు

**మంజూరైన నిధులు.. చేపట్టబోయే పనుల వివరాలు**

-ఉప్పల్ డివిజన్‌లోని ఉప్పల్‌హిల్స్, కురుమనగర్‌లలో రూ.79 లక్షలతో సీవరేజ్ డ్రైన్ నిర్మాణం
-ఉప్పల్‌లోని పద్మావతికాలనీ, వెంకటేశ్వరకాలనీలలో రూ.95 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం.
-ఉప్పల్‌హిల్స్, కురుమనగర్‌లలో రూ.1.72 కోట్లతో సీసీ రోడ్డు నిర్మాణం
-ఉప్పల్‌లోని మల్లిఖార్జుననగర్‌లో రూ.76 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం



# ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని కలిసిన అఖిలపక్ష నాయకులు

**-డీలిమిటేషన్లో ఉప్పల్ విభజన సరిగాలేదన్న ం అఖిలపక్ష నాయకులు**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జనవరి 20 తెలంగాణ పత్రిక

ఉప్పల్ డివిజన్ విభజన విషయంలో అధికారుల తీరుపై తగుచర్యలు తీసుకోవాలని కోరుతూ ఉప్పల్ డివిజన్ అఖిలపక్ష కమిటి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని సైనిక్ పూరి లోని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి నివాసం లో కలిసి విన్నవించారు ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో బిజెపి డివిజన్ అధ్యక్షుడు మార్నెని పణీందర్ శామీర్ పేట ధర్మారెడ్డి శ్రీధర్ గుప్త విఠల్ సీపీఎం నేతలు నాగరాజు వెంకన్న అలాగే టీడీపీ నేతలు పబ్బతి శేఖర్ రెడ్డి హేమంత్ గౌడ్ బిఆర?స్ సీనియర్ నేతలు



అరటికాయల భాస్కర్ పూడూరి జితేందర్ రెడ్డి మేకల మధుసూధన్ రెడ్డి అన్య బాలకృష్ణ లేతాకుల రఘపతిరెడ్డి పిల్లి నాగరాజు తదితరులు ఎమ్మెల్యే ని కలిసి వినతి పత్రం అందజేశారు డివిజన్ లో



సుమారు 80వేల మంది ఓటర్లను ఏర్పాటు చేశారని డివిజన్ విభజన సరిగ్గా చేయలేదని పేర్కొన్నారు దీనిపై తగు చర్యలు తీసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో పలువురు పార్టీల నేతలు పాల్గొన్నారు

# విద్యార్థులు లక్ష్య సాధనకు కృషి చేయాలి

**-జిల్లా ప్రధాన కార్యదర్శి పురావస్తు గోపాల కిషన్**

ముధోల్:జనవరి21(తెలంగాణ పత్రిక)

విద్యార్థులు లక్ష్య సాధనకు కృషి చేయాలని శ్రీ సరస్వతి శిశు మందిర్ నిర్మల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పురావస్తు గోపాల కిషన్ పేర్కొన్నారు. బుధవారం ముధోల్ మండల కేంద్రంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పోషకుల అవగాహన సదస్సులో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... వార్షిక పరీక్షలను దృష్టిలో ఉంచుకొని విద్యార్థులు పాఠశాలకు హాజరై 100% ఉత్తీర్ణతను సాధించాలన్నారు. విద్యార్థులు అనుకున్న




లక్ష్యాల వైపు పయనించాలని కోరారు. నిర్మల్ జిల్లా ఉపాధ్యక్షులు ధర్మపురి సుదర్శన్ మాట్లాడుతూ... విద్యార్థులకు మొబైల్ ఫోన్లకు, చెడు వ్యసనాలకు దూరంగా ఉంచాలని సూచించారు. విద్యార్థులు శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండాలన్నారు. సబ్జెక్టుల వారీగా విషయాలపైన ప్రదర్శనలను ప్రదర్శించారు. దీంతో తమ పిల్లల చదువుపై సలహాలు సూచనలు అందజేయాలని ఉపాధ్యాయులు పోషకులు కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కార్యదర్శి వేద్ పాఠక్ నిశికాంత్ , ప్రధానోపాధ్యాయులు సారథి రాజు, పోషకులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు

# ఏక్లాస్ పూర్ లో ముగిసిన క్యాన్సర్ స్క్రీనింగ్ కంటి వైద్య శిబిరాలు





కోటగిరి తెలంగాణ పత్రిక జనవరి 21.

నిజామాబాద్ జిల్లా కోటగిరి మండలంలోని ఏక్లాస్ పూర్ గ్రామంలో గుమ్మడి ఫౌండేషన్ (శౌరిస్ రాజ్ హోమ్), అనాధ ఆశ్రమంలో రెండు రోజులుగా క్యాన్సర్ కంటి వైద్య ఉచిత శిబిరాలను నిర్వహించారు. రెండు రోజులపాటు ఈ శిబిరంలో సుమారుగా బసవతారకం ఆసుపత్రి వారు 400 మందికి పరీక్షలను నిర్వహించారు. లైన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ బోధన్ కంటి ఆసుపత్రి వారు 350 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ్రమ వ్యవస్థాపకులు గుమ్మడి సుచిత్ర శ్రీధర్ మాట్లాడుతూ... గ్రామంలోని ప్రజలు నిత్యం రోజువారి పనిలో నిమగ్నమై ఉంటారు కనుక వారి ఆరోగ్య విషయాలను శరీరంలోని పలు రకాల పరీక్షలు చేసుకోవడానికి సమయాన్ని దొరకక పోవడంతో కోటగిరి పోతంగల్ మండలాలలోని వివిధ గ్రామాల ప్రజలకు ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ కంటి వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి వారి ఆరోగ్య సమస్యలను తెలుసుకునే విధంగా ఈ క్యాంపుని నిర్వహించడం జరిగిందన్నారు. బసవతారకం విండో అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రి వైద్యులకు వైద్య సిబ్బందికి కె.వి.రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ లైన్స్ క్లబ్ ఆఫ్ బోధన్ ఆసుపత్రి వైద్యులకు సిబ్బందికి మా స్వగ్రామమైన ఏక్లాస్ పూర్ గ్రామంలో సేవలు అందించినందుకు ప్రత్యేక కృతజ్ఞత ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఏక్లాస్ పూర్ ఏ క్లాస్ పూర్ క్యాంప్ సర్పంచులు మాట్లాడుతూ...గుమ్మడి ఫౌండేషన్ వ్యవస్థాపకులు సుచిత్ర శ్రీధర్ ఉచిత మెగా క్యాన్సర్ కంటి వైద్య శిబిరాలను నిర్వహించి కోటగిరి పోతంగల్ మండలాల్లోని వివిధ గ్రామ ప్రజలకు ఆరోగ్య విషయంలో వివిధ రకాల స్కానింగ్లు అల్ట్రాసౌండ్ పలు రకాల పరీక్షలను ఉచితంగా నిర్వహించి వారి ఆరోగ్యం పట్ల పలు రోగాలను తెలుసుకునే విధంగా క్యాంపు నిర్వహించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు ఈ కార్యక్రమంలో గుమ్మడి వ్యవస్థాపక వ్యవస్థాపకులు సుచిత్ర శ్రీధర్ మాజీ జెడ్పిటిసి శంకర్ పటేల్ సర్పంచులు ఇర్వంతరావు పటేల్ వెల్లంకి సీతా కుమారి శ్రీహరి రంగదాసు చౌదరి ఉపసర్పంచ్ కర్రేవార్ శ్రీకాంత్ కోటగిరి విద్యుత్ ఏఈ బుచ్చిబాబు దుర్గాప్రసాద్ వివిధ గ్రామాల సర్పంచులు మాజీ ఎంపీటీసీలు ఆశ్రమ నిర్వాకులు నీరడి మధు ఆశ్రమ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వివిధ పార్టీలకు రాజీనామా ఎమ్మెల్యే దొంతి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక

**-పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్ కండువా కప్పి సాధారంగా పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**

నర్సంపేట జనవరి 21 తెలంగాణ పత్రిక

నర్సంపేట సర్వపురం 6వ వార్డుకు చెందిన బీఆర?స్ పార్టీ నేతలు పోతిరెడ్డి నరసింహారెడ్డి, పాకనాటి బుచ్చిరెడ్డి, దుబ్బాక భాస్కర్ రెడ్డి, పాలకుర్తి జనార్ధన్, చంబాల రాజు, పలువురు బీఆర?స్ పార్టీకి చెందిన నేతలు బుధవారం రోజు స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నర్సంపేట నియోజకవర్గ శాసనసభ్యులు పెద్దలు దొంతి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది..ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్, ఓబీసీ జిల్లా అధ్యక్షులు ఓర్సు తిరుపతి, వార్డు అధ్యక్షులు పున్నం నరసింహారెడ్డి, వార్డు వర్కింగ్ ప్రెసిడెంట్ కొప్పు అశోక్, వార్డు ప్రధాన కార్యదర్శి ఈదుల శ్రీను, పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ధోని కీర్తన, వార్డు ప్రచార కార్యదర్శి ధోని చేరాలు, వార్డు యూత్



అధ్యక్షులు ఎడ్ల మధు, ఎర్రబెల్లి మల్లయ్య, కూచన రాజు, బుద్దే లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు..

# ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలి. డిఎస్పీ శ్రీనివాస్ రెడ్డి

కోదాడ : జనవరి 21(తెలంగాణ పత్రిక)

కోదాడ పట్టణంలో కోదాడ పట్టణ ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత అవగాహన ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం నందు కోదాడ డివిజన్ డిఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, పట్టణ సీఐ శివ శంకర్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ జిలాని, ఆర్టీసి డివిజన్ మేనేజర్, పట్టణ ట్రాఫిక్ ఎస్సై అంజిరెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా డిఎస్పీ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను అరికట్టడానికి, ప్రజలలో ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించాలనే దృఢ సంకల్పంతో రాష్ట్ర వ్యాప్తంగా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినూత్న కార్యక్రమమే అరైవ్ అలైవ్ అని దీనిని పోలీస్ శాఖ తరపున విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లి రోడ్డు భద్రత పట్ల అవగాహన కల్పిస్తామని తెలిపారు.




# ఉప్పల్ ఓల్డ్ విలేజ్ లో కోటి 25 లక్షల తో సీసీ రోడ్,నిర్మాణ పనులు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జనవరి 21 తెలంగాణ పత్రిక

ఉప్పల్ లోని ఓల్డ్ విలేజ్(భరత్ నగర్)లో కోటి 25 లక్షల రూపాయల తో సీసీ రోడ్డు పనులు పరిశీలించారు ఇటీవలనే కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి కాలనీల్లో పర్యటించిన సందర్భంగా సీసీ రోడ్డు,డ్రైనేజీ పనులను చేయిస్తానని హామీ ఇచ్చిన విషయం తెలిసిందే కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి ఏఈ రాజ్ కుమార్ తో కలిసి ఓల్డ్ భరత్ నగర్ లోని మాల్ మైసమ్మ దేవాలయం ఏరియాలో జరుగుతున్న పనులను పరిశీలించి సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు త్వరలోనే ఉప్పల్ డివిజన్?లోని మిగత ప్రాంతాలలో పెండింగ్?లో ఉన్న ఒపెన్ డ్రైనేజీ సీసీ రోడ్డు నిర్మాణ పనులను కూడా చేపట్టాలని అధికారులకు సూచించారు ఈ కార్యక్రమంలో కాయల శీను, లింగంపల్లి రామకృష్ణ మహంకాళి రాజు తెలకల మోహన్ రెడ్డి సల ప్రభాకర్ రెడ్డి పోగుల సోమ్ రెడ్డి కాయల చందు బోరంపేట రాము బోరంపేట రవి పండ్ల మల్లేష్ పుల్లల నరేష్ కావాలి హరి పండ్ల లావణ్య పండ్ల అమరావతి కావలి రాము రంగుల శేఖర్ పండ్ల శ్రీకాంత్ శివాజీ బరంపేట అఖిల్ బన్నీ పూజారి హనుమంతు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు

# రెక్కాడితే గానీ డొక్కాడని పేద కుటుంబానికి అండగా నిలిచిన ఇ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్

**-రోడ్డు ప్రమాదంలో కాలు కోల్పోయిన యువకుడికి అండగా**
**-కృత్రిమ కాలు అమర్చి మానవత్వాన్ని చాటుకున్న ఇ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్**

చందూర్ తెలంగాణ పత్రిక జనవరి 21



రోడ్డు ప్రమాదంలో నడవడికను దూరం చేసింది. అసలే రెక్కాడితే గాని డొక్కాడని నిరుపేద కుటుంబం ..నేనున్నానంటూ ముందుకు వచ్చిన ఇ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ ఆ యువకుడికి మళ్ళీ నడిచే ధైర్యాన్ని ఇచ్చింది.మునుగోడు మండలం కలవలపల్లికి చెందిన వంటేపాక గణేష్ వాటర్ ప్యూరిఫైయర్ టెక్నీషియన్ గా పని చేస్తూ, ముంబైలో కూలి పని చేసే తండ్రి దశరథకు చేదోడు వాదోడుగా ఉంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. నాలుగు నెలల క్రితం దేవరకొండలో పని ముగించుకుని తిరిగి వస్తుండగా, నల్గొండ సమీపంలో కారు ఢీకొట్టింది. ఆ ప్రమాదంలో గణేష్ కుడి కాలు కోల్పోయాడు. కాలు లేకపోతే పనికి వెళ్ళలేను.. పని చేయకపోతే ఇల్లు గడవదు అని కుమిలిపోతున్న గణేష్ గురించి తెలుసుకున్న ఇ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ ఇరుగదిండ్ల భాస్కర్ అభయహస్తం అందించారు. అతనికి కృత్రిమ కాలును ఉచితంగా అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఇ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్ మాట్లాడుతూ భవిష్యత్తులో గణేష్ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు. పేదరికంతో ఏ ఒక్కరూ విద్య ,వైద్యానికి, ఉపాధికి దూరం కాకూడదన్నదే తమ ఫౌండేషన్ లక్ష్యమని పేర్కొన్నారు.

# మూడు ఇసుక ట్రాక్టర్ల సీజ్ నిందితులపై కేసు నమోదు

గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 21



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట ఎస్సై అనిల్ కుమార్ పత్రిక ప్రకటన ద్వారా తెలియజేస్తూ మండల కేంద్రంలో బుధవారం రోజున ఉదయం పెట్రోలింగ్ చేస్తున్న మా పోలీస్ సిబ్బందికి మానేరు వాగు నుండి ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న గంభీరావుపేట కు చెందిన రెండు ఇసుక ట్రాక్టర్లు లక్ష్మీపురం తండాకు చెందిన ఒక ట్రాక్టర్ ను పట్టుకొని సీజ్ చేసిన నిందితులపై కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు

# పాఠశాలల్లో విద్యార్థులకు రోడ్డు రవాణా భద్రతపై అవగాహన



కామారెడ్డి, జనవరి 21,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు--2026ను పురస్కరించుకొని జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా పరిధిలోని చిన్న మల్లరెడ్డి, తాడ్వాయి మరియు డొంగ్లీ ప్రాంతాల్లో ఉన్న పలు పాఠశాలల్లో రహదారి భద్రతపై అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ కార్యక్రమాలు జిల్లా పరిషత్బాలికల పాఠశాల (చిన్న మల్లరెడ్డి), తాడ్వాయి కేజీబీవీ, సోషల్ వెల్ఫేర్ పాఠశాలలు డొంగ్లీ జడ్పీహెచ?స్ పాఠశాలలో నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా సహాయక మోటార్ వాహనాల తనిఖీ అధికారులు శంకర్, స్నిగ్ధ, రఫీ, శ్రవణ్, ఉదయ్ మరియు మధుకర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి రహదారి భద్రతకు ప్రచారకర్తగా మారాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారి ప్రాణాలను కాపాడడంలో 'గోల్డెన్ అవర్' అత్యంత కీలకమైనదని వివరించారు. అలాగే ప్రతి విద్యార్థి ప్రథమ చికిత్సపై ప్రాథమిక అవగాహన కలిగి ఉండటం ఎంతో అవసరమని తెలిపారు. రోడ్డు ప్రమాద బాధితులకు సహాయం చేసే గుడ్ సమారిటన్?లకు ప్రభుత్వం అందిస్తున్న చట్టపరమైన రక్షణలు మరియు ప్రోత్సాహకాలను విద్యార్థులకు వివరించారు. రహదారి భద్రతా నియమాలను ప్రతి ఒక్కరూ కచ్చితంగా పాటించాలని, ఈ అవగాహనను తమ తల్లిదండ్రులు మరియు కుటుంబ సభ్యులకు కూడా చేరవేయాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో రహదారి భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు. చిన్న వయసులోనే రహదారి భద్రతపై అవగాహన కల్పించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో సహాయక మోటార్ వాహనాల తనిఖీ అధికారులు, ఉపాధ్యాయులు, సిబ్బంది మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బిజెపి నేత మాసం గణేష్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం





కరీంనగర్‌టౌన్,జనవరి21(తెలంగాణ పత్రిక)

39 వ డివిజన్ బిజెపి నాయకులు, ఈస్ట్ జోన్ ప్రధాన కార్యదర్శి, కంటెస్టెడ్ కార్పొరేటర్ మాసం గణేష్ ఆధ్వర్యంలో బుధవారం రోజున డివిజన్లోని వరసిద్ధి కాలనీ లో శ్రీ శ్రీ శ్రీ బంగారు మైసమ్మ తల్లి గుడి దగ్గర ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. మెడికవర్ హాస్పిటల్, వాసన్ ఐ కేర్ కరీంనగర్ వారి సహకారంతో వైద్య శిబిరాన్ని డివిజన్లోని స్థానిక ప్రజల కోసం చేపట్టారు. ఈ వైద్య శిబిరంలో ఉచిత వైద్య పరీక్షలతో పాటు, బరువు, బిపి , జి ఆర్ బి ఎస్, ఈసీజీ, 2డి ఈకో, ఉచిత కంటి పరీక్షలు లను నిర్వహించారు. వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. డివిజన్ ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి వివిధ వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా వైద్యులు అవసరమైన పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు అందించారు. ఇట్టి ఉచిత వైద్య శిబిర ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా సునీల్ రావు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిజెపి నేతలు, కార్యకర్తలు , డివిజన్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనులు వేగవంతం చేయాలి

**-జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

కామారెడ్డి ,జనవరి 21, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



ఇందిరమ్మ ఇళ్ల మార్కవుట్, బేస్ లెవల్ , రూఫ్ లెవల్ , స్లాబ్ లెవెల్ పనుల పురోగతిపై బుధవారం కామారెడ్డి జిల్లా కలెక్టరేట్ లోనిమినీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నిజాంసాగర్, గాంధారి, బాన్సువాడ, పెద్దకొడపగల్, పిట్లం మండలాలతో పాటు కామారెడ్డి, బాన్సువాడ, బిచ్కుంద మున్సిపాలిటీల పరిధిలో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల ప్రగతిని కలెక్టర్ సమీక్షించారు. మండలాలు, మున్సిపాలిటీల వారీగా మార్కవుట్, స్లాబ్ స్థాయిల్లో జరిగిన పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇళ్ల నిర్మాణ పనులు నిర్దేశిత లక్ష్యాల ప్రకారం వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పనుల నాణ్యతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఆలస్యం జరిగితే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. సంబంధిత శాఖల అధికారులు, ఇంజినీరింగ్ సిబ్బంది సమన్వయంతో పనిచేసి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమీక్ష లో పిడి హౌసింగ్ విజయపాల్ రెడ్డి, డిపిఓ మురళీ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యా హక్కుపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ప్రభుత్వాలు కఠినంగా అమలు చేయాలి-డాక్టర్ మారెళ్ళ విజయకుమార్

**-ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ అసోసియేట్**

భద్రాద్రి కొత్తగూడెం జనవరి 22( తెలంగాణ పత్రిక)



ప్రైవేటు పాఠశాలల్లో పేదలకు 25 శాతం సీట్లు--2026--27 అడ్మిషన్లలో తప్పనిసరి అమలు: భారత రాజ్యాంగం హామీ ఇచ్చిన విద్య హక్కు కేవలం నిబంధనలకే పరిమితం కాకుండా, భూమిపై అమలయ్యే హక్కుగా ఉండాలని దేశ అత్యున్నత న్యాయస్థానం మరోసారి స్పష్టం చేసింది. సుప్రీంకోర్టు రైట్ టు ఎడ్యుకేషన్ చట్టం కింద ప్రైవేటు, ప్రభుత్వ సహాయం లేని పాఠశాలల్లో పేద కుటుంబాలకు చెందిన పిల్లలకు 25 శాతం సీట్లు తప్పనిసరిగా కేటాయించాల్సిందేనని చారిత్రక తీర్పు ఇచ్చింది. ఈ తీర్పు ద్వారా విద్య హక్కు అనేది దయాదాక్షిణ్యం కాదని, రాజ్యాంగబద్ధమైన మౌలిక హక్కు అని దేశానికి స్పష్టమైన సందేశం ఇచ్చింది.ఈ తీర్పు దినేష్ బివాజీ అష్టికర్ వర్సెస్ మహారాష్ట్ర ప్రభుత్వం తదితరులు అనే కేసులో వెలువడింది. ఈ కేసు సంఖ్య ప్రత్యేక అనుమతి పిటిషన్ (సివిల్) నంబరు 10105 / 2017. 2026 జనవరి 13న వెలువడిన ఈ తీర్పును న్యాయమూర్తులు పమిడిఘంటం శ్రీ నరసింహా, అతుల్ ఎస్. చంద్రకర్?లతో కూడిన ధర్మాసనం ప్రకటించింది. ఒక పేద కుటుంబానికి చెందిన పిల్లలకు రైట్ టు ఎడ్యుకేషన్ కోటాలో అడ్మిషన్ నిరాకరించబడిన సందర్భం నుంచి ఈ వ్యవహారం దేశవ్యాప్త సమస్యగా మారింది. ఆన్?లైన్ దరఖాస్తు చేయలేదనే కారణంతో హక్కును కాలరాసిన తీరు రాజ్యాంగ ఆత్మకు విరుద్ధమని న్యాయస్థానం అభిప్రాయపడింది.2009లో అమలులోకి వచ్చిన రైట్ టు ఎడ్యుకేషన్ చట్టం భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21-ఏ ఆధారంగా రూపొందించబడింది. ఆరు నుంచి పద్నాలుగు సంవత్సరాల వయస్సు గల ప్రతి బాలుడు ఉచితంగా, తప్పనిసరిగా విద్య పొందాల్సిన హక్కును ఈ చట్టం కల్పిస్తుంది. ఈ చట్టంలోని సెక్షన్ 12 ఉపసెక్షన్ (1)(సి) ప్రకారం ప్రైవేటు, ప్రభుత్వ సహాయం లేని పాఠశాలలు తమ మొదటి తరగతిలో 25 శాతం సీట్లను ఆర్థికంగా వెనుకబడిన వర్గాలు, సామాజికంగా బలహీన వర్గాల పిల్లలకు కేటాయించాలి. ఈ సీట్లకు సంబంధించిన ఫీజులను ప్రభుత్వం చెల్లించాల్సి ఉంటుంది. సమాజంలోని వివిధ వర్గాల పిల్లలు ఒకే తరగతిలో చదువుకోవడం ద్వారా కుల, మత, ఆర్థిక గోడలు కూలిపోవాలన్నదే ఈ చట్టం యొక్క మూల ఉద్దేశం. అయితే అనేక రాష్ట్రాల్లో ఈ నిబంధన కాగితాలకే పరిమితమైంది. డిజిటల్ అజ్ఞానం, భాషా అడ్డంకులు, సమాచారం లేకపోవడం, పాఠశాలల నిర్లక్ష్యం కారణంగా పేద పిల్లలు తమ హక్కును కోల్పోతున్నారు. ఈ పరిస్థితిని తీవ్రంగా పరిగణించిన సుప్రీంకోర్టు, రైట్ టు ఎడ్యుకేషన్ చట్టం సామాజిక మార్పుకు కీలక సాధనమని వ్యాఖ్యానించింది. ఆన్?లైన్ విధానాల పేరుతో పేదలను పక్కన పెట్టడం రాజ్యాంగ విరుద్ధమని స్పష్టం చేసింది. నిరుపేద విద్యార్థులకు మరియు జర్నలిస్టుల పిల్లలకు కూడా ఇది వర్తించాలని దీనికి జిల్లా డీఈవో దృష్టి సాధించాలని డాక్టర్ మారెల్లి విజయ్ కుమార్ ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ అసోసియేట్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు తెలియజేశారు

# కోటగిరిలో పాత్రికేయులకు హెల్మెట్ లు పంపిణీ

**-రుద్రూర్ సీఐ కృష్ణ.**

కోటగిరి తెలంగాణ పత్రిక జనవరి 21.






కోటగిరి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కోటగిరి పోతంగల్ మండలాల పాత్రికేయులకు కోటగిరి ఎస్సై సునీల్ ఆధ్వర్యంలో రుద్రూర్ సిఐ మార్కెట్ కమిటీ చైర్మన్ గాయక్వాడ్ హనుమంతు స్థానిక సర్పంచ్ బర్ల మధుకర్ చేతుల మీదుగా పాత్రికేయులకు హెల్మెట్లను అందజేశారు..ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రతపై గ్రామాలలో ప్రతిరోజు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు.ప్రతి వాహనదారుడు హెల్మెట్ ధరించాలని పాత్రికేయులు ప్రతి పేపర్లో వచ్చే విధంగా వార్తలను ప్రచురించి గ్రామాలలోని వాహనదారులకు తెలిసే విధంగా పేపర్ లో వార్తలు రాయాలన్నారు. పాత్రికేయులతో రోడ్డు భద్రతపై గ్రామాలలోని యువకులకు పలు సూచనలు చేయాలన్నారు. వాహనం నడిపేటప్పుడు ఫోన్ మాట్లాడొద్దన్నారు.రోడ్డు దాటే ముందు నియమ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బర్ల మధుకర్ మార్కెట్ కమిటీ చైర్మన్ గైక్వాడ్ హనుమంతు రుద్రూర్ సిఐ కృష్ణ కోటగిరి ఎస్సై సునీల్ స్థానిక సర్పంచ్ బర్ల మధుకర్ పోలీస్ సిబ్బంది కోటగిరి ఉమ్మడి మండలాల పాత్రికేయుల అధ్యక్షులు ఉపాధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు పాత్రికేయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నాం

**-జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

కామారెడ్డి, జనవరి 21, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)






రాబోయే మున్సిపల్ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని కామారెడ్డిజిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. బుధవారం మున్సిపల్ ఎన్నికల కు సంబంధించి రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా ఎన్నికల అధికారి - కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ జిల్లాలోని నాలుగు మున్సిపల్ లో కామారెడ్డి మున్సిపల్ పరిధిలో వార్డులు 49, బిచ్కుంద మున్సిపల్ పరిధిలో 12 వార్డులు, బాన్సువాడ మున్సిపల్ పరిధిలో 19 వార్డులు, ఎల్లారెడ్డి మున్సిపల్ పరిధిలో 12 వార్డులలో ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఎన్నికలు నిర్వహించేందుకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని తెలిపారు. పోలింగ్ కేంద్రాలు కామారెడ్డి 152, ఎల్లారెడ్డి 24, బాన్సువాడ 39, బిచ్కుంద 24 కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు చేయడంతో పాటు నామినేషన్ కేంద్రాలలో సి సి కెమెరా లను ఏర్పాటు చేయడం జరుగుతోందని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా వెబ్ కాస్టింగ్, నోడల్ అధికారులు, జోనల్ అధికారులు, రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులు, పి ఓ లు, ఓ పి ఓల నియామకం, శిక్షణ, ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాల ఏర్పాట్లు చేయడం జరుగుతుందని అలాగే బిఎన?స్ 163 సెక్షన్ అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని, అధికారుల సమన్వయంతో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని అన్నారు. బుధవారం హైదరాబాద్ నుండి కామారెడ్డి , ఖమ్మం, నిజామాబాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల ఎన్నికల అధికారులు/కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లతో మున్సిపల్ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్ల పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. ఎన్నికలలో వినియోగించే బ్యాలెట్ బాక్సులు, సామాగ్రి, బ్యాలెట్ ప్రింటింగ్ కు అవసరమైన ఏర్పాట్లు, నామినేషన్ స్వీకరణ కేంద్రంలో ఏర్పాట్లు చేయాలని తెలిపారు. రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులు, నోడల్ అధికారులు, జోనల్ అధికారులు, ఫ్లయింగ్, స్టాటిస్టిక్ సర్వేయలెన్స్ బృందాలు, పి ఓ, ఓ పి ఓ లకు శిక్షణ, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్, సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాలు, కౌంటింగ్ కేంద్రం, స్ట్రాంగ్ రూమ్ లలో అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో సజావుగా సాగేందుకు అవసరమైన పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు విక్టర్, మధుమోహన్, ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి జిల్లాలో 4 మున్సిపాలిటీలపై కాంగ్రెస్ ధీమా

**-పీసీసీ అధ్యక్షులతో ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షుల కీలక భేటీ**

కామారెడ్డి ,జనవరి 21, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)




కామారెడ్డి జిల్లాలో రాబోయే మున్సిపల్ ఎన్నికలను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని కాంగ్రెస్ పార్టీ పటిష్టంగా ముందుకు సాగుతోంది. ఈ నేపథ్యంలో నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు శ్రీ మహేష్ కుమార్ గౌడ్ నివాసంలో జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ తోట లక్ష్మీకాంతరావు , కామారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షులు శ్రీ ఏలే మల్లికార్జున్ మర్యాదపూర్వకంగా కలుసుకుని కీలక చర్చలు జరిపారు. ఈ భేటీలో ప్రత్యేకంగా కామారెడ్డి జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీల్లో జరుగుతున్న ఎన్నికల వ్యూహాలపై పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ నుంచి ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షులు విలువైన సలహాలు, సూచనలు స్వీకరించారు. క్షేత్రస్థాయి పరిస్థితులు, ప్రజాభిప్రాయం, పార్టీ బలాబలాలపై సమగ్రంగా చర్చించి, గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్లాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీపై ప్రజలకు సంపూర్ణ విశ్వాసం ఉంది. నాలుగు మున్సిపాలిటీల్లోనూ ఘన విజయం సాధించి, నాలుగింటికి నాలుగు కాంగ్రెస్ జెండాను ఎగరవేస్తాం" అని ధీమా వ్యక్తం చేశారు. అలాగే డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ గారు మాట్లాడుతూ,జిల్లాలో పార్టీ శ్రేణులు పూర్తిగా సన్నద్ధంగా ఉన్నాయి. ప్రతి వార్డులో కాంగ్రెస్ బలం కనిపిస్తుంది. ఈ ఎన్నికల్లో విజయం ఖాయం" అని స్పష్టం చేశారు. ఈ విజయాన్ని పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి, అలాగే ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి కి గెలుపు బహుమతిగా అందిస్తామని ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షులు ఒకే స్వరంతో తెలిపారు. ముగ్గురు నాయకుల సమన్వయం, ఆత్మవిశ్వాసం కాంగ్రెస్ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపిందని కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారు. అనంతరం దినపత్రికలకు సంబంధించిన నూతన సంవత్సర క్యాలెండర్లను పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమం కాంగ్రెస్ శిబిరంలో మరింత ఉత్సాహాన్ని, ఎన్నికల వేడి పెంచింది. మొత్తంగా, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మార్గదర్శకత్వంలో, ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు , డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ గారి నాయకత్వంలో కామారెడ్డి జిల్లాలో నాలుగు మున్సిపాలిటీలపై కాంగ్రెస్ విజయం ఖాయమనే సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

# ప్రతిభా పరీక్షలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయి

**– తగిరెడ్డి దేశిరెడ్డి, నంగునూరు మండల విద్యాధికారి**

**–ప్రతిభా పరీక్ష విజేతలకు బహుమతుల ప్రదానం**

**నంగునూరు, జనవరి 21(తెలంగాణ పత్రిక);**



ప్రతిభా పరీక్షలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని నంగునూరు మండల విద్యాధికారి తగిరెడ్డి దేశి రెడ్డి అన్నారు. నంగునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం మండల స్థాయి సాంఘిక శాస్త్ర ప్రతిభాపరీక్షను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంఈఓ దేశ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులను తరచుగా వివిధ ప్రతిభా పరీక్షలను రాసేందుకు ప్రోత్సహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. జిల్లా పరిషత్ పాఠశాలలు, కేజీబీవీ , మోడల్ స్కూల్ విభాగాలలో సాంఘిక శాస్త్ర ప్రతిభా పరీక్ష జరిగింది. ఈ పరీక్షలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలా విభాగంలో వి.అక్షయ (జడ్పీహెచ?స్ నంగునూరు) మొదటి స్థానం, వి.అక్షయ (జడ్పీహెచ?స్ నర్మెట) రెండవ స్థానం, మోడల్ స్కూల్ విభాగంలో ఎస్.వెన్నెల(టీజీ ఎంఎస్ అక్కెనపల్లి) మొదటి స్థానం, టి. శ్రీకృష్ణ (టీజీఎంఎస్ అక్కెనపల్లి)రెండవ స్థానం, కేజీబీవీ విభాగంలో ఎం.గాయత్రి (కేజీబీవీ నర్మెట) మొదటి స్థానం, కె.సాహితి (కేజీబీవీ నర్మెట్ట) రెండవ స్థానం సాధించారు. విజేతలైన విద్యార్థులు ఫిబ్రవరి 2న జరిగే జిల్లా స్థాయి పోటీలకు హాజరవుతారని నిర్వాహకులు జిల్లా ఆర్థిక కార్యదర్శి వై రాంగోపాల్ రెడ్డి, నంగునూరు మండల బాధ్యులు దీకొండ గోవర్ధన్ తెలిపారు. విజేతలకు కార్యక్రమానికి అతిథులుగా హాజరైన నంగునూరు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు గొట్టిపర్తి రామస్వామి, అంక్షాపూర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాగార్జున రెడ్డి, తదితరులు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో దుబ్బుడు రవీందర్ రెడ్డి, కొత్తపల్లి రవి, బీరకాయల తిరుపతి, దుద్దెడ పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు మున్సిపాలిటీపై గులాబీ జెండా ఎగరవేస్తాం

**–బీఆర?స్ కార్యకర్తల సమావేశంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి**

**పాలకుర్తి/తొర్రూరు (తెలంగాణ పత్రిక)ప్రతినిధి పున్నం సారయ్య :**




త్వరలో జరగనున్న తొర్రూరు మున్సిపల్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని బీఆర?స్ పార్టీ కీలక కార్యాచరణకు శ్రీకారం చుట్టింది. ఈ క్రమంలో బుధవారం తొర్రూరు పట్టణ కేంద్రంలోని బీఆర?స్ పార్టీ కార్యాలయంలో మున్సిపాలిటీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్?రావు పార్టీ శ్రేణులకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి మాట్లాడుతూ...తొర్రూరు పట్టణ కేంద్రంలోని దుబ్బతండ సమీపంలో గత బీఆర?స్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన డబుల్ బెడ్?రూమ్ ఇండ్లను కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అధికార అండతో నిరుపేదలకు మంజూరు చేయకుండా అడ్డుకుంటున్నారని ఆరోపించారు. దీంతో అర్హులైన కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని మండిపడ్డారు. పాలకుర్తి నియోజకవర్గంలో తొర్రూరు మున్సిపాలిటీ అభివృద్ధి ముందు వరుసలో నిలిచిందంటే దానికి కారణం తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్?నేనని ఎర్రబెల్లి స్పష్టం చేశారు. తొర్రూరు మండలాన్ని మున్సిపాలిటీగా మార్చి సమగ్ర అభివృద్ధికి బాటలు వేసిన దూరదృష్టి గల నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడుస్తున్నా ప్రజలకు చెప్పుకోదగ్గ అభివృద్ధి లేదని తీవ్రంగా విమర్శించారు. ఈ విషయాన్ని ప్రజలే బహిరంగంగా చర్చించుకుంటున్నారని, మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్?కు తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు.

**16కి 16 వార్డులు బీఆర?స్?వే**

తొర్రూరు మున్సిపాలిటీలో ఉన్న 16 వార్డుల్లో 16 వార్డులను బీఆర?స్ కైవసం చేసుకుంటుందని ఎర్రబెల్లి ధీమా వ్యక్తం చేశారు. నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా పనిచేసి మున్సిపాలిటీపై గులాబీ జెండా ఎగురవేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు, పాలకుర్తి, రాయపర్తి, కొడకండ్ల, పెద్దవంగర మండలాల నుంచి బీఆర?స్ పార్టీకి చెందిన సీనియర్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# చండూరులో కరపత్రాల కలకలం

**చండూర్ తెలంగాణ పత్రిక జనవరి 21**




నల్గొండ జిల్లా మునుగోడు నియోజకవర్గం చండూరు మున్సిపాలిటీలో కరపత్రాల వ్యవహారం స్థానికంగా తీవ్ర కలకలం రేపుతోంది. రాత్రికి రాత్రే రోడ్లపై వెలసిన ఈ కరపత్రాలు అధికార కాంగ్రెస్ పార్టీలోని అంతర్గత విభేదాలను, ఆధిపత్య పోరును బట్టబయలు చేశాయి. నల్గొండ జిల్లా మునుగోడు నియోజకవర్గం చండూరు మున్సిపాలిటీలో కరపత్రాల వ్యవహారం స్థానికంగా తీవ్ర కలకలం రేపుతోంది. రాత్రికి రాత్రే రోడ్లపై వెలసిన ఈ కరపత్రాలు అధికార కాంగ్రెస్ పార్టీలోని అంతర్గత విభేదాలను, ఆధిపత్య పోరును బట్టబయలు చేశాయి. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు హైదరాబాద్?కు చెందిన ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. చండూరు మున్సిపాలిటీ పరిధిలో గుర్తుతెలియని వ్యక్తులు ఆకస్మికంగా కరపత్రాలను వెదజల్లారు. అధికార పార్టీకి చెందిన మాజీ సర్పంచ్ కోడి గిరిబాబు కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకుని ఈ కరపత్రాలను ముద్రించారు. గిరిబాబు కుటుంబం అరాచకాలకు పాల్పడుతోందంటూ అందులో తీవ్ర ఆరోపణలు చేశారు. తెల్లవారేసరికి ఊరంతా ఈ కరపత్రాలు కనిపించడంతో స్థానికంగా ఇది చర్చనీయాంశంగా మారింది.సీసీ కెమెరాల్లో చిక్కిన దృశ్యాలు ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే రంగంలోకి దిగారు. చండూరులోని ప్రధాన కూడళ్లలో ఉన్న సీసీటీవీ ఫుటేజీని పరిశీలించగా.. హైదరాబాద్ నుంచి వచ్చిన ఒక కారులో కొందరు వ్యక్తులు ఈ కరపత్రాలను విసిరినట్లు గుర్తించారు. టెక్నాలజీ ఆధారంగా కారు నెంబర్?ను ట్రేస్ చేసిన పోలీసులు, కారు యజమానిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు వేగవంతం చేసి పోలీసులు ఒక మాజీ ప్రజాప్రతినిధిని అదుపులోకి తీసుకున్నట్లు విశ్వసనీయ సమాచారం.ఈ కరపత్రాల వ్యవహారం వెనుక చండూరు కాంగ్రెస్ పార్టీలో నడుస్తున్న ఆధిపత్య పోరే కారణమని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. మున్సిపాలిటీలో "నా మాటే నెగ్గాలి.. నాదే పైచేయిగా ఉండాలి" అంటూ నాయకుల మధ్య తీవ్ర పోటీ నెలకొంది. పార్టీ అగ్ర నాయకత్వం (హైకమాండ్) దృష్టిలో పడేందుకు, టికెట్ల విషయంలో లేదా పదవుల విషయంలో ఒకరినొకరు దెబ్బతీసుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయని సమాచారం.ముఖ్యంగా సొంత పార్టీ నాయకుడిపైనే ఇలా కరపత్రాలు వేయడం వెనుక, పార్టీలోని కార్యకర్తలలో అసహనం వ్యక్తమవుతున్నాయి. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీలో ఉంటే సొంత పార్టీ నాయకులు కార్యకర్తలు ఓడగొడతారని భయంతో ఈసారి బరిలో ఉండటానికి అభ్యర్థులు వెనకడుగు వేస్తున్నట్టు తెలుస్తుంది.తాజా ఘటనతో చండూరులో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. ఎలక్షన్ల వేళ మనుగోడు ఎమ్మెల్యే కి ఈ వ్యవహారం తలనొప్పిగా మారింది.పోలీసులు విచారణ పూర్తి చేస్తే గానీ అసలు సూత్రధారులు ఎవరన్నది బయటపడే అవకాశం ఉంది.

# కామారెడ్డి గడ్డపై గులాబీ జెండా ఎగరాల్సిందే

**–మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్**

**కామారెడ్డి, జనవరి 21, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**



కామారెడ్డి గడ్డపై మళ్ళీ గులాబీ జెండా ఎగరాల్సిందేనని కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ అన్నారు. కామారెడ్డి పట్టణంలోని బృందావన్ గార్డెన్ లో బిఆర?స్ పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ హాజరై మాట్లాడారు. కెసిఆర్ హయంలో పది సంవత్సరాలు కాలంలో తెలంగాణ రాష్ట్రం చాలా అభివృద్ధి చెందిందని గ్రామాలు, పట్టణాలు అభివృద్ధి పథంలోకి వచ్చాయని అదేవిధంగా జిల్లా కేంద్రాలు ఏర్పడ్డాయని, కొత్త కలెక్టరేట్ లు అందుబాటులోకి వచ్చి పరిపాలన సులభతరం అయిందని అన్నారు. ప్రస్తుత కామారెడ్డి ఎమ్మెల్యే కామారెడ్డి లోనిఏ గల్లీలో కూడా ఒక చిన్న పని చేయించలేదని, కామారెడ్డిలో అతను ఇచ్చిన హామీలు ఏది ఒకటి కూడా నెరవేరలేదని అన్నారు. కామారెడ్డి పట్టణం వరదలతో అతలాకుతలమైన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికి కామారెడ్డికి ఒక్క పైసా అందించలేదని స్వయానా సీఎం వచ్చిన ఏమి ఒరగలేదని అన్నారు. చివరకు పెన్షన్లు కూడా ఇప్పటికి బిఆర?స్ ప్రభుత్వం ఇచ్చిన వే అమలవుతున్నాయని కొత్తగా రూపాయి కూడా పెంచింది లేదని, కాంగ్రెస్ చెప్పేది ఒకటి చేసేది ఒకటని కావున బిఆర?స్ హయాంలోనే అభివృద్ధి జరుగుతుందని కావున కామారెడ్డి గడ్డపై మళ్లీ గులాబీ జెండా ఎగరాల్సిందేనని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర?స్ జిల్లా అధ్యక్షులు ముజుబుద్దీన్, పట్టణ అధ్యక్షులు జూకంటి ప్రభాకర్, మాజీ కౌన్సిలర్లు గేరిగంటి లక్ష్మీనారాయణ ముదిరాజ్, కాసర్ల స్వామి, కృష్ణాజి రావు, కుంభాల రవి యాదవ్, అరికెల ప్రభాకర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గోపి గౌడ్, మాజీ మున్సిపల్ కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ ఆఫీజ్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులను ప్రారంభించిన సర్పంచ్ భూక్య భాస్కర్



**నల్లబెల్లి జనవరి 21 తెలంగాణ పత్రిక**

నల్లబెల్లి మండలం నందిగామ గ్రామంలో గల ఎర్రగుంట శివారులో ఉన్న ఎస్ ఆర్ ఎస్ పి కెనాల్ లో పూడిక తీత పనులను సర్పంచ్ భూక్య భాస్కర్ ప్రారంభించడం జరిగింది. ఈ పనులను జాబ్ కార్డులు ఉన్న ప్రతి ఒక్కరు ఈపని వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ మేడిపల్లి శంకరయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ విజయ, తదితరులు పాల్గొన్నారు.ద

## మాజీ కౌన్సిలర్ దేవోజి తిరుమల సదానందం ఆధ్వర్యంలో భారీగా తరలిన 18వ వార్డు ప్రజలు



**నర్సంపేట జనవరి 21 తెలంగాణ పత్రిక**

నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు..18వ వార్డు మాజీ కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం ఆధ్వర్యంలో భారీగా తరలిన 18వ వార్డు ప్రజలు..ఈ సందర్భంగా అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలు,420 హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నర్సంపేట అంబేత్కర్ సెంటర్ లో ప్రజా నిరసన ర్యాలీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది....ఈ కార్యక్రమంలో వార్డు ప్రచార కార్యదర్శి దంచనాదుల సతీష్, మైనార్టీ నాయకులు ఎండి జమాలుద్దీన్,పట్టణ ఎస్సీ సెల్ కోశాధికారి ఎర్నం మధుసూదన్,బిఆర?స్ పార్టీ నాయకులు గోలి కుమారస్వామి, దంచనాదుల రాజు,కందకట్ల సతీష్ రాములు,ఎల్లబోయిన రాజు,గుటోజు ప్రవీణ్ ,దంచనాధుల సురేష్, జాటోత్ రమేష్ ,బొల్లు చంద్రం,గాండ్ల నవదీప్,మానుక గణేష్ ,18వ వార్డు మహిళలు తదితరులు పాల్గొన్నారు..

## ఎల్కుర్తి గ్రామంలో ఘనంగా మార్కండేయ జయంతి వేడుకలు



**పరకాల/గీసుకొండ/జనవరి 21 తెలంగాణ పత్రిక**

గీసుకొండ మండలం ఎలుకుర్తి హవేలి గ్రామంలో పద్మశాల కుల దైవమైనటువంటి మార్కండేయ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.అనంతరం వాడవాడల తిరుగుతూ బైక్ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కుల పెద్ద మనుషులు , కుల సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఎస్టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ



**నంగునూరు, జనవరి 21(తెలంగాణ పత్రిక):**

నంగునూరు ఉన్నత పాఠశాలలో బుధవారం ఎస్టీయూ ఉపాధ్యాయ క్యాలెండర్ ను మండల విద్యాధికారి తగిరెడ్డి దేశిరెడ్డి బుధవారం ఆవిష్కరించారు. ఎస్టీయూ మండల శాఖ అధ్యక్షులు కట్ట బిక్షపతి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నంగునూరు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు గొట్టిపర్తి రామస్వామి గౌడ్, అంక్షాపూర్ గెజిటెడ్ ప్రధాన ఉపాధ్యాయుడు నాగార్జున రెడ్డి, ఎస్టీయూ మండల ప్రధాన కార్యదర్శి కల్లూరు నరసింహులు, ఉపాధ్యాయులు రాజమౌళి, రాంగోపాల్ రెడ్డి, శశికళ, ఇందిరా తదితరులు పాల్గొన్నారు

## కల్లూర్ సర్పంచ్ కు సన్మానించిన ఆరోగ్య సూపర్వైజర్ ఏఎనం.



పోతంగల్ తెలంగాణ పత్రిక జనవరి 21.

పోతంగల్ మండలంలోని కల్లూరు గ్రామం నూతనంగా ఎన్నికైన సర్పంచ్ చెన్నూరు రామిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ఆరోగ్య సూపర్వైజర్ సుజాత ఏఎన?ం సుజాత పూలమాలవేసి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు గ్రామంలోని గ్రామ ప్రజల సమస్యలపై ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వైద్యం అందించడం జరుగుతుందని సర్పంచ్ తో తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ రామిరెడ్డి మాట్లాడుతూ గ్రామంలోని వైద్యం విషయంలో ఎలాంటి ఇబ్బందులు రానివ్వకుండా చూడాలన్నారు మీ హెల్త్ కార్యాలయం నందు ఏమన్నా సమస్యలుంటే నా దృష్టికి తీసుకురావాలని ఆరోగ్య సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రతాప్ యోగ ఇన్స్టక్టర్ సతీష్ గౌడ్ వార్డ్ మెంబర్ పీరయ్య ఆశా కార్యకర్తలు అనిత పోచవ్వ లతా అనురాధ కళావతి నాగమణి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.


## అక్రమంగా దొంగతనంగా ఇసుకను తరలిస్తున్న లారీ పట్టివేత.

కోదాడ : జనవరి 21 (తెలంగాణ పత్రిక)

అక్రమంగా దొంగతనంగా ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తున్న ఇసుక లారీ ను నందిగామ సమీపంలో గల మునగాచర్ల ఇసుక ర్యాంపు నుండి లారీ నెంబర్ టీఎస్-29-టి ఏ-0789 గల లారీ డ్రైవరు అయిన ఉదార రాంబాబు రామయ్య,(40) డ్రైవరు దొండపాడు గ్రామం, చింతలపాలెం మండలం అనే వ్యక్తి ఇసుక ను హైద్రాబాద్ కు తరలిస్తుండగా బుధవారం తెల్లవారుజామున రామాపురం క్రాస్ రోడ్డు వద్ద లారీని పట్టుకొని లారీ డ్రైవరు, ఓనర్ పై కేసు నమోదు చేయడం జరిగిందని కోదాడ రూరల్ ఎస్సై సిహెచ్. గోపాల్ రెడ్డి ప్రకటనలో తెలిపారు.

## బీఆరఎస్‌కు గుడ్‌బై.. కాంగ్రెస్‌లో చేరిన జంగంపేట్ గ్రామ నేతలు

పటాన్చెరు నియోజకవర్గం జనవరి 21 తెలంగాణ పత్రిక



జిన్నారం మున్సిపాలిటీ పరిధిలోని జంగంపేట్ గ్రామానికి చెందిన బీఆరఎస్ మాజీ ఉపసర్పంచ్ గోవర్ధన్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు స్వప్న గోవర్ధన్ రెడ్డి, నాగమణి ఈశ్వరయ్య, రాములమ్మ తమ అనుచరులతో కలిసి బీఆరస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి శ్రీ కాట శ్రీనివాస్ గౌడ్ సమక్షంలో ఈ నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరగా, శ్రీ కాట శ్రీనివాస్ గౌడ్ వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు అందరూ కలిసి పనిచేస్తామని నూతనంగా చేరిన నాయకులు తెలిపారు.

## దోమకొండలో వైభవంగా మార్కండేయ జయంతి వేడుకలు

కామారెడ్డి ,జనవరి 21, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలోని పద్మశాలి సంఘం శ్రీ మార్కండేయ ఆలయం ఆవరణలో బుధవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మార్కండేయ జయంతిని రంగ రంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం నుండి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం శివపార్వతుల కళ్యాణం సీతారాముల కళ్యాణం మండపంలో నిర్వహించారు హోమం నిర్వహించారు. ఆలయానికి వచ్చిన భక్తులకు వేలాదిమందికి ఉచిత అన్నదానం చేశారు. గ్రామంలోని అన్ని కులాలవారు నిజాయితీ ఉత్సవాలలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఉత్సవ విగ్రహాలను అలంకరించిన ప్రత్యేక వాహనంపై ఉంచి ప్రధాన వీధుల గుండా ఊరేగించారు ఈ కార్యక్రమాలలో స్థానిక నూతన సర్పంచి నరసయ్య ఉపసర్పంచ్ తో పాటు ఆ అవార్డుల సభ్యులు ఆలయ కమిటీ ప్రతినిధులు అధ్యక్షులు మేక నాగరాజ్ కార్యదర్శి బంగారు గంగాధర్ ఉపాధ్యక్షులు ఆలయ కమిటీ ప్రతినిధులు పాండిదారులు పాల్గొన్నారు. మార్కండేయ జయంతి సందర్భంగా ఆలయానికి విచ్చేసిన జిల్లా పద్మశాలి సంఘం ప్రతినిధులకు సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులను ఆలయ కమిటీ ప్రతినిధులు శాలువాలతో ఘనంగా సన్మానించారు.

# నేడే వసంత పంచమి

## విశిష్టత

లెక్చరర్ ఉమాశేషారావు

కామారెడ్డి, జనవరి 21,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

మాఘమాసం లో వచ్చే అతి ముఖ్యమైన పంచమి వసంత పంచమి, దీనినేశ్రీపంచమి, మదన పంచమి అనికూడా అంటారు. సరస్వతి దేవి జయంతి ఈ రోజు. సర్వవిద్యాలకు ఆధారం వాగ్దేవే కనుక చిన్న పెద్ద తేడా లేకుండా పుస్తకాలు,పెన్నులు దగ్గరపెట్టి ఆరాధిస్తారు. సంగీత నృత్య సాహిత్యాలకు కూడా ఈ తల్లే ఆధారం కనుక నృత్య కేళి విలాసాలతో ఆరాధిస్తారు. ఈ తల్లిని జ్ఞానప్రాప్తికోసం ఆరా ధించు మని బ్రహ్మవైవర్త పూర ణం చెపుతుంది. సరస్వతిని ఆరాధించే పద్ధతిని నారదుని కి విష్ణుమూర్తి వివరించారు. శిశిరరుతువులో వసంతుని స్వాగత చిహ్నం గా దీన్నిభావి స్తారు .ఋతు రాజు వసంతు డు కనుక వసంతుని, ప్రేమను కల్గించే వాడు కనుక



మదనుణ్ణి, అనురాగవల్లి అయిన రతి దేవినీ ప్రేమించబడడం కూడా ఈ రోజే ప్రారంభం అయింది. ఈ ముగ్గురిని పూజించడం వల్ల వ్యక్తుల మధ్య ప్రేమాభిమానాలు కలుగుతాయి దానివల్ల జ్ఞాన ప్రవాహాలు ఏర్పడుతాయి. ఈ రోజు అక్షరాభ్యాసం చేయిస్తే వాక్సుద్ధి కలుగుతుంది. మెద, ఆలోచన, ప్రతిభ, ధారణ, ప్రజ్ఞ, స్ఫురణ శక్తుల స్వరూపామే సరస్వతి. దుర్గాదేవి నవరాత్రులలో మూల నక్షత్రం రోజున సరస్వతి దేవి ఆకారం లో పూజిస్తారు. చంద్రిక చంద్రవదన తీవ్రా మభద్ర మహాభలా భోగద భారతి భామా గోవిందా గోమతీ శివా అని ప్రతి రోజూ గాని తల్లి కటాక్షం సిద్ధిస్తుంది అని నమ్మకం.శాంతి,అహింస లకు ప్రతీక 'సరస్వతిసర: అంటే కాంతి చీకట్లను తొలిగించి కాంతిని ఇచ్చేదే సరస్వతి. వాగేశ్వరి, మహాసరస్వతి, సిద్ధసరస్వతి, పరాసరస్వతి, బాల సరస్వతి ఇలా అనేక నామా లు ఉన్నప్ప టికీ "సామాం పా తు సరస్వతి "అని పూజించే వారే సరస్వతికి ఎక్కువ ప్రీతి పాత్రులు,వ్యాసుడు,వాల్మీకి ,వశిష్ఠుడు ఈ తల్లి దీవెనల తో పురాణాలు, గ్రంథాలు, కావ్యా లు రచించడం జరిగింది పూ ర్వం అశ్వలాయణుడు, అదిశంకరుడు కూడా ఈ తల్లిని ఆరా ధించి ఉన్నారు. సరస్వతి అం టే సకల సంపదల నిలయం.

## రామచంద్రారెడ్డి నగర్ కాలనీలో డ్రైనేజీ పనులకు శంకుస్థాపన

-సుమారు 37.25 లక్షల వ్యయంతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైప్?లైన్ పనులు ప్రారంభం

పటాన్చెరు నియోజకవర్గం జనవరి 21 తెలంగాణ పత్రిక

రామచంద్రారెడ్డి నగర్ కాలనీలో అభివృద్ధి పనుల కోసం మొత్తం రూ.1.00 కోట్ల నిధులు మంజూరయ్యాయని రామచంద్రపురం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ తెలిపారు. ఈ నిధుల్లో భాగంగా, రామచంద్రపురం డివిజన్ పరిధిలోని రామచంద్రారెడ్డి నగర్ కాలనీలో రూ.37.25 లక్షల అంచనా వ్యయంతో రోడ్ నెంబర్ 2 మరియు 4లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైప్?లైన్ పనులకు శంకుస్థాపన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జీహెచ?ంసీ స్టాండింగ్ కమిటీ సభ్యులు, రామచంద్రపురం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ కాలనీ అధ్యక్షుడు జగన్నాథ్ రెడ్డి మరియు కాలనీ కార్యవర్గ సభ్యులతో కలిసి పనులను ప్రారంభించారు. డ్రైనేజీ పనులు పూర్తైన అనంతరం సీసీ రోడ్లను కూడా త్వరలోనే వేస్తామని కార్పొరేటర్ హామీ ఇచ్చారు. అలాగే కాలనీలో ఇంకా మిగిలి ఉన్న ఓపెన్ డ్రెయిన్ పనులను కూడా త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుమల్ గౌడ్, రాజీ రెడ్డి,



చంద్రశేఖర్ గుప్తా, మల్ల రెడ్డి, మాధవ రెడ్డి, సుధాకర్ రెడ్డి, సంగప్ప, బాలకిషన్, రాజయ్య, వాసుదేవ్ తదితరులు పాల్గొన్నారు.

## లెనినిజం మానవ సమాజం ఉన్నంతకాలం అజేయంగా ఉంటుంది

-చింతకింది కుమారస్వామి సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు.

నల్లబెల్లి జనవరి 21 తెలంగాణ పత్రిక

పెట్టుబడి దారీ సమాజానికి ప్రత్యామ్నాయంగా మార్క్సిజం సిద్ధాంతాన్ని అన్వయించి, అక్టోబర్ 17 న విప్లవం ద్వారా రాచరిక జార్ చక్రవర్తి పాలనను కూలదోసి కార్మిక కర్షక రాజ్యాన్ని నిర్మించిన విప్లవం ప్రధాత కామ్రేడ్ లెనిన్ అనీ కుమారస్వామి అన్నారు. మండల కేంద్రమైన నల్లబెల్లి గ్రామ పంచాయతీ ఆవరణలో సిపిఐ ఆధ్వర్యంలో లెనిన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. లెనిన్ మరణించి 102 ఏండ్లు అయినప్పటికీ ప్రపంచవ్యాప్తంగా ఆలిన దేశాల్లో సంక్షేమ రాజ్యాలు అవతరించడానికి లెనినిజమే ప్రధాన కారణమన్నారు. లెనిన్ స్థాపించిన సోషలిస్టు సోవియట్ యూనియన్ ఉండటం వల్లనే సామ్రాజ్యవాదం వెర్రి తలలు వేయకుండా ప్రపంచాన్ని కాపాడి రెండవ ప్రపంచయుద్ధం లో విజయం సాధించడానికి కారణం లెనినిజమే ప్రధాన భూమిక వహించందన్నారు.. స్వాతంత్ర్యం అనంతరం నుంచి నేటికీ భారతదేశంలో శాస్త్ర సాంకేతిక రంగాల్లో ఎదగడానికి, సంక్షేమ సామ్యవాద రాజ్యంగా నిలబడటానికి లెనినిజమే కారణమన్నారు. దోపిడీ లేని వర్గ రహిత ప్రపంచం కోసం తపనపడ్డ లెనిన్ ఆశయాలను భారతదేశ



యువతరం స్ఫూర్తిగా తీసుకొని కమ్యూనిస్టులుగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో పరికి రత్నం రత్నం మనుగొండ ప్రసాద్, కనుక రవి చందర్ మహమ్మద్ అహమ్మద్ హుస్సేన్ కోలా లింగయ్య కొండి అశోక్ గుండెబోయిన ఐలయ్య లింగయ్య తదితరులు పాల్గొన్నారు

## మద్ది మేడారం లో పనులు ప్రారంభించిన ట్రస్ట్ చైర్మన్ పబ్బు రాజేష్

నల్లబెల్లి జనవరి 21 తెలంగాణ పత్రిక



ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశానుసారం ఈరోజు నల్లబెల్లి మండలం మద్ది మేడారం జాతరకు సంబంధించిన రోడ్డు పనులు ప్రారంభించిన మద్ది మేడారం ట్రస్ట్ చైర్మన్ పబ్బు రాజేష్ , నాగరాజు పల్లి సర్పంచ్ ఎరుకల లలిత రఘుణ , కార్యదర్శి విష్ణు ఈ కార్యక్రమంలో ఎండి సర్వర్, నరేష్, అవినాష్, హర్షవర్ధన్, వినయ్ తదితరులు పాల్గొన్నారు

## కష్టపడి చదివితే లక్ష్యాన్ని చేరుకోవచ్చు

నర్సంపేట దుగ్గొండి జనవరి 21 తెలంగాణ పత్రిక



వరంగల్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న స్ఫూర్తి కార్యక్రమానికి బుధవారం రోజు స్పెషల్ ఆఫీసర్ అయిన జిల్లా ఉద్యానవన శాఖ అధికారి శ్రీనివాసరావు గిర్నిబావిలోని మహాత్మ జ్యోతిబాపూలే బీసీ గురుకుల పాఠశాలకు వచ్చి విద్యార్థులను ఉద్దేశించి ప్రభుత్వం విద్యార్థులకు కల్పిస్తున్న సదుపాయాలను ఉపయోగించుకుని చదువుపై ప్రత్యేక శ్రద్ధ వహించి, విద్యార్థి దశ నుండి ఒక గొప్ప లక్ష్యంతో ఎదిగి ఆ లక్ష్యాన్ని చేరుకొనుటకు కష్టపడి చదవాలని విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి నూతన సంవత్సర కానుకగా కలెక్టర్ ఐదవ తరగతి విద్యార్థుల కోసం ప్రత్యేకంగా పంపిన టవల్స్ ని విద్యార్థులకు అందివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ ఓదెల మల్లయ్య ఏటీపీ సతీష్ డిప్యూటీ వార్డెన్ సమత ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

## ప్రతి ఇంటికి త్రాగునీరు అందించడమే లక్ష్యం -- జల్ శక్తి అంకల్ ను పకడ్బందీగా అమలు చేయాలి : జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

భద్రాద్రి కొత్తగూడెం జనవరి 22( తెలంగాణ పత్రిక)

ప్రతి ఇంటికి నాణ్యమైన త్రాగునీరు అందించడమే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రతిష్టాత్మక జల్ జీవన్ మిషన్ కార్యక్రమంలో భాగంగా "జల్ శక్తి అంకల్" ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందించడం జరిగిందని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. బుధవారం ఐడీఓసీ కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్?లో జిల్లా స్థాయి త్రాగునీటి సరఫరా పర్యవేక్షణ కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఫిబ్రవరి 1వ తేదీ నుండి 20 రోజులపాటు ప్రత్యేక కార్యాచరణగా జల్ శక్తి అంకల్ కార్యక్రమాన్ని అమలు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటికి త్రాగునీటి సరఫరాలో ఉన్న లోపాలను గుర్తించి, వెంటనే పరిష్కరించేలా కార్యాచరణ రూపొందించామని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయడానికి గ్రామ, మండల స్థాయిలలో ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలల్లో త్రాగునీటి సరఫరా పరిస్థితిని పరిశీలించి, ఎక్కడైనా సమస్యలు ఉన్నట్లయితే తక్షణమే గుర్తించి సమగ్ర నివేదికలు సమర్పించాలని సూచించారు.జిల్లా వ్యాప్తంగా నీటి ఎద్దడి ఉన్న ప్రాంతాలను గుర్తించి, వివరాలతో కూడిన నివేదికలు తయారు చేయాలని ఆదేశించారు. త్రాగునీటి సమస్య పరిష్కారానికి అవసరమైన చోట కొత్త వాటర్ ట్యాంకుల నిర్మాణం, మరమ్మత్తులు, అదనపు వనరుల ఏర్పాటు కోసం ప్రతిపాదనలు సమర్పించాలని తెలిపారు. ప్రజలకు నీటి వృధా నివారణపై విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు.
రహదారుల వెంట, పైపులైన్ల ద్వారా జరుగుతున్న నీటి లీకేజీలను వెంటనే గుర్తించి మరమ్మత్తులు చేపట్టాలని ఆదేశించారు. రానున్న వేసవి కాలంలో నీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు కార్యాచరణ రూపొందించి, త్రాగునీటి సమస్యలు ఉత్పన్నం కాకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో విద్యాశాఖ అధికారి నాగలక్ష్మి, మిషన్ భగీరథ ఈఈ లు, తిరుమలేష్, నళిని, జిల్లా పంచాయతీ అధికారి సుధీర్, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి స్వర్ణలత లెనినా అదనపు డిఆర్డిఓ రవి, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

